జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 20 ఆగస్టు 2026 | సంపుటి: 19 | సంచిక: 166 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , శ్రావణ మాసము , తిథి: అష్టమి - 21:20:15 వరకు నక్షత్రంవిశాఖ - 09:09:02 వరకు కరణంవిష్టి - 08:17:44 వరకు, బవ - 21:20:15 వరకు పక్షంశుక్ల యోగంఐన్ద్ర - 28:25:21 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## లోక్‌సభ సీట్లు యధాతథంగా కొనసాగించాలి

**అందులోనే మహిళా రిజర్వేషన్ల అమలు**
**కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ డిమాండ్**

న్యూఢిల్లీ,ఆగస్ట్19(ప్రజాజ్యోతి): లోక్‌సభ స్థానాల పునర్విభజనను కాంగ్రెస్ పార్టీ మరోసారి వ్యతిరేకించింది. ప్రస్తుతమున్న 543 స్థానాలనే కొనసాగించాలని, వీటిలోనే మహిళా రిజర్వేషన్లు కల్పించాలని పేర్కొంది. పార్లమెంటు సమావేశాల్లో

మిగతా 2లో..

## సవాళ్లకు అనుగుణంగా పోలీస్ శాఖలో మార్పులు

**513 మంది సిబ్బంది వివిధ విభాగాలకు బదిలీ**

హైదరాబాద్,ఆగస్ట్19(ప్రజాజ్యోతి): మారుతున్న సవాళ్లకు అనుగుణంగా తెలంగాణ పోలీస్ శాఖలో పునర్వ్యవస్థీకరణ చేపడుతున్నట్లు డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ఇందులో భాగంగా గ్రేహౌండ్స్, ఆక్టోపస్, ఎస్ఐబీ విభాగాలకు చెందిన 513 మంది సిబ్బందిని ఇతర విభాగాలకు బదిలీ చేసినట్లు వెల్లడించారు. బదిలీ

మిగతా 2లో..

నాలుగు రైల్వే బహుళ మార్గాల

# ప్రాజెక్టులు

- 410 కిలోమీటర్ల మేర అదనపు లైన్లు..
- 2030–31 నాటికి లైన్ల పనులు పూర్తి
- లైన్ల విస్తరణతో రవాణాకు భారీ ఊతం
- పర్యాటక రంగానికీ ప్రాజెక్టులతో మేలు
- రైలు, రహదారి మౌలిక సదుపాయాలకు పెద్దపీట
- రూ.13,041 కోట్ల విలువైన ఐదు ప్రాజెక్టులకు ఆమోదం
- ప్రయాణికుల రైళ్ల రాకపోకలు కూడా మరింత సులభతరం
- మోదీ అధ్యక్షతన కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు

న్యూఢిల్లీ,ఆగస్ట్19(ప్రజాజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దేశంలో రైలు, రహదారి మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేసేలా మొత్తం రూ.13,041 కోట్ల విలువైన ఐదు ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటిలో నాలుగు రైల్వే బహుళ మార్గాల ప్రాజెక్టులు కాగా, మరొకటి బిహార్‌లో రహదారి ప్రాజెక్టు. కేంద్ర కేబినెట్ ఆమోదించిన నాలుగు రైల్వే ప్రాజెక్టుల మొత్తం వ్యయం సుమారు రూ.9,450 కోట్లు. ఇవి నాలుగు రాష్ట్రాల్లో రైల్వే మార్గాల సామర్థ్యాన్ని పెంచడంతో పాటు రద్దీని తగ్గించేందుకు ఉద్దేశించినవి. ముఖ్యంగా గూడూరు–గుమ్మిడిపుండి 3, 4వ లైన్లకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.2,229 కోట్లతో గూడూరు–గుమ్మిడిపుండి

మిగతా 2లో..





# హస్త'వ్యస్తం'

## విభేధాలతో 'చిన్నా'భిన్నం

## వనపర్తి కాంగ్రెస్‌లో వర్గపోరు..

## బిఆర్ఎస్ కు కలిసొస్తుందా?

### చిన్నారెడ్డి అసంతృప్తి జ్వాలలు.. మేఘారెడ్డికి సవాల్..?

### సీనియర్లను, కార్యకర్తలను ఏకతాటిపైకి తెచ్చేదెవరు?

### 'హస్తం'లో విభేదాలు బీఆర్ఎస్‌కు బలంగా మారుతున్నాయా?

వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి): వనపర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వారి సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక సందిగ్ధ పరిస్థితి ఏర్పడింది. అధికార పార్టీ అయిన కాంగ్రెస్ సొంత పార్టీ లోనే నాయకులు ప్రతిపక్ష పార్టీ మాదిరిగా విమర్శలు ప్రతి విమర్శలు ఆరోపణలు చేసుకోవడంతో భవిష్యత్తులో పార్టీ మనుగడ ప్రశ్నాత్మకంగా మారనున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**బిఆర్ఎస్ కు కలిసొస్తున్న పరిణామాలా?**

కాంగ్రెస్‌లో నెలకొన్న ఈ వర్గపోరు మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత నిరంజన్‌రెడ్డికి రాజకీయంగా కలిసి వచ్చే అవకాశాలున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నియోజకవర్గ రాజకీయాలను సుదీర్ఘకాలంగా గమనిస్తున్న నిరంజన్‌రెడ్డి రాజకీయ చాతుర్యం, తన క్యాడర్‌తో ఉన్న అనుబంధాన్ని ఉపయోగించుకుని కాంగ్రెస్‌లోని విభేదాలను తనకు

మిగతా 2లో..

**వనపర్తి కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు మరోసారి బహిర్గతం కావడంతో జిల్లా రాజకీయాల్లో వేడి రాజుకుంది. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న సీనియర్ నేత, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.చిన్నారెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మధ్య నెలకొన్న విభేదాలు ఇప్పుడు వనపర్తి కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపుతున్నాయన్న చర్చ సాగుతోంది. ఒకవైపు సీనియర్ నాయకత్వం.. మరోవైపు ఎమ్మెల్యే నాయకత్వం.. మధ్యలో కార్యకర్తలు, నాయకుల పరిస్థితి ఎలా ఉండబోతోందన్నదే ఇప్పుడు కాంగ్రెస్ శ్రేణుల్లో ప్రధాన చర్చగా మారింది.**

## కుప్పకూలిన బంగారు గని

- సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ లో ఘోర ప్రమాదం
- ఘటనలో 30 మంది కార్మికులు మరణం
- శిథిలాల కింద చిక్కుకుపోయిన మరికొందరు
- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం!



న్యూఢిల్లీ,ఆగస్ట్19(ప్రజాజ్యోతి): సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ దేశంలో ఘోర ప్రమాదం జరిగింది. పశ్చిమ ప్రాంతంలోని ఓ బంగారు గని కుప్పకూలిన ఘటనలో 30 మందికిపైగా కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. శిథిలాల కింద మరికొందరు చిక్కుకున్న నేపథ్యంలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అక్కడి అధికారులు పేర్కొన్నారు. నానా-మాంబెరే ప్రావిన్స్ పరిధిలోని అబ్బా ప్రాంతంలో మంగళవారం ఈ విషాదం జరిగిందని చెప్పారు. స్థానికంగా కార్మికులు

మిగతా 12లో..

## ప్రతి రైతుకు సకాలంలో రుణాలు అందాలి

- బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లగలగాలి
- వారి ఆదాయం పెంచడంలో భాగస్వామ్యం కావాలి
- బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి సూచన




హైదరాబాద్,ఆగస్టు 19(ప్రజాజ్యోతి): అర్హత ఉన్న ప్రతి రైతుకూ సకాలంలో రుణాలు అందేలా బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బ్యాంకర్లకు సూచించారు. రుణాలు ఇవ్వడమే కాకుండా రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. స్టేట్ లెవల్ బ్యాంకర్స్ సమావేశంలో ఈ మేరకు కీలక సూచనలు చేశారు. వ్యవసాయ రంగానికి 2026 జూన్ వరకూ రూ.52,337 కోట్ల రుణాలు అందించినట్లు తెలిపారు. డెయిరీ, మత్స్య, ఉద్యాన, పామాయిల్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు మరింతగా రుణాలు పెంచాలని ఆదేశించారు. రుణం చెల్లించలేని రైతుల ఆదాయం ఎందుకు తగ్గిందో విశ్లేషించి, సమస్యలకు పరిష్కారాలు చూపాలని బ్యాంకర్లకు సూచించారు. ఓ-ఘాఓఇలకు రుణం మంజూరు చేయడమే కాకుండా సకాలంలో నిధులు అందించడం ముఖ్యమని అన్నారు. అఉ-ఘఓ-ఘాఇ కింద రూ.4,463 కోట్ల విలువైన 16,265 ప్రతిపాదనలు ఆమోదించినట్లు వెల్లడించారు. రుణాల కోసం వ్యాపారులను పూచీకత్తు నిబంధనలతో ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు. క్యూర్, ప్యూర్, రేర్‌కు అనుగుణంగా ప్రత్యేక బ్యాంకింగ్ వ్యూహాలను రూపొందించాలని భట్టి విక్రమార్క సూచించారు. తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా 'బ్యాంకింగ్ రోడ్‌మ్యాప్' సిద్ధం చేయాలని అన్నారు. 2034 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 1 ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యమని పేర్కొన్నారు. జనధన్ ఖాతాల్లో 19.13 లక్షల ఖాతాలు జీరో బ్యాలెన్స్‌లో ఉన్నాయని తెలిపారు. ప్రతి గ్రామానికీ బ్యాంకింగ్ సేవలు అందేలా బిజినెస్ కరస్పాండెంట్లను మరింత క్రియాశీలం చేయాలని ఆదేశించారు.




## ఉచిత పథకాల పేరుతో ప్రజాధనం వృధా

**భూసేకరణలో బాధితులను పట్టించుకోరా**
**కళ్యాణలక్ష్మి విచారణపై హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు**

హైదరాబాద్,ఆగస్ట్19(ప్రజాజ్యోతి): ఉచిత పథకాలు, ప్రజాధనం వినియోగంపై తెలంగాణ హైకోర్టులో బుధవారం కీలక చర్చ జరిగింది. చర్చ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. చట్టబద్ధత లేని పథకాలకు ప్రజాధనం వృథా చేస్తే ఎలా అని హైకోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వ రంగ సంస్థలను లాభాల్లోకి తెచ్చి.. ఆ డబ్బును ఉచిత పథకాలకు ఖర్చు చేయొచ్చు కదా అని ధర్మాసనం అభిప్రాయపడింది. భూసేకరణలో న్యాయం జరగక బాధితులు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని హైకోర్టు పేర్కొంది. భూ బాధితుల సమస్యలపై ప్రభుత్వం ఏం చేస్తుందో గురువారం చెప్పాలని ఆదేశించింది. తదుపరి విచారణను మరుసటి రోజుకు వాయిదా

మిగతా 12లో..

## పాలిటెక్నిక్ విద్యను పరిరక్షించాలి

- శక్తి స్కీం పేరుతో పాలిటెక్నిక్ విద్యకు దూరం
- స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయొద్దు
- జీవో 97పై ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు
- మా భవితవ్యం ప్రశ్నార్థకం అవుతుంది
- జీవో నెంబర్ 97ను వెంటనే రద్దు చేయాలి
- పాలిటెక్నిక్ విద్యార్థుల రాష్ట్రవ్యాప్త ఆందోళన

హైదరాబాద్,ఆగస్ట్19(ప్రజాజ్యోతి): శక్తి స్కీం పేరుతో పాలిటెక్నిక్ విద్యను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ విద్యార్థులు ఆందోళనలు చేపట్టారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో తమ భవితవ్యం ప్రశ్నార్థకం అవుతుందని, జీవో నెంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. విలీన ప్రక్రియతో

మిగతా 12లో..

## 22ఎ సమస్యకు ఫాస్ట్ ట్రాక్ పరిష్కారం

- ప్రతి కేసును వేగంగా పరిష్కరించాలి
- పరిస్థితిని పర్యవేక్షించిన మంత్రి పొంగులేటి
- అధికారులకు టెలికాన్ఫరెన్స్‌లో దిశానిర్దేశం



హైదరాబాద్,ఆగస్టు19(ప్రజాజ్యోతి): నిషేధిత జాబితాలో ఉన్న భూములకు సంబంధించి ప్రజల్లో నెలకొన్న గందరగోళానికి త్వరితగతిన తెరదించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫాస్ట్‌ట్రాక్ విధానంలో చర్యలు చేపట్టిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. 22/ఎ జాబితాలో భూమి ఉందనే ఒక్క కారణంతోనే రిజిస్ట్రేషన్ దరఖాస్తులను తిరస్కరించవద్దని, ప్రతి కేసును సమగ్రంగా పరిశీలించి అర్హులైన వారికి ఎలాంటి జాప్యం లేకుండా న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.

మిగతా 12లో..

# సంపాదకీయం

## సవాళ్లను స్వీకరిస్తేనే ప్రజలు ఆదరిస్తారు!

సవాళ్లను స్వీకరించకుండా..సమస్యలను పరిష్కరించకుండా ఎల్లకాలం పాలన సాగించడం సాధ్యం కాదు. ముఖ్యంగా ప్రజల ఆకాంక్షలను పట్టించుకోకపోతే ప్రజలు నిరంతరాయంగా ఓటేస్తారని అనుకోవడం కూడా పొరపాటే. ఈ దేశంలో మహామహులను ఓడించిన చరిత్ర ఉంది. భారతీయ జనతాపార్టీ కూడా ఇప్పుడు అదే కోవలోకి వస్తుంది. ఇటీవల ఎర్రకోట మీదుగా ప్రధాని మోడీ చేసిన ప్రసంగంలో మహిళా రిజర్వేషన్ల గురించి ప్రస్తావించారు. దీనిపై ఎప్పుడో పార్లమెంట్ ఆమోదించినా, మళ్లీ ప్రధాని పదేపదే అదే విషయం ప్రస్తావిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇప్పుడున్న 542 లోక్‌సభ సీట్లకు మహిళా రిజర్వేషన్లు ప్రకటిస్తే ఎవ్వరికీ అభ్యంతరం ఉండకపోవచ్చు. ఎందుకంటే ఒకే సమస్యలను పదేపదే ఎత్తి చూపడం ద్వారా ప్రజల్లో కూడా విసుగు తెప్పిస్తుంది. ఇకపోతే డీలిమిటేషన్ కూడా రాజకీయ లబ్దికోసమే తప్ప ప్రజలకు ఒనగూరే ప్రయోజనం ఉండదు. ఈ క్రమంలో ఈ రెండు విషయాల్లో మొన్నటి పార్లమెంట్ సమావేశాల్లో గట్టెక్కించాలనుకున్న మోడీ ద్వయం వ్యూహం బెడిసి కొట్టిందనే చెప్పాలి. ఈ క్రమంలో త్వరలోనే యూపి, పంజాబ్ ఎన్నికలు రాబోతున్నాయి. ఇందుకోసమేనా అన్నట్లుగా బిజెపి కూడా కొత్త కార్యవర్గాన్ని ప్రకటించు కుంది. కొత్తగా కొందరిని పార్టీలోకి తీసుకున్నారు. పార్టీని బలోపేతం చేయడం ద్వారా ముందుకు సాగాలని బిజెపి చూస్తోందనడానికి ఈ కూర్పు నిదర్శనంగా చూడాలి. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు, బంకీపూర్ సహా మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉప ఎన్నిక ఫలితాల తీరుతెన్నుల తర్వాత భారతీయ జనతా పార్టీ, కేంద్ర ప్రభుత్వ వ్యవహార శైలిలో మార్పు వచ్చింది. అయితే ఇది చెప్పుకోదగ్గ రీతిలో లేదు. ఎందుకంటే ప్రజలు ఆశిస్తున్నది ఇది కాదు. వారు కోరుకుంటున్నది ఇలాంటి మార్పులు కావు. సమాజంలో వస్తున్న మార్పులపై స్పందించాల్సిన అవసరం ఉంది. దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున యువత, విద్యార్థుల్లో ఆలోచనలు మారుతున్నాయి. జన్ జడ్, యువతతో సంబంధాలను ఎలా మెరుగుపరుచుకోవాలన్న ఆలోచనలకు అనుగుణంగా బిజెపిలో మార్పు కనిపించడం లేదు. పన్నెండేళ్ల క్రితం భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన అనంతరం చోటుచేసుకున్న పరిణామాల ప్రభావం గురించి చర్చించడం లేదని అనిపిస్తోంది. ఎందుకంటే యువత, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి. ఈ పన్నెండేళ్ల కాలంలో కేంద్రంలో మోదీ నాయకత్వంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ దేశంలో అనేకానేక సంస్కరణలు తీసుకుని వచ్చింది. మౌళికరంగంలో అనేక మార్పులు తెచ్చింది. దేశంలో అభివృద్ధిని పరుగులు పెట్టించింది. రోడ్డు, రైల్వే రంగాల్లో అనూహ్య మార్పులు వచ్చాయి. ఎన్నడూ ఊహించని విధంగా పురోభివృద్ధి కనిపిస్తోంది. అయితే విమానయానరంగం అందనంత ఎత్తులో ఉంది. తిరుపతికి వెళ్లాలంటే భయపడే స్థితిలో విమాన టిక్కెట్ రేట్లు పెరిగాయి. విమయానయాన రంగాన్ని ప్రజలకు చేరువ చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారు. ఇక అన్నింటికి మించి విద్యా,వైద్యరంగాలు నీరుగారి పోతున్నాయి. చదువుల, వైద్యం ప్రజలు భరించలేనంత భారంగా మారాయి. వీటిపై కేంద్రం దృష్టి పెట్టడం లేదు. విద్యార్థులు, యువజనుల ఆందోళనను పాలకులు పట్టించుకోవాలి. అలాకాకుండా అభిజిత్ దీప్కేకు ఆప్‌తో సంబంధాలు ఉన్నాయని వాదించడం సరికాదు. యువతలో వచ్చిన ఆందోళనలను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలి. వారు ఏమి కోరుకుంటున్నారో అధ్యయనం చేయాలి. ఈ విషయంలో ప్రభుత్వం ఎంతవరకు ఆత్మ విమర్శ చేసుకుంటున్నదన్నదే ముఖ్యం. కమలం పార్టీ బాగా విస్తరించిందని, తన కాళ్లమీద తాను నిలబడిందని, ప్రపంచంలో ఎవ్వరికీ లేని కార్యకర్తల బలం ఉందని విర్రవీగితే....ప్రజలు ఊదితే వచ్చే గాలిలో కొట్టుకు పోగలరు. పార్టీ వ్యూహరచన పుణ్యమా అని ప్రపంచంలో అతి పెద్ద పార్టీగా 14 కోట్ల మంది సభ్యులతో అవతరించిన బీజేపీ నిజానికి పటిష్టంగానే ఉందని ఒప్పుకోక తప్పదు. ఎన్నికలను అవలీలగా గెలిచేందుకు ఒక భారీ యంత్రాంగాన్నే రూపొందించుకుంది. బీజేపీకి తిరుగులేకుండా చేసేందుకు ప్రత్యర్థి పార్టీలను నయానా భయానా వశపరుచుకోవడమో, తుత్తునియలు చేయడమో చేయగలిగింది. అయినా 2024 ఎన్నికల్లో కేవలం 240 సీట్లు మాత్రమే సాధించింది. దీంతో ఎన్‌డిఎ బలంతో మళ్లీ పగ్గాలు చేపట్టింది. నిజానికి ఇదే ఓ హెచ్చరికగా బిజెపి తీసుకోవాలి. అలా కాకుండా ప్రత్యర్థులను బలహీనపరిచి ప్రతి అసెంబ్లీ ఎన్నికల్లోనూ విజయం సాధిస్తూ వస్తోంది. చివరకు బెంగాల్‌ను సైతం వశపరచుకుంది. తిరుగులేని శక్తిగా ఎదిగిన తర్వాత బీజేపీ అగ్ర నాయకత్వాన్ని ప్రశ్నించగల శక్తి పార్టీలో ఎవ్వరికీ లేకుండా పోయింది. మద్దతు ఇస్తున్న పార్టీల్లో టిడిపి సైతం ఎదిరించే స్థితిలో లేదు. కాక్రోచ్ జనతా పార్టీ ఆవిర్భావం, విద్యార్థుల నిరసన ఈ పరిణామాలపై ఆత్మావలోకనం చేసుకునేందుకు ఇదో మంచి అవకాశం. దశాబ్ద కాలానికి పైగా మోదీ ఒక రాజకీయ భావజాలాన్ని అనుసరిస్తున్నారు. ఇప్పుడు కొంచెం దానినుంచి బయటకు వచ్చి ఆత్మపరిశీలన చేసుకోవాలి. ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, పార్టీ జాతీయ అధ్యక్షుడితో సహా అన్ని నియామకాల విషయంలో మోడీ ద్వయం పెత్తనమే సాగుతోంది. ఇప్పుడు కొత్త కార్యవర్గ కూర్పులోనూ అదే కనిపిస్తోంది. అయితే ఇది చాలదని గుర్తించాలి. ప్రజలకు మంచి చేసుకోవడానికి ఇంకా మంచిపనులు అనేక చేయాలి. ధరలను అదుపు చేయడం మొదలు, నిరుద్యోగ యువతను ఉపాధి, ఉద్యోగాల బాట పట్టించడం ముఖ్యం.

## టిమ్స్ ఆస్పత్రి సందర్శనకు బిఆర్ఎస్ పిలుపు

### హరీష్ రావు, తలసాని శ్రీనివాస యాదవ్‌ల హౌజ్ అరెస్ట్

హైదరాబాద్,ఆగస్ట్19(ప్రజాజ్యోతి): మాజీ మంత్రులు హరీశ్ రావు, తలసాని శ్రీనివాసయాదవ్‌లను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. కోకాపేట్‌లోని హరీశ్ రావు నివాసం వద్ద భారీగా పోలీసులను మోహరించారు. సనత్‌నగర్ టిమ్స్ హాస్పిటల్ సందర్శనకు హరీశ్ రావు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలను చేరువ చేయాలని కేసీఆర్ ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగా నగరం నలువైపులా 'టిమ్స్' పేరుతో సూపర్‌స్పెషాలిటీ దవాఖానల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలోనే 2022 ఏప్రిల్ 26న ఒకేరోజు సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీనగర్‌లో మూడు సూపర్‌స్పెషాలిటీ దవాఖానల నిర్మాణ పనులకు కేసీఆర్ శంకుస్థాపన చేశారు. యుద్ధప్రాతిపదికన పనులను పరుగులు పెట్టించారు. అసెంబ్లీ ఎన్నికల సమయానికి



అంటే ఏడాది కాలంలోనే అన్ని దవాఖానల నిర్మాణ పనులు 60 శాతానికిపైగా పూర్తయ్యాయి. గత సంవత్సరమే మూడు సూపర్ స్పెషాలిటీ దవాఖానలు అందుబాటులోకి రావాల్సి ఉండగా, ప్రస్తుతం సనత్‌నగర్ టిమ్స్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి మౌలిక సదుపాయాలు కల్పించకుండానే హడావుడిగా ప్రారంభోత్సం చేశారు. ఈ నేపథ్యంలో హరీశ్ రావు హాస్పిటల్ సందర్శనకు వెళ్తుండటంతో పోలీసులు అడ్డుకున్నారు. నత్‌నగర్‌లోని టిమ్స్ ఆస్పత్రిని సందర్శించేందుకు హరీశ్‌రావు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఆయనను హౌస్ అరెస్ట్ చేశారు. హరీశ్‌రావు నివాసం వద్ద పోలీసుల బందోబస్తు కొనసాగుతోంది. అలాగే మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. సనత్ నగర్‌లో నూతనంగా ప్రారంభించిన టిమ్స్ హాస్పిటల్‌ను సందర్శించాలని బీఆర్ఎస్ హై కమాండ్ పిలుపునిచ్చింది. ఈ క్రమంలోనే డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను హౌస్ అరెస్ట్ చేశారు. హాస్పిటల్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని తెలిపారు. వాస్తవాలను ప్రజలకు తెలిపేందుకు టిమ్స్ హాస్పిటల్‌ను సందర్శించాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే, అడ్డుకునేందుకు తమను హౌస్ అరెస్టులు, అక్రమ నిర్బంధాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. సనత్ నగర్, అమీర్‌పేట డివిజన్‌లకు చెందిన ముఖ్య నాయకులను పోలీసులు ఎందుకు హౌస్ అరెస్ట్ చేశారని తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు.

### నాలుగు రైల్వే బహుళ మార్గాల

# ప్రాజెక్టులు

మొదటిపేజీ తరువాయి..

3, 4వ లైన్లు ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఖరగ్‌పూర్-భద్రక్ 4వ లైన్‌కు రూ.3,352 కోట్లు, భద్రక్-హరిదాస్‌పూర్ 4వ లైన్‌కు రూ.1,583 కోట్లు, కటక్-పారాదీప్ 3, 4వ లైన్లకు రూ.2,286 కోట్లు కేటాయించార. రైల్వే ప్రాజెక్టులు పూర్తయితే సరుకు రవాణా సామర్థ్యం



గణనీయంగా పెరగనుంది. మొత్తం మీద సుమారు 1.3 కోట్ల టన్నుల అదనపు సరుకు రవాణా సామర్థ్యం అందుబాటులోకి వస్తుందని అంచనా వేస్తున్నారు. ప్రయాణికుల రైళ్ల రాకపోకలు కూడా మరింత సులభతరం కానున్నాయి. లాగే బిహార్‌లోని ముజఫర్‌పూర్-సీతామర్హి-సోన్‌బర్సా హైవే నిర్మాణానికి కూడా కాబినెట్ నుంచి ఆమోదం లభించింది. నాలుగు లైన్లతో నిర్మించే ఈ హైవేకు రూ.3,591 కోట్లు కేటాయించారు. ఈ రహదారి బిహార్ ప్రాంతాలకు మెరుగైన అనుసంధానాన్ని కల్పించడంతో పాటు నేపాల్ సరిహద్దు వైపు రవాణా సౌకర్యాలను బలోపేతం చేయనుంది. ఈ మార్గాలు బొగ్గు, ఇనుప ఖనిజం, సిమెంట్, ఇనుము-ఉక్కు, కంటైనర్లు, ఆటోమొబైల్స్, ఆహార ధాన్యాల వంటి సరుకుల రవాణాకు కీలకమైనవి. లైన్ల విస్తరణతో ఏటా 76 మిలియన్ టన్నుల అదనపు సరుకు రవాణా సామర్థ్యం అందుబాటులోకి వస్తుందని కేంద్రం అంచనా వేసింది. పర్యాటక రంగానికీ ఈ ప్రాజెక్టులు ఉపయోగపడనున్నాయి. కుల్దిహా వన్యప్రాణి అభయారణ్యం, భితర్‌కణిక జాతీయ ఉద్యానవనం, చంద్రభాగ, తలసరి-ఉదయ్‌పూర్, చాందీపూర్ బీచ్, పులికాట్ సరస్సు, నెలపట్టు పక్షుల అభయారణ్యం, లలిత్‌గిరి తదితర పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలకు కనెక్టివిటీ మెరుగుపడనుంది. రైల్వే పర్యావరణహిత, ఇంధన సామర్థ్యం కలిగిన రవాణా మార్గమని కేంద్రం తెలిపింది.

ఈ ప్రాజెక్టుల వల్ల ఏటా సుమారు 13 కోట్ల లీటర్ల చమురు దిగుమతి తగ్గడంతో పాటు 65 కోట్ల కిలోల కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలు తగ్గుతాయని అంచనా వేసింది. ఇది సుమారు 2.60 కోట్ల చెట్లను నాటినంత ప్రయోజనంతో సమానమని పేర్కొంది. ఇక బిహార్‌లో ముజఫర్‌పూర్-సీతామఢి-సోన్బర్సా మధ్య 82.578 కి.మీ. పొడవైన ఎన్‌హెచ్-22ను నాలుగు లేన్లుగా అభివృద్ధి చేయడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ (హెచ్‌ఏఎం)లో చేపట్టే ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.3,590.73 కోట్లు. ఈ రహదారి భారత్-నేపాల్ సరిహద్దులోని సోన్బర్సాను ముజఫర్‌పూర్‌లోని ఎన్‌హెచ్-27తో అనుసంధానించనుంది. దీంతో ముజఫర్‌పూర్, బరౌనీ వంటి ఆర్థిక కేంద్రాలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు గంగానది పరివాహక ప్రాంతంలోని సరుకు రవాణా కేంద్రాలకు అనుసంధానం బలోపేతం కానుంది. నేపాల్ సరిహద్దులోని భితామోర్ ల్యాండ్ పోర్టు ద్వారా ప్రయాణికులు, సరుకుల రాకపోకలకు కూడా ఈ రహదారి కీలకం కానుంది. ప్రాజెక్టులో ఏడు ప్రధాన వంతెనలు, మూడు రైల్వే ఓవర్‌బ్రిడ్జిలు, రెండు ఫ్లైఓవర్ల నిర్మాణానికి ప్రతిపాదనలు ఉన్నాయి. వీటిలో బాగ్మతీ నదిపై 340 మీటర్ల పొడవైన ప్రధాన వంతెన కూడా ఉంది. ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు 1,170 మీటర్లు, 270 మీటర్ల పొడవైన రెండు ఫ్లైఓవర్లు నిర్మించనున్నారు. ముజఫర్‌పూర్, ముక్సుద్‌పూర్, రున్నీ సైద్‌పూర్, తుమ్మా, డుమ్రా, భూతాహీ, సోన్బర్సా వంటి జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించి.. సురక్షితమైన, వేగవంతమైన రాకపోకలకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని కేంద్రం తెలిపింది.

## లోక్‌సభ సీట్లు యధాతథంగా కొనసాగించాలి

మొదటిపేజీ తరువాయి..

పేపర్ లీక్ అంశంపై కేంద్ర ప్రభుత్వం వెనకడుగు వేసిందని, ఈ విషయంలో ప్రతిపక్షాలు విజయం సాధించినట్లు భావిస్తున్నామని తెలిపింది. నీట్ వ్యవహారంతోపాటు రామమందిర విరాళాల్లో చోటుచేసుకున్న అక్రమాలపై దేశవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పోరాటానికి పిలుపునిచ్చింది. ఈ మేరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో తీసుకున్న నిర్ణయాలను సీనియర్ నేతలు కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్‌లు మీడియాకు వెల్లడించారు. అరుణాలచల్ ప్రదేశ్‌లో చైనా ఆక్రమణలపై కేంద్రం సమాధానం చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. విదేశీ విధానంపైనా విమర్శలు గుప్పించింది. అనేక అంశాల్లో కేంద్రం వైఫల్యం చెందిందని ఆరోపించిన కాంగ్రెస్.. విద్యార్థులు, యువతతో రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న 'ఛాత్రోంకి గూంజ్' కార్యక్రమాన్ని మరింత విస్తరించాలని సీడబ్ల్యూసీ నిర్ణయించింది. దేశవ్యాప్తంగా 800 నగరాలు, పట్టణాల్లో వీటిని నిర్వహించాలని, కొన్ని చోట్ల రాహుల్ పాల్గొంటారని పేర్కొంది.

## సవాళ్లకు అనుగుణంగా పోలీస్ శాఖలో మార్పులు

మొదటిపేజీ తరువాయి..

అయిన 513 మందిలో 5 మంది సీఐలు, 22 మంది ఎస్‌ఐలు, 14 మంది ఏఎస్‌ఐలు ఉన్నారు. వీరితో పాటు 84 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 388 మంది కానిస్టేబుళ్లకు కొత్త బాధ్యతలు అప్పగించినట్లు డీజీపీ తెలిపారు. ఈ బదిలీల్లో భాగంగా అత్యధికంగా 224 మందిని ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, రోడ్డు భద్రత విభాగానికి కేటాయించారు. కొత్త బాధ్యతలు చేపట్టే ముందు సిబ్బందిని రెండు నెలల పాటు వివిధ విభాగాల్లో అటాచ్‌మెంట్ ద్వారా పనిచేయించనున్నట్లు డీజీపీ పేర్కొన్నారు. సిబ్బంది విద్యార్హతలు, అనుభవం, సామర్థ్యం ఆధారంగా తుది బాధ్యతలను నిర్ణయించనున్నట్లు డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు.

# హస్త'వ్యస్తం'

మొదటిపేజీ తరువాయి..

అనుకూలంగా మలుచుకునే ప్రయత్నం చేస్తారా? అన్న ఆసక్తి నెలకొంది. కాంగ్రెస్ పార్టీ అంతర్గత విభేదాలు ప్రతిపక్ష పార్టీ అయినా బీఆర్ఎస్ కు గ్రాఫ్ పెంచే అవకాశాలు లేకపోలేదు. అయితే కాంగ్రెస్‌లోని అంతర్గత సమస్యలు ఎంతవరకు బీఆర్ఎస్‌కు ఓటు బదిలీగా మారతాయన్నది ఇప్పుడే చెప్పలేం. కార్యకర్తల అసంతృప్తి ఎన్నికల సమయానికి ఏ రూపం దాల్చుతుందన్నదే కీలకం.

### చిన్నారెడ్డికి సీనియారిటీ.. కానీ క్యాడర్ బలం ఎంత?

చిన్నారెడ్డికి నాలుగు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్ రాజకీయాలతో అనుబంధం ఉంది. మంత్రి పదవి నుంచి రాష్ట్రస్థాయి కీలక బాధ్యతల వరకు ఎదిగిన ఆయనకు పార్టీలో సీనియర్ నాయకుడిగా గుర్తింపు ఉంది. అయితే నియోజకవర్గ రాజకీయాల్లో సీనియారిటీకి తోడు బలమైన కార్యకర్తల నెట్‌వర్క్ కూడా అవసరం. ఇప్పుడు చిన్నారెడ్డి ముందున్న అసలు పరీక్ష ఇదేనన్న చర్చ జరుగుతోంది. తనతో ఉన్న సీనియర్ నాయకులు, కార్యకర్తలకు ఆయనను నమ్ముకున వారికి ఏ మేరకు 'అభయ హస్తం' అందిస్తారు? వారిని మళ్లీ తనవైపు సమీకరించగలరా? అన్నదే ఆసక్తికరంగా మారింది. 'కాంగ్రెస్‌కు సంబంధం లేని వ్యక్తికి టికెట్' అన్న వ్యాఖ్యలపై చర్చ2023 ఎన్నికల సమయంలో తనకు అన్యాయం జరిగిందని, కాంగ్రెస్‌తో సంబంధం లేని వ్యక్తికి టికెట్ ఇచ్చారని చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం పార్టీలో మరో చర్చకు దారితీశాయి. అయితే ఇదే సమయంలో కాంగ్రెస్‌లోని కొందరు నాయకులు, కార్యకర్తల నుంచి మరో వాదన వినిపిస్తోంది. సుదీర్ఘకాలం పార్టీలో పనిచేసిన నాయకులు, కార్యకర్తలను తనవైపు పూర్తిస్థాయిలో సమీకరించడంలో చిన్నారెడ్డి విఫలమయ్యారా? అన్న ప్రశ్నను వారు లేవనెత్తుతున్నారు. టికెట్ వ్యవహారంపై అసంతృప్తి ఒక అంశమైతే.. ఆ తర్వాత నియోజకవర్గంలో పార్టీ క్యాడర్‌ను ఎంతవరకు తనతో కలుపుకొచ్చారన్నది మరో అంశంగా మారింది. 'ఆర్థికంగా అండగా నిలవలేదు' అన్న కార్యకర్తల వాదన మరోవైపు. కొందరు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మాత్రం తమకు చిన్నారెడ్డి నుంచి ఆశించిన స్థాయిలో ఆర్థిక సహకారం అందలేదని పేర్కొంటున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఎన్నికల రాజకీయాల్లో కార్యకర్తల వ్యక్తిగత అవసరాలు, తగిన సహకారం, స్థానిక నాయకత్వంతో నిరంతర సంబంధాలు వారి కష్టాలను పట్టించుకోవడం, కార్యకర్తల ఆర్థిక పురోగతికి అవకాశాలు కల్పించడం కీలకమని వారు అభిప్రాయపడుతున్నారు. అయితే ఇవి కొంతమంది నాయకులు, కార్యకర్తలు వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలు మాత్రమే. మొత్తం కాంగ్రెస్ క్యాడర్ ఇదే అభిప్రాయంతో ఉందని చెప్పలేం. ఇదే సమయంలో చిన్నారెడ్డి అనుచరులు మాత్రం ఆయన సుదీర్ఘకాలంగా పార్టీ కోసం పనిచేశారని, డబ్బుల కోసం కాకుండా పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేసిన నాయకుడిగా ఆయనకు గుర్తింపు ఉందని చెబుతున్నారు.

### మేఘారెడ్డి ముందున్న సవాల్ కూడా చిన్నది కాదు

మరోవైపు ఎమ్మెల్యే మేఘారెడ్డి కూడా సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఎమ్మెల్యేగా అభివృద్ధి పనులు చేపడుతూ ప్రజల్లో తన బలాన్ని పెంచుకోవడంతో పాటు కాంగ్రెస్‌లోని పాత, కొత్త నాయకత్వాన్ని సమన్వయం చేయాల్సిన బాధ్యత ఆయనపై ఉంది. అభివృద్ధి పనులు ఒకవైపు.. పార్టీ ఐక్యత మరోవైపు అనే పరిస్థితిలో మేఘారెడ్డి తన నాయకత్వాన్ని ఎంత సమర్థవంతంగా నిరూపించుకుంటారన్నది రానున్న రోజుల్లో తేలనుంది. ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి కొంతమందికే ఆయన ప్రాధాన్యం ఇస్తున్నారని, పార్టీలో చేరిన వలస వాదులకు అవకాశాలు ఇస్తున్నారని, నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలను నిర్లక్ష్యం చేస్తున్నారన్న వాదన కూడా స్థానికంగా వినిపిస్తోంది. ఎమ్మెల్యే వర్గం మాత్రం ప్రభుత్వ పథకాలు, నియోజకవర్గ అభివృద్ధి పనులు, పార్టీ కార్యక్రమాల ద్వారా క్యాడర్‌ను తనతో కలుపుకుంటున్నామని చెబుతోంది.

### 'పెద్దమనిషి'గా డా:చిన్నారెడ్డి పాత్రపై చర్చ

కాంగ్రెస్‌లో సీనియర్ నాయకుడిగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా జి.చిన్నారెడ్డికి మరో కీలక బాధ్యత కూడా ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. తన రాజకీయ అనుభవాన్ని ఉపయోగించి పార్టీలోని నాయకుల మధ్య విభేదాలను తొలగిస్తూ సీనియర్లు, జూనియర్లు, కార్యకర్తల మధ్య సమన్వయం చేయగలిగితే ఆయనకు రాజకీయంగా ఎదురేలేదని ఆయనకు మరింత గౌరవం లభించే అవకాశం ఉందనీ చెబుతున్నారు. అదే సమయంలో తనపై జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించడంలో వెనుకడుగు వేయకూడదన్నది ఆయన అనుచరుల వాదన.

### వనపర్తి కాంగ్రెస్‌కు అసలు పరీక్ష

వనపర్తిలో కాంగ్రెస్‌కు ఉన్న సుదీర్ఘ చరిత్ర, బలమైన క్యాడర్ నేపథ్యంలో ప్రస్తుత విభేదాలను పార్టీ అధిష్ఠానం ఎలా పరిష్కరిస్తుందన్నదే కీలకం. కాంగ్రెస్ అధికారంలో ఉండి ఇద్దరు నాయకులు బహిరంగంగా విమర్శలు చేసుకునే పరిస్థితి కొనసాగితే దాని ప్రభావం కింది స్థాయి కార్యకర్తలపై పడే అవకాశం ఉంది. నాయకుల మధ్య సమన్వయ లోపంతో నియోజకవర్గం పట్టుకోసం, ఆధిపత్యం కోసం వారు తపన పడుతున్నారే తప్ప కాంగ్రెస్ కార్యకర్తలను వారి ఆర్థిక స్థితిగతులను, కష్టనష్టాలను పట్టించుకునేవారు లేరనే భావన కార్యకర్తల్లో విముఖత కనిపిస్తుంది. ఇదే సమయంలో బీఆర్ఎస్ ఈ పరిణామాలను తన రాజకీయ ప్రయోజనాలకు అనుకూలంగా మలుచుకునే అవకాశం కోసం ఎదురుచూస్తున్నారన్న చర్చ కూడా జరుగుతోంది. చిన్నారెడ్డి–మేఘారెడ్డి మధ్య విభేదాలకు ముగింపు ఎప్పుడు? ప్రస్తుతం వనపర్తి కాంగ్రెస్ ముందున్న అతిపెద్ద ప్రశ్న ఇదే. సీనియర్ నేతను గౌరవిస్తూ ఎమ్మెల్యేకు పూర్తి రాజకీయ స్వేచ్ఛ ఇస్తారా? లేక ఇద్దరి మధ్య అధికారిక సమన్వయ వ్యవస్థను ఏర్పాటు చేస్తారా? క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారా? అన్నది అధిష్ఠానం నిర్ణయించాల్సి ఉంది. అధిష్టానం సమన్వయంతో అగ్ర నాయకులు ఒకటైతే.. విమర్శలు చేసుకుంటున్న నాయకుల, కార్యకర్తల రాజకీయ భవిష్యత్తు పరిస్థితి ఏంటి? కాంగ్రెస్ కార్యకర్తల మధ్య చోటు చేసుకుంటున్న వర్గవిభేదాల సంగతేంటి? చిన్నారెడ్డి తన సీనియారిటీని క్యాడర్ బలంగా మార్చుకోగలరా? మేఘారెడ్డి తన ఎమ్మెల్యే పదవిని పార్టీ బలంగా మలుచుకోగలరా? కాంగ్రెస్‌లోని అసంతృప్తిని ప్రస్తుత పరిణామాలను బిఆర్ఎస్ రాజకీయ బలంగా మార్చుకోగలరా? వనపర్తి రాజకీయాల్లో ఇప్పుడు ఈ ప్రశ్నల చుట్టూనే చర్చ సాగుతోంది. 'హస్తం'లో రగులుతున్న వర్గపోరు ఎవరికి నష్టం చేస్తుంది? ఎవరికి లాభం చేకూరుస్తుంది? చిన్నారెడ్డి తన రాజకీయ వారసత్వాన్ని, సీనియారిటీని నిలబెట్టుకునేందుకు ఎంతవరకు పోరాడతారు? మేఘారెడ్డి తన ఎమ్మెల్యే పదవిని ఆధారంగా చేసుకుని పార్టీపై పూర్తి పట్టు సాధించగలరా? అధిష్ఠానం ఇద్దరి మధ్య రాజీ కుదురుస్తుందా? లేక క్రమశిక్షణ చర్యలకు వెళ్తుందా? ఈ ప్రశ్నలకు సమాధానమే వనపర్తి కాంగ్రెస్ భవిష్యత్ రాజకీయ దిశను నిర్ణయించే అవకాశం ఉంది. ప్రస్తుతం మాత్రం ఒక్క విషయం స్పష్టం——వనపర్తి కాంగ్రెస్‌లో మంటలు ఆరిపోలేదనే తెలుస్తోంది. అవి మరింత ఎగిసిపడుతున్నాయా.. లేక అధిష్ఠానం జోక్యంతో చల్లారుతున్నాయా అన్నది వేచి చూడాల్సిందే. రానున్న రాజకీయ పరిణామాలే తేల్చనున్నాయి.

## సంస్థాగత బలోపేతం, సమిష్టి నాయకత్వం

నిజామాబాద్, ఆగస్టు 19 (ఆర్ఎన్ఏ): జిల్లా కేంద్రంలోని దుబ్బలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కాంగ్రెస్ పీఏసీ సమావేశం జరిగింది. సమావేశానికి మంత్రి సీతక్క, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, గ్రామస్థాయి నుంచి పార్టీ విస్తరణ, ప్రజా సమస్యలపై పోరాట కార్యాచరణ తదితర అంశాలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ బలోపేతానికి ప్రత్యేక కృషి చేస్తున్న డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ జిల్లాలో పార్టీని మరింత పటిష్టం చేసేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు.

నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ రావు, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్, నిజామాబాద్ కార్పొరేషన్ అర్బన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, కామారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, పీఏసీ సభ్యులు, డీసీసీ నాయకులు, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం, సమిష్టి నాయకత్వం, ప్రజలతో మమేకమే లక్ష్యంగా ఈ సమావేశం విజయవంతంగా ముగిసింది.

## బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసు

### నటి నిధి అగర్వాల్‌కు ఈడీ ప్రశ్నలు

హైదరాబాద్,ఆగస్ట్19(ప్రజాజ్యోతి): బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్‌కు సంబంధించిన కేసులో సినీ నటి నిధి అగర్వాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నించారు.

సుమారు రెండు గంటల పాటు జరిగిన విచారణలో ఆమె ప్రమోట్ చేసిన బెట్టింగ్ యాప్స్‌కు సంబంధించిన పలు కీలక అంశాలపై అధికారులు ఆరా తీసినట్లు సమాచారం. ప్రమోషనల్ కార్యక్రమాలకు సంబంధించి కుదుర్చుకున్న కాంట్రాక్టులు, వాటి కాలపరిమితి, ప్రచారం కోసం అందించిన కంటెంట్, సోషల్ మీడియా లేదా ఇతర వేదికల ద్వారా నిర్వహించిన ప్రమోషన్స్‌పై కూడా ఈడీ అధికారులు వివరాలు సేకరించినట్లు సమాచారం. ఇక బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసినందుకు నిధి అగర్వాల్‌కు అందిన రెమ్యునరేషన్‌పై కూడా ఈడీ అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు సమాచారం. ఒక్కో ప్రమోషన్‌కు ఎంత మొత్తంలో పారితోషికం తీసుకున్నారు, ఆ మొత్తాలు ఏ విధంగా చెల్లించబడ్డాయి, ఎవరి నుంచి చెల్లింపులు వచ్చాయి వంటి అంశాలపై అధికారులు వివరాలు నమోదు చేసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులు లేదా వారికి సంబంధించిన వ్యక్తులు నిధి అగర్వాల్ బ్యాంక్ ఖాతాల్లోకి జమ చేసిన డబ్బు లావాదేవీలపై అధికారులు ఆరా తీసినట్లు సమాచారం.

## జల్సాల అలవాటుతో ప్రిన్సిపల్ ఇంట్లో దొగతనం ప్లాన్

నల్గొండ,ఆగస్ట్19(ప్రజాజ్యోతి): సంచలనం సృష్టించిన నల్గొండ జిల్లా కొండమల్లేపల్లిలోని నాగార్జున స్కూల్ ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్య కేసులో జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ కీలక విషయాలు వెల్లడించారు. జల్సాలకు అలవాటుపడిన ఇద్దరు విద్యార్థులు చేసిన ఘాతుకమని వెలిపారు. ఆ ఇద్దరు ప్రిన్సిపల్ ఇంటికి దొంగతానికి వెళ్లారని చెప్పారు. ఈ క్రమంలో గోడదూకి ఇంట్లో ప్రవేశించి చోరీకి పాల్పడిన విద్యార్థిని రూపారెడ్డి గుర్తించడంతో తన వెంట తీసుకెళ్లిన కత్తితో ఆమెను హత్య చేశాడన్నారు. స్కూల్ ఫీజుల వసూళ్లు జరుగుతుండటంతో ప్రిన్సిపల్ ఇంట్లో డబ్బు ఉంటుందని భావించి ఐదు రోజుల ముందు నుంచే చోరీకి ప్లాన్ చేశారన్నారు. నల్గొండలో నిర్వహించిన మీడియా సమావేశంలో హత్య కేసు వివరాలను ఎస్పీ వెల్లడించారు. రూపారెడ్డి హత్య కేసుపై ఐదు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టాం. దీని వెనుక పాత నేరస్థులు, సైకోలు ఉన్నారేమోనని విచారించాం. ఆ ప్రాంతంలోని సుమారు 70 సీసీ కెమెరాలను పరిశీలించాం. వాటి ఆధారంగానే పారిపోతున్న నిందితులను గుర్తించాం. రూపారెడ్డి చివరిసారిగా ఆమె పిన్నితో మాట్లాడుతూ బాబు అనే పదం వాడారు. దీంతో ఆ దిశగా దర్యాప్తు చేపట్టాం. ఎవరితో ఆమె అలా మాట్లాడారనే విషయంపై ముందుకెళ్లాం. స్కూల్‌లో పిల్లలను కూడా అలా అంటారేమోనని అక్కడ విచారించాం. ప్రిన్సిపల్ హత్య తర్వాత నాలుగురోజులు ఆ స్కూల్‌కు సెలవులు ఇచ్చారు. రీఓపెన్ తర్వాత గైర్హాజరైన 13 మంది విద్యార్థుల గురించి ఆరా తీశాం. వారిలో ఐదుగురు పదోతరగతి విద్యార్థులు ఉన్నారు. అందులో ఇద్దరు రెండు మూడు రోజుల నుంచి డబ్బు ఖర్చు చేస్తూ జల్సాలు చేస్తున్నట్లు సమాచారం వచ్చింది. వారిని అదుపులోకి తీసుకుని విచారించాం. నిందితుల్లో ఒకరి వద్ద రూ.1.54 లక్షల నగదు, ఐఫోన్ ఉన్నట్లు గుర్తించాం. నగదు ఎక్కడిదని ప్రశ్నించగా తల్లిదండ్రులు ఇచ్చినట్లు చెప్పాడు. ఆ నోట్లపై రక్తపు మరకలు ఉన్నాయి. వాటి నమూనాలను ల్యాబ్‌కు పంపిస్తే మనిషి రక్తంగా తేలింది. రూపారెడ్డి నిందితుల్లో ఒకడు అదే స్కూల్ హాస్టల్‌లో ఉండేవాడు. గతంలో అతడి బ్యాగ్‌లో కొంత డబ్బు, సెల్‌ఫోన్ దొరకడంతో ప్రిన్సిపల్ రూపారెడ్డి, టీచర్లు మందలించి డేస్కాలర్‌గా మార్చారు. ఆ సమయంలో తల్లిదండ్రుల ముందు అతడిని మందలించారు. ఈ క్రమంలో ప్రిన్సిపల్‌పై కక్ష పెంచుకున్నాడు. నిందితుడికి ఆల్కహాల్ అలవాటు, బైక్‌లపై మోజు ఉంది. నెల క్రితం గోవా టూర్‌కి వెళ్లాడు. ఎలాగైనా డబ్బు సంపాదించాలనే ఆశతో ఐదురోజుల ముందు నుంచే రూపారెడ్డి ఇంట్లో దొంగతనానికి ప్లాన్ వేసుకున్నారని ఎస్పీ3 వివరించారురు. సమీపంలోని సీసీ కెమెరాలను పరిశీలించారు. ఏ సమయంలో చోరీ వెళ్లాలనే విషయాలపై చర్చించుకున్నారు. ఈనెల 11న స్కూల్ నుంచి వచ్చిన తర్వాత నిందితులు ఇద్దరూ కలిసి ప్రిన్సిపల్ ఇంటికి వెళ్లారు. అందులో ఒకరు మాస్క్ పెట్టుకుని గోడదూకి లోపలికి వెళ్లాడు. ఈ క్రమంలో మాస్క్ ఊడిపోవడం, ప్రిన్సిపల్ గుర్తుపట్టడంతో ఆమెను హత్య చేశాడు. 27 సార్లు కత్తితో పొడిచాడు. ఆ సమయంలో ఆమె ఫోన్ కిందపడటంతో దాన్ని తీసుకెళ్లిపోయారు. నిందితుల నుంచి రూ.1.54 లక్షల నగదుతో పాటు ఐఫోన్, రూపారెడ్డి మొబైల్‌ను స్వాధీనం చేసుకున్నాం. నిందితులు మైనర్లు అయినందున వారిని జువైనల్ జస్టిస్ బోర్డుకు పంపిస్తాం అని ఎస్పీ వివరించారు.

## కుమారి పాఠశాలలో ఉచిత షూల పంపిణీ



**నేరడిగొండ ఆగస్టు 19 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అభ్యసించే విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తోందని కుమారి గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, తెలిపారు. బుధవారం మండల పరిధిలోని 'ఎంపీపీఎస్ కుమారి' పాఠశాలలో ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత ఒక జత బూట్లను విద్యార్థులకు ప్రజాప్రతినిధులు, పాఠశాల యాజమాన్యం చేతుల మీదుగా ఘనంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. సర్కారు బడుల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు యూనిఫామ్‌లు, పాఠ్యపుస్తకాలు, బూట్లు అందిస్తూ వారి వికాసానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. వీటిని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏఏపిసి చైర్మన్, కీర్తి గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొంగురాల గంగాధర్, ఉపాధ్యాయులు రాథోడ్ వాణిశ్రీ, గ్రామ ప్రముఖులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో రూ.10 వేల కోట్ల ఫీజు బకాయిలు.. సిగ్గుచేటు

- ఇది ప్రజాపాలన కాదు.. విద్యార్థి వ్యతిరేక పాలన
- ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్




**మంచిర్యాల, 19, ఆగస్టు (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో రూ.10, 800 కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు పెండింగ్‌లో ఉండి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ (ఎన్ఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాపాలన అందిస్తున్నామని గొప్పలు చెప్పు కుంటున్న ప్రభుత్వం విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయకపోవడం సిగ్గుచేటన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో ఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నీరటి రామ్ ప్రసాద్ మాట్లాడుతూ.. పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ఫీజు బకాయిలు విడుదల కాక ఉన్నత విద్యను పూర్తి చేయలేని దుస్థితి నెలకొందన్నారు. గత రెండేళ్లుగా ఫీజు బకాయిలను విడుదల చేయకుండా, ఇప్పుడు ప్రతి ఏటా ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే చెల్లిస్తామని ప్రభుత్వం కొత్త హామీలతో విద్యార్థులను మోసం చేస్తోందని ఆరోపించారు. ఫీజు బకాయిల కారణంగా కళాశాల యాజమాన్యాలు, విద్యార్థులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని అన్నారు. విద్యాశాఖ ముఖ్యమంత్రి వద్దే ఉన్నప్పటికీ విద్యార్థుల సమస్య తీవ్రత ఆయనకు అర్థం కావడం లేదా అని ప్రశ్నించారు. పెండింగ్‌లో ఉన్న రూ.10,800 కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించే సామర్థ్యం లేకపోతే ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకోవాలని అన్నారు. లేనిపక్షంలో విద్యార్థులే ప్రభుత్వాన్ని గద్దె దించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎఫ్ నాయకులు రాకేష్, ఆశిష్, తిరుపతి, నరేష్, అంజి, అల్తాఫ్, సాయికృష్ణతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచ దోమల దినోత్సవం

సికింద్రాబాద్‌లో వెలిగిన వైద్య విజ్ఞాన జ్యోతి





**మంచిర్యాల, 19, ఆగస్టు (ప్రజాజ్యోతి):** ప్రతి సంవత్సరం ఆగస్టు 20న ప్రపంచ దోమల దినోత్సవాన్ని నిర్వహిస్తారు. దోమల ద్వారా వ్యాప్తి చెందే మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా తదితర వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశ్యం. అయితే ఆగస్టు 20కు హైదరాబాద్, ముఖ్యంగా సికింద్రాబాద్--బేగంపేట్ ప్రాంతంతో ఒక అసాధారణమైన చారిత్రక అనుబంధం ఉంది. ప్రపంచ వైద్య చరిత్రను మార్చిన ఓ కీలక పరిశోధనకు ఈ నేల వేదికగా నిలిచింది. 1897 ఆగస్టు 20న సికింద్రాబాద్‌లో పనిచేస్తున్న సర్ రోనాల్డ్ రాస్ మలేరియా వ్యాప్తిలో దోమల పాత్రను నిరూపించే కీలక పరిశోధన చేశారు. మలేరియా సోకిన వ్యక్తి రక్తాన్ని పీల్చిన ఆడ ఎనోఫిలిస్ దోమలో మలేరియా పరాన్నజీవి అభివృద్ధి చెందుతున్న దశలను ఆయన సూక్ష్మదర్శినిలో పరిశీలించారు. ఈ పరిశోధన మలేరియా వ్యాప్తి విధానాన్ని అర్థం చేసుకోవడంలో ప్రపంచ వైద్యశాస్త్రానికి చారిత్రక మలుపుగా నిలిచింది. రోనాల్డ్ రాస్ పరిశోధనలు నిర్వహించిన చారిత్రక భవనం నేడు సర్ రోనాల్డ్ రాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పారాసిటాలజీగా ప్రసిద్ధి చెందింది. బేగంపేట్‌లోని ఈ ప్రాంతం ఉస్మానియా విశ్వవిద్యాలయంతో అనుబంధంగా కొనసాగుతోంది. 1897 ఆగస్టు 20న రాస్ చేసిన పరిశోధన మలేరియా వ్యాప్తిపై ప్రపంచానికి కొత్త అవగాహనను అందించింది. 1955లో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మలేరియా పరిశోధనకు ఈ సంస్థను అభివృద్ధి చేశారు. ప్రస్తుతం కూడా పరాన్నజీవి శాస్త్రం, మలేరియా, ఉష్ణమండల వ్యాధులు, వెక్టర్ నియంత్రణ వంటి అంశాలపై అవగాహన, శిక్షణ, సదస్సులు నిర్వహిస్తూ రోనాల్డ్ రాస్ శాస్త్రీయ వారసత్వాన్ని కొనసాగిస్తోంది. విద్యార్థులు, యువ పరిశోధకుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం కూడా సంస్థ లక్ష్యాల్లో ఒకటిగా ఉంది. బేగంపేట్‌లోని ఈ చారిత్రక ప్రదేశం హైదరాబాద్ నగరానికి గొప్ప శాస్త్రీయ వారసత్వంగా నిలిచింది. రోనాల్డ్ రాస్ పరిశోధనకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. మలేరియా పరాన్నజీవి జీవచక్రం దోమతో ఎలా అనుసంధానమై ఉందో నిరూపించినందుకు ఆయనకు 1902లో ఫిజియాలజీ లేదా మెడిసిన్‌లో నోబెల్ బహుమతి లభించింది. ఒకప్పుడు మలేరియా వ్యాప్తికి 'చెడు గాలి' కారణమని భావించిన కాలంలో, దాని వెనుక ఉన్న శాస్త్రీయ కారణాన్ని వెలుగులోకి తీసుకురావడంలో రాస్ పరిశోధన కీలక పాత్ర పోషించింది. అందుకే ఆగస్టు 20 కేవలం అవగాహన దినోత్సవం మాత్రమే కాదు.. సికింద్రాబాద్‌లో జరిగిన ఓ చారిత్రక వైద్య ఆవిష్కరణను ప్రపంచం స్మరించుకునే రోజు కూడా. అయితే నేటికీ దోమల సమస్య పూర్తిగా తొలగిపోలేదు. వర్షాకాలంలో ఇళ్ల చుట్టూ నిలిచే నీరు, పాత టైర్లు, పూల కుండీలు, కొబ్బరి చిప్పలు, డ్రైనేజీ కాలువలు దోమల పెరుగుదలకు కేంద్రాలుగా మారుతున్నాయి. మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రజారోగ్యానికి సవాలుగా కొనసాగుతున్నాయి. ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా కేవలం ఫాగింగ్ చేయడం లేదా ఒక్కరోజు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం సరిపోదు. దోమలు పుట్టే ప్రదేశాలను నిర్మూలించడం, నీరు నిల్వ కాకుండా చూడడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం వంటి నిరంతర చర్యలు అవసరం. ప్రభుత్వం, స్థానిక సంస్థలు, వైద్యశాఖలు, విద్యాసంస్థలు, ప్రజలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉంది. సికింద్రాబాద్--బేగంపేట్‌లో రోనాల్డ్ రాస్ వెలిగించిన వైద్య విజ్ఞాన జ్యోతి ప్రపంచ వైద్య రంగాన్ని ప్రభావితం చేసింది. ఆయన పేరుతో నేటికీ సంస్థ కొనసాగుతుండటం హైదరాబాద్‌కు గర్వకారణం. ఈ చారిత్రక వారసత్వాన్ని కేవలం ఓ భవనంగా కాకుండా ప్రజారోగ్యం, పరిశోధన, శాస్త్రీయ చైతన్యానికి స్ఫూర్తి కేంద్రంగా మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. "దోమ చిన్నదే కావచ్చు.. కానీ దాని ద్వారా వ్యాపించే వ్యాధి ప్రాణాంతకమై ఉండవచ్చు. రోనాల్డ్ రాస్ ఆవిష్కరణను స్మరించుకుంటూ దోమల నివారణను ప్రతి ఇంటి బాధ్యతగా మార్చుకోవాలి" అని సామాజిక విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్ తెలిపారు.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం





ఉట్నూర్‌లో అర్హులైన లబ్ధి దారులకు రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 19, (ప్రజా జ్యోతి) :** అర్హత ఉన్న ప్రతి కుటుంబా నికి ప్రభుత్వ సంక్షేమ పథ కాల ప్రయోజనాలు అందిం చడమే ప్రజా ప్రభుత్వ ప్రధా న లక్ష్యమని ఖానాపూర్ ఎ మ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఉట్నూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయ తీ కార్యాలయంలో బుధ వా రం అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను ఎ మ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ రేషన్ కార్డు కేవలం ఒక గుర్తింపు పత్రం మాత్రమే కా దని, పేద, మధ్యతరగతి కు టుంబాలకు ప్రభుత్వ సంక్షే మ పథకాలు, ఆహార భద్రత తో పాటు అనేక ప్రయోజనా లకు ఇది కీలక ఆధారమని అన్నారు. గత పదేళ్ల పాలన లో అర్హత ఉన్న అనేక కు టుంబాలకు రేషన్ కార్డులు అందకపోవడంతో వారు ప్ర భుత్వ సంక్షేమ పథకాలకు దూరమయ్యారని తెలిపా రు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన ప్రతి కుటుంబాన్ని గుర్తించి వారికి రేషన్ కార్డు లు అందించే ప్రక్రియను చేప ట్టామని ఎమ్మెల్యే పేర్కొన్నా రు. పార్టీలకు అతీతంగా ఆ ర్హతే ప్రామాణికంగా ప్రతి కు టుంబానికి ప్రభుత్వ సంక్షే మ పథకాలు అందేలా చర్య లు తీసుకుంటున్నామని స్ప ష్టం చేశారు. అదేవిధంగా గ త ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్ల పేరుతో పదేళ్ల పా టు ప్రజలను నిరీక్షింపజేసిం దని ఎమ్మెల్యే విమర్శించా రు. పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యం తో ప్రజా ప్రభుత్వం ఇందిర మ్మ ఇళ్ల పథకం ద్వారా ఆ ర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్లు అందించేందుకు చర్య లు చేపడుతోందన్నారు. ఆ ర్హత ఉన్నప్పటికీ ఎల్ 3 కేట గిరీలో పెండింగ్‌లో ఉన్న ల బ్ధిదారుల ఇళ్ల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, వారికి కూ డా ఇందిరమ్మ ఇళ్లు మంజూ రయ్యేలా ప్రత్యేకంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఉట్నూర్ మండ లంలో 32 రేషన్ షాపుల ప రిధిలో మొత్తం 18,784 రేష న్ కార్డులు ఉన్నాయని ఎ మ్మెల్యే తెలిపారు. ఉట్నూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని 4 రేషన్ షాపుల పరిధిలో 4,110 రేషన్ కార్డులుఉన్నా యని వెల్లడించారు. ప్రభు త్వ సంక్షేమ పథకాలు అర్హు లైన ప్రతి కుటుంబానికి చేరే లా ప్రజాప్రతినిధులు, అధి కారులు సమన్వయంతో ప నిచేయాలని ఎమ్మెల్యే సూ చించారు. ప్రజల సమ స్యల ను ఎప్పటికప్పుడు తెలుసు కుంటూ, వాటి పరిష్కారాని కి తన వంతు కృషి చేస్తాన ని ఆయన అన్నారు. ఈ కా ర్యక్రమంలో స్థానిక సర్పంచ్ అనిత శ్రీనివాస్, పిఏసి ఎస్ చైర్మన్ ఎస్.పీ. రెడ్డి, ప్రభు త్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరు లు పాల్గొన్నారు.

# కిరిడి గ్రామంలో సీసీ రోడ్డు పనుల్లో బ్రిడ్జి కూల్చివేత

ఉన్న వసతిని తొలగించి కొత్త సమస్యలు సృష్టిస్తున్నారంటూ గ్రామస్తుల ఆందోళన



**వాంకిడి, ఆగస్టు 19 ప్రజా జ్యోతి :** వాంకిడి మండలంలోని కిరిడి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతూ ఇప్పటికే ఉన్న బ్రిడ్జిని కూల్చి వేయడంపై స్థానికుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. రహదారి అభివృద్ధి పేరుతో ప్రజలకు ఉపయోగపడుతున్న బ్రిడ్జిని తొలగించడంతో గ్రామస్తుల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బ్రిడ్జిని తొలగించే ముందు ప్రత్యామ్నాయ రాకపోకల మార్గాన్ని ఏర్పాటు చేయడంతో పాటు కొత్త బ్రిడ్జి నిర్మాణంపై స్పష్టమైన ప్రణాళిక ప్రకటించాల్సి ఉందని గ్రామస్తులు కోరుతున్నారు. పనుల వివరాలు అంచనా వ్యయం కాంట్రాక్టర్‌కు సంబంధించిన వివరాలు బ్రిడ్జి తొలగింపునకు సంబంధించిన అనుమతులపై అధికారులు ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

**కాంట్రాక్టర్‌కు రాజకీయ అండదండలున్నాయా ? :** కిరిడి గ్రామంలో జరుగుతున్న పనుల విషయంలో సంబంధిత కాంట్రాక్టర్‌కు కొందరు రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. రాజకీయ పలుకుబడితో నాణ్యత ప్రజా అవసరాలు భవిష్యత్ రాకపోకలను పట్టించుకోకుండా పనులు సాగిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి అయితే ఈ ఆరోపణలపై సంబంధిత కాంట్రాక్టర్ రాజకీయ నాయకులు లేదా అధికారులు అధికారికంగా స్పందించాల్సి ఉంది.

ప్రజలకు ఉపయోగపడుతున్న వసతిని తొలగించి దానికి ప్రత్యామ్నాయం చూపకుండా కొత్త సమస్యను సృష్టించడం అభివృద్ధి పనుల తీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన పాలకులు అధికారులు స్పందించకుండా ఉంటే గ్రామస్తుల ఇబ్బందులు మరింత పెరిగే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు.

ప్రభుత్వమే వెంటనే స్పందించాలి.

కిరిడి గ్రామంలోని సీసీ రోడ్డు నిర్మాణ పనులను సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే పరిశీలించి బ్రిడ్జిని ఎందుకు కూల్చివేశారు? దానికి అనుమతులు ఉన్నాయా? కొత్త బ్రిడ్జి నిర్మాణం ఎప్పుడు చేపడతారు? అప్పటివరకు ప్రజల రాకపోకలకు ప్రత్యామ్నాయ మార్గం ఏమిటి? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు.అభివృద్ధి పేరుతో ప్రజలకు ఉన్న సౌకర్యాలను తొలగించకుండా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు కొత్త బ్రిడ్జి నిర్మాణానికి స్పష్టమైన హామీ ఇవ్వాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ఆదిలాబాద్ జిల్లాకు చెందిన యువ పరిశోధకుడి విశిష్ట సాధన



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 19, (ప్రజా జ్యోతి) :** ఆదిలాబాద్ పట్టణానికి చెం దిన నరోటే ప్రీతమ్ కంప్యూ టర్ సైన్స్ రంగంలో విశిష్ట పరిశోధన నిర్వహించి గుర్తిం పు పొందారు. ప్రస్తుతం ఆ యన తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల (బాలుర), బోథ్-- ఆదిలాబాద్‌లో విధులు ని ర్వహిస్తున్నారు. నరోటే ప్రీతమ్ తండ్రి ఎన్. గోవింద్ రావు మావల పోలీస్ స్టేషన్ లో ఏఎస్సైగా సేవలందిస్తుం డగా, తల్లి అర్చన గృహిణి గా కుటుంబానికి అండగా ని లుస్తున్నారు. నరోటే ప్రీతమ్ కంప్యూటర్ సైన్స్ విభాగం లో సిక్కిం ఆల్పైన్ విశ్వ వి ద్యాలయంలో పీహెచ్.డి. ప రిశోధన చేపట్టారు. ఆయన పరిశోధన అంశం, ఈ పరి శోధనలో కృత్రిమ మేధస్సు (ఏఐ), డీప్ లెర్నింగ్, మల్టీ మోడల్ డేటా విశ్లేషణను ఉపయోగించి మానవ భా వోద్వేగాలను రియల్ టైమ్ లో మరింత ఖచ్చితత్వంతో గుర్తించే సాంకేతిక విధానాల పై అధ్యయనం చేశారు.ఈ పరిశోధన ద్వారా భావోద్వేగ గుర్తింపు వ్యవస్థల అభివృ ద్ధి, మానవ--కంప్యూటర్ ప రస్పర చర్యల మెరుగుదల తో పాటు ఆరోగ్య సంరక్షణ, విద్య, భద్రత, స్మార్ట్ టెక్నా లజీ వంటి రంగాల్లో ఉప యోగకరమైన అవకాశాలు ఉన్నాయని నిపుణులు అ భిప్రాయపడుతున్నారు.గ్రామీణ ప్రాంతానికి చెందిన యువ పరిశోధకుడిగా నరో టే ప్రీతమ్ సాధించిన ఈ విజయం పలువురు విద్యార్థు లకు స్ఫూర్తిదాయకంగా ని లుస్తోంది. భవిష్యత్తులో ఆ యన మరిన్ని పరిశోధనలు చేపట్టి విద్యా, సాంకేతిక రం గాలలో విశేష కృషి చేయా లని పలువురు ఆకాంక్షిం చారు. ఈ సందర్భంగా కళా శాల ప్రిన్సిపల్‌తో పాటు క ళాశాల సిబ్బంది నరోటే ప్రీ తమ్‌ను అభినందించి, ఆ యన భవిష్యత్ పరిశోధనా ప్రయాణం మరింత విజయ వంతం కావాలని ఆకాంక్షించారు.

# చెన్నూరు యువతకు ఉద్యోగాలే లక్ష్యం..

# అవకాశాలను అందిపుచ్చుకోవాలి







- ఆర్థిక పరిస్థితులు అడ్డంకి కాకూడదు.. కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలి
- మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ

**మంచిర్యాల, 19, ఆగస్టు (ప్రజాజ్యోతి) :** చెన్నూరు ప్రాంత యువత ప్రభుత్వ ఉద్యోగాల్లో పెద్ద సంఖ్యలో ఎంపికై రాష్ట్రస్థాయిలో సత్తా చాటాలని రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పిలుపునిచ్చారు. కాకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ఐ, కానిస్టేబుల్ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం చెన్నూరు పట్టణంలో ఏర్పాటు చేసిన కాకా ఉచిత కోచింగ్ సెంటర్‌ను బుధవారం మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీకృష్ణ ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపీ భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రతిభ ఉన్న యువతకు ఆర్థిక పరిస్థితులు అడ్డంకిగా మారకూడదనే ఉద్దేశంతో కాకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం, ఫౌండేషన్ అందిస్తున్న అవకాశాలను యువత పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలని సూచించారు. చెన్నూరు ప్రాంతం నుంచి అత్యధిక సంఖ్యలో ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులు ఎంపికై చెన్నూరుకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. చదువే యువత భవిష్యత్తుకు బలమైన పునాది అని, కష్టపడి చదివి ఉద్యోగం సాధించి కుటుంబానికి, ప్రాంతానికి గర్వకారణంగా నిలవాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ రంగంలోనూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. నైపుణ్యాభివృద్ధి, ప్రత్యేక శిక్షణ కార్యక్రమాల ద్వారా మరిన్ని ఉద్యోగ అవకాశాలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో సాధించుకున్న తెలంగాణలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. యువతను రాజకీయంగా రెచ్చగొట్టడం కాకుండా వారి భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన అవసరం ఉందన్నారు. నిరుద్యోగ యువత విదేశీ భాషలు నేర్చుకుని అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు పొందడాన్ని తప్పుబట్టడం సరికాదన్నారు. యువతకు కేసులు కావాలా.. ఉద్యోగాలు కావాలా అనే విషయాన్ని ఒక్కసారి ఆలోచించాలని ఎంపీ సూచించారు. కేటీఆర్ ఒక్కరే అమెరికా వెళ్లాలా? తెలంగాణ యువత విదేశాల్లో ఉద్యోగాలు చేయకూడదా? అని ప్రశ్నించారు. మంత్రి వివేక్ వెంకటస్వామి చొరవతో టామ్‌కామ్ ద్వారా తెలంగాణ నిరుద్యోగ యువతకు విదేశాల్లోనూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం అవకాశాలను కల్పిస్తుందని, వాటిని అందిపుచ్చుకుని జీవితాలను మార్చుకోవాల్సిన బాధ్యత యువతదేనని ఎంపీ వంశీకృష్ణ స్పష్టం చేశారు. ప్రతి యువకుడు, యువతి లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివి మంచి ఉద్యోగం సాధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధికారులు, కాకా ఫౌండేషన్ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, యువత, పోటీ పరీక్షల అభ్యర్థులు పాల్గొన్నారు.



## విశ్వ హిందూ పరిషత్ సారంగాపూర్ ప్రఖండ కమిటీ ఎన్నిక



**సారంగాపూర్, ఆగస్టు 19 ప్రజా జ్యోతి :** విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) సారంగాపూర్ ప్రఖండ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి మూర్తి ప్రభు, ఇందూర్ విభాగ్ ధర్మాచార్య సంపర్క్ ప్రముఖ్ పతికె రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు ముప్పిడి రవి, నగర కార్యదర్శి జెట్టి నరేందర్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. వీహెచ్‌పీ సారంగాపూర్ ప్రఖండ అధ్యక్షులుగా ఇర్గదిండ్ల సత్యం, ఉపాధ్యక్షులుగా దోడ భోజన్న, ప్రధాన కార్యదర్శిగా మండాజి అరుణ్ చారి ఎన్నికయ్యారు. భజరంగ్ దళ్ సంయోజక్ అధ్యక్షులుగా గాంధారి రవి తేజ చారి, సహ సంయోజక్‌గా ఉడుత నవీన్, కోశాధికారిగా సామల భూమేష్, కార్యదర్శిగా శ్రీ రామోజీ రాధాకృష్ణ, గోరక్షక్‌గా గుంజి సాయి కిరణ్, ధర్మ ప్రచార ప్రముఖ్‌గా బింగి రంజిత్, సత్సంగ్ ప్రముఖ్‌గా గుంటుకు నవీన్, సామాజిక సమరసత ప్రముఖ్‌గా పిల్లి గంగేశ్వర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కూనేరు భూమన్న, ఉప సర్పంచ్ అయిర కృష్ణారెడ్డి, వార్డు సభ్యుడు పిల్లి సంతోష్, సీనియర్ నాయకులు మునిమన్కల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నివారణపై ఉక్కు పాదం

- సింగల్ యూజ్ ప్లాస్టిక్ నివారణ
- పై గ్రామ ప్రజల తీర్మానం



**సోన్, ఆగస్టు 19(ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలోని న్యూ బొప్పారం గ్రామం లో బుధవారం రోజున గ్రామ పంచాయతీ కార్యాలయంలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ నివారణపై జరిగిన ఈ సమావేశంలో మన న్యూ బొప్పారం గ్రామములో "సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను రద్దు" చేయవలెనని తీర్మానిచడం జరిగింది. కావున తమరు ప్లాస్టిక్ వాడకుండా ఉండాలని తెలుపడం జరిగింది. "మనం అందరం కలిసి బొప్పారాన్ని ఆరోగ్య బొప్పారంగా మార్చుకుందాం ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేశెట్టి నరేష్, పంచాయతీ కార్యదర్శి అశోక్, వివిధ రకాల దుకాణ సముదాయ, హోటల్ వ్యాపారస్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన.. మాజీ మంత్రి అల్లోల్ల ఇంద్రకరణ్ రెడ్డి



**సోన్, ఆగస్టు 19(ప్రజా జ్యోతి) :** మండలంలోని న్యూ బో ప్పారం గ్రామానికి చెందిన పెద్దోళ్ల పెద్ద గంగారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. ఈ సందర్భంగా బుధవారం మాజీ మంత్రి అల్లోల్ల ఇంద్రకరణ్ రెడ్డి, బాధిత కుటుంబాన్ని పరామర్శించి ,తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లోల మురళీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకయ్ శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**జన్నారం,ఆగస్ట్19(ప్రజాజ్యోతి) :** జన్నారం మండల ఫోటో మరియు వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో బుధవారం 187వ ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల గౌరవ అధ్యక్షులు కస్తూరి ప్రభాకర్ ఫోటోగ్రఫి జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ మాటల్లో చెప్పలేని కథనే ఒక్క ఫోటో చెబుతుందని అన్నారు. ప్రభుత్వం ఫోటోగ్రాఫర్లకు వడ్డీ లేని రుణాలు ఇచ్చే ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పోతు వేణుగోపాల్, మండల అధ్యక్షులు దుమల్ల ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి ఉపరపు శేఖర్, ఉప అధ్యక్షులు గుగ్లవాత్ వసంత్, సభ్యులు పవన్ చారి,మహేష్, సురేష్ ,రాజేందర్, నరేష్, శేఖర్,వెంకటేష్, సాయితేజ, అనిల్, రవి, రాకేష్, లక్ష్మణ్ ఫోటో మరియు వీడియో గ్రాఫర్ పాల్గొన్నారు..



# కృష్ణా నదిలో దూకిన యువతికి ప్రాణదానం

గద్వాల,ఆగస్టు 19(ప్రజా జ్యోతి ప్రతినిధి):
జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం బీచుపల్లి వద్ద కృష్ణా నదిలో ఓ యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన కలకలం రేపింది.కుటుంబ సమస్యలతో మనస్తాపానికి గురైన యువతి కృష్ణా నదిలోకి దూకింది.విషయం తెలుసుకున్న స్థానిక గజ ఈతగాళ్లు వెంటనే నదిలోకి దిగి యువతి కోసం గాలింపు చేపట్టి,ఆమెను గుర్తించి సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు.సమాచారం అందుకున్న ఇటిక్యాల ఎస్సై రవి సంఘటనా



స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు.అనంతరం యువతిని కుటుంబ సభ్యులకు అప్పగించి,ఆమెకు ధైర్యం చెప్పారు.సకాలంలో స్పందించి యువతి ప్రాణాలను కాపాడిన గజ ఈతగాళ్లను,ఎస్సై రవిని స్థానికులు అభినందించారు.కుటుంబ సమస్యలు లేదా ఇతర ఇబ్బందులతో మనస్తాపానికి గురైన వారు ఆత్మహత్యకు పాల్పడకుండా కుటుంబ సభ్యులు,స్నేహితులు లేదా పోలీసులను సంప్రదించాలని పోలీసులు సూచించారు.

# మల్దకల్ జెడ్ పి హెచ్ ఎస్ విద్యార్థుల సమస్యపై తక్షణ విచారణ చేపట్టాలి

మల్దకల్ ఆగస్టు 19(ప్రజా జ్యోతి ప్రతినిధి):
మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్ లో చదువుతున్న కొంతమంది విద్యార్థులు పాఠశాలకు సక్రమంగా హాజరుకాకుండా చెడు వ్యసనాలకు,చెడు తిరుగుళ్లకు అలవాటు పడుతున్నారనే ఆరోపణలపై విద్యాశాఖ అధికారులు వెంటనే విచారణ చేపట్టాలని పీ డి ఎస్ యు మల్దకల్ మండల అధ్యక్షుడు ప్రభువరుణ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కొంతమంది విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలై తల్లిదండ్రుల మాటలను సైతం లెక్కచేయకుండా ఇష్టానుసారంగా



వ్యవహరిస్తున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోందన్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అధికారులు ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు.విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి విద్యార్థులు చెడు వ్యసనాలకు ఎలా గురవుతున్నారు,పాఠశాలకు ఎందుకు సక్రమంగా హాజరు కావడం లేదనే అంశాలను పరిశీలించాలని కోరారు.విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించడంతో పాటు తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేసి,వారి భవిష్యత్తును కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే చెడు వ్యసనాలను అరికట్టి,ఈ వ్యవహారంలో బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రభువరుణ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పీ డీ ఎస్ యు మల్దకల్ మండల కార్యదర్శి రాజు,నాని పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

## క్రైమ్ సీన్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ జానకి,

మహబూబ్‌నగర్, ఆగస్టు 19 ( ప్రజా జ్యోతి బ్యూరో ):
రాజాపూర్ మండలం రంగారెడ్డిగూడ గ్రామ సమీపంలోని ఎస్.పీ. పెట్రోల్ పంపు వద్ద ఎన్హెచ్ -44 రహదారి పక్కన సుమారు 35–40 ఏళ్ల వయస్సు గల గుర్తు తెలియని మహిళ మృతదేహం అనుమానాస్పద స్థితిలో లభ్యమైంది.
సమాచారం అందుకున్న మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ దరావత్ జానకి సంఘటనా స్థలానికి చేరుకుని క్రైమ్ సీన్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. మృతదేహం లభించిన పరిస్థితులు, సంఘటనా స్థలంలో ఉన్న ఆధారాలు, పరిసర ప్రాంతాలకు సంబంధించిన వివరాలను పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు చేపట్టాలని, మృతురాలి గుర్తింపును వీలైనంత త్వరగా నిర్ధారించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. సంఘటనా స్థలంలో లభించిన ఆధారాలను శాస్త్రీయ పద్ధతిలో సేకరించి, సాంకేతిక ఆధారాల సహాయంతో దర్యాప్తును వేగవంతం చేయాలని సూచించారు. మృతురాలిని





ఎవరైనా గుర్తించినా, ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు లేదా ఆమెకు సంబంధించిన ఏదైనా సమాచారం ఎవరికైనా తెలిసినా వెంటనే రాజాపూర్ పోలీసులను సంప్రదించాలని జిల్లా పోలీసులు కోరారు. సంప్రదించవలసిన నంబర్లు:
ఎస్సై, రాజాపూర్: 8712659347
రాజాపూర్ పోలీస్ స్టేషన్: 8712665216
సి ఐ, జడ్చర్ల రూరల్: 8712659315
సంఘటనా స్థల పరిశీలనలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, జడ్చర్ల రూరల్ సీఐ మహేష్, రాజాపూర్ ఎస్ఐ రాజశేఖర్‌తో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నంబావిలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

చిన్నంబావి, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)
ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని చిన్నంబావి మండల ఫొటో, వీడియో గ్రాఫర్స్ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు గోపి నాయుడు మాట్లాడుతూ.. సమాజంలో జరిగే విభిన్న సంఘటనలను, మధుర జ్ఞాపకాలను భవిష్యత్ తరాలకు పదిలంగా అందించే మహత్తర శక్తి ఫొటోగ్రఫీకి



ఉందన్నారు. ప్రతి సంఘటనను కళ్లకు కట్టినట్లు చూపించడంలో ఫొటోగ్రాఫర్ల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన ఫొటోగ్రాఫర్లు పాల్గొని ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.
ఫొటోగ్రాఫర్ల సంఘం ఉపాధ్యక్షుడు ఈశ్వర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి రాజు నాయుడు రఫీ పాల్గొన్నారు. సీనియర్ ఫొటోగ్రాఫర్ల సేవలను గుర్తుచేసుకున్నారు. సంఘం సలహాదారులు చంద్రశేఖర్ యాదవ్, పోతుగంటి విష్ణు, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసులు జారీ చేయాలి:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

## ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

గద్వాల,ఆగస్టు 19(ప్రజా జ్యోతి ప్రతినిధి):
ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా,పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో అందుకున్న ఓటర్లు నిర్ణీత తేదీ,సమయంలో హాజరై పౌరసత్వాన్ని నిర్ధారించే సంబంధిత ధ్రువపత్రాలను సమర్పించాలని సూచించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 రకాల ధ్రువపత్రాలను పరిగణనలోకి తీసుకోవాలని, ఇందులో ఆధార్,ఆహార భద్రత ఉంచుకుని పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ చేపట్టాలని,ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు సాధ్యమైనంతవరకు ఒకే పోలింగ్ స్టేషన్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో పీపీఓ,01.07.1987కు ముందు జారీ చేసిన ప్రభుత్వ,స్థానిక సంస్థలు,బ్యాంకులు,పోస్టాఫీసు,ఎల్ఐసీ,పీఎస్‌యూ ధ్రువపత్రం,జనన ధ్రువపత్రం, పాస్‌పోర్ట్,విద్యా ధ్రువపత్రం,శాశ్వత నివాస ధ్రువపత్రం,అటవీ









భాగంగా ఓటర్ల జాబితాలో మ్యాపింగ్ కాని ఓటర్లను గుర్తించి,వారికి నోటీసులు జారీ చేయాలని సూచించారు.బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎస్ఐఆర్ ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఓటర్ల మ్యాపింగ్, మ్యాపింగ్ కాని ఓటర్లు,వివరాల్లో వ్యత్యాసాలను గుర్తించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఫారాల పంపిణీ,సేకరణ ప్రక్రియ పూర్తయిన అనంతరం మ్యాపింగ్ కాని ఓటర్లు,వివరాల్లో వ్యత్యాసాలు ఉన్న ఓటర్లకు నోటీసులు జారీ చేయాలని తెలిపారు.నోటీసులు కార్డులు ఉండవని స్పష్టం చేశారు.జూలై 31 నుంచి సెప్టెంబర్ 28 వరకు క్లెయిమ్‌లు,అభ్యంతరాలను స్వీకరించి,సమర్పించిన ధ్రువపత్రాలను పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జిల్లాల్లో చేపడుతున్న చర్యలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించి రాష్ట్ర స్థాయికి పంపాలని సూచించారు.ఎస్ఐఆర్ ప్రక్రియను సులభంగా,సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇవ్వాలని కలెక్టర్లను ఆదేశించారు.ఓటర్లకు ఎస్ఐఆర్‌పై విస్తృతంగా అవగాహన కల్పించి,అవసరమైన ధ్రువపత్రాలతో నిర్ణీత సమయంలో హాజరయ్యేలా చూడాలని సూచించారు.ఓటర్ల సౌకర్యాన్ని దృష్టిలో సంబంధిత అధికారులతో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమావేశమై మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా,నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాలు,మున్సిపల్ పరిధిలో క్లస్టర్ వారీగా మ్యాపింగ్ కాని ఓటర్ల సంఖ్యను పరిగణనలోకి తీసుకుని,వారికి అనుకూలమైన ప్రదేశాలను ఎంపిక చేసి ధ్రువపత్రాల స్వీకరణకు తేదీ,సమయాలను ముందుగానే ఖరారు చేయాలని సూచించారు.ఆయా కేంద్రాల్లో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి ఓటర్లకు అవసరమైన సహాయం అందించాలని ఆదేశించారు.పౌరసత్వ నిర్ధారణకు సూచించిన ధ్రువపత్రాల్లో ప్రభుత్వ ఉద్యోగి/పెన్షనర్ గుర్తింపు కార్డు లేదా హక్కుల ధ్రువపత్రం, ఓబీసీ/ఎస్సీ/ఎస్టీ/ఇతర కుల ధ్రువపత్రం,జాతీయ పౌర పట్టిక,ప్రభుత్వం జారీ చేసిన భూమి లేదా ఇంటి కేటాయింపు ధ్రువపత్రాలు ఉన్నట్లు తెలిపారు.మ్యాపింగ్,నోటీసుల జారీ,క్లెయిమ్‌లు–అభ్యంతరాల పరిష్కారం తదితర ప్రతి దశను అధికారులు సమన్వయంతో పర్యవేక్షిస్తూ,నిర్ణీత కాలపరిమితిలో ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధు మోహన్, ఎన్నికల విభాగం అధికారి మంజుల,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీచుపల్లి ఆంజనేయ స్వామి ఆలయాన్ని ఆధ్యాత్మిక,పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

## ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా,సుందరంగా తీర్చిదిద్దాలి

గద్వాల ఆగస్టు 19(ప్రజా జ్యోతి ప్రతినిధి):
బీచుపల్లి పుణ్యక్షేత్రాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన వసతులు,పరిశుభ్రమైన వాతావరణం,భద్రత కల్పించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.బుధవారం ఎర్రవల్లి మండలంలోని బీచుపల్లి ఆంజనేయ స్వామి దేవస్థానాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఆలయ ప్రాంగణానికి చేరుకున్న కలెక్టర్‌కు అర్చకులు,అధికారులు పూర్ణకుంభం,మేళ తాళాలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆయన ఆంజనేయ స్వామిని



దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు,అధికారులు కలెక్టర్‌ను సన్మానించి ప్రసాదం అందజేసి వేద ఆశీర్వచనం చేశారు.అనంతరం ఆలయ కార్యనిర్వహ



ణాధికారి పురేందర్ బీచుపల్లి క్షేత్ర విశిష్టతను కలెక్టర్‌కు వివరించారు.అనంతరం ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించిన కలెక్టర్.భక్తులను ఆకట్టుకునేలా లైటింగ్,ఇతర అలంకరణలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఆలయ పరిసరాల్లో చెత్తాచెదారం,పందులు కనిపించడంపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసి,పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.భక్తుల భద్రత కోసం అవసరమైన సూచికలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.మినీ పార్క్,ఫౌంటెన్‌ను పరిశుభ్రంగా,ఆకర్షణీయంగా నిర్వహించాలని,పరిసరాల్లోని ఫంక్షన్ హాళ్లు,హోటళ్లను నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.నిజాం కొండను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలను పర్యాటక శాఖకు పంపించినట్లు తెలిపారు.నదీతీరంలో భక్తులు, పర్యాటకుల భద్రత కోసం సేవలందిస్తున్న గజ ఈతగాళ్లకు లైఫ్ జాకెట్లు,టార్చిలైట్లు, రక్షణ తాళ్లు,రెస్క్యూ బోట్ వంటి పరికరాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.
అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించేలా సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ పర్యటనలో తహసీల్దార్ నరేష్,ఈఓ పురేందర్,పంచాయతీ కార్యదర్శి అరుణతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఓటర్ల ముసాయిదా జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

మహబూబ్‌నగర్, ఆగస్టు 19 ( ప్రజా జ్యోతి బ్యూరో ):
75–జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రత్యేక సమగ్ర సవరణ–2026 కార్యక్రమంలో భాగంగా ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో రెవెన్యూ అదనపు కలెక్టర్, 75–జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి జె.ఎల్.బి. హరిప్రియ సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఈ ఆర్ ఓ జె.ఎల్.బి. హరిప్రియ మాట్లాడుతూ, 2026 ఆగస్టు 17న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించినట్లు తెలిపారు. జాబితాలో 'నో మ్యాపింగ్' 'డిస్క్రిపెన్సీస్' కేటగిరీల్లో ఉన్న



ఓటర్లకు నోటీసులు జారీ చేయనున్నట్లు వెల్లడించారు.
ఎస్ఐఆర్–2026 మార్గదర్శకాల ప్రకారం ముసాయిదా ఓటర్ల జాబితాపై ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు ఓటర్లు తమ క్లెయిమ్‌లు, అభ్యంతరాలను దాఖలు చేసుకోవచ్చని తెలిపారు.
అందిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలను ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు పరిశీలించి పరిష్కరించనున్నట్లు వివరించారు. ఓటర్లు ముసాయిదా ఓటర్ల జాబితాను తప్పనిసరిగా పరిశీలించి, తమ పేరు లేదా ఇతర వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే నిర్ణీత గడువులో క్లెయిమ్‌లు, అభ్యంతరాలను దాఖలు చేసుకోవాలని ఈ ఆర్ ఓ సూచించారు. ఎన్నికల ప్రక్రియలో పూర్తి పారదర్శకతను పాటిస్తూ ఎస్ఐ ఆర్–2026 కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్చర్ల, మిడ్జిల్, రాజాపూర్, బాలానగర్ మండలాల తహసీల్దార్లు/ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ సహాయ అధికారులు, జడ్చర్ల మున్సిపల్ కమిషనర్, జడ్చర్ల, నవాబ్‌పేట మండలాల డీటీలు, 75–జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల డీటీతో పాటు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలి, ఏవో

చిన్నంబావి, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి)
ఆరుతడి పంటల సాగుతో తక్కువ నీటితో మెరుగైన దిగుబడులు సాధించడంతోపాటు మంచి ఆదాయం పొందవచ్చని వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్, వ్యవసాయ విస్తరణ అధికారి మేఘన రైతులకు సూచించారు. చిన్నంబావి మండలంలోని అయ్యవారిపల్లి, చెల్లెపాడు, వెల్లటూరు గ్రామాల్లో రైతులకు ఆరుతడి పంటల సాగుపై క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జూరాల, భీమా నీటిని ఆరుతడి పంటలకు మాత్రమే వినియోగించనున్నట్లు అధికారులు తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు నీటి లభ్యతను దృష్టిలో



ఉంచుకుని తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు.మినుముల్లో వీబీఎన్–8 రకాన్ని సాగు చేస్తే 70 నుంచి 80 రోజుల్లో పంట చేతికి వస్తుందని, ఎకరాకు 7 నుంచి 9 క్వింటాళ్ల వరకు దిగుబడి పొందవచ్చని తెలిపారు. వేరుశనగలో కే–6, వశిష్ట రకాలను సాగు చేయాలని సూచించారు. ఈ రకాలు సుమారు 110 రోజుల్లో కోతకు వస్తాయని, ఎకరాకు 10 నుంచి 14 క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉందని వివరించారు.తక్కువ నీటితో దీర్ఘకాలికంగా ఆదాయం అందించే ఆయిల్‌పామ్ సాగుపై రైతులు ఆసక్తి చూపాలని కోరారు. ఆయిల్‌పామ్ తోటల ద్వారా 25 నుంచి 30 సంవత్సరాల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తూ రైతులకు రాయితీలు అందిస్తోందని పేర్కొన్నారు. అదేవిధంగా మిరప, టమాట, బెండకాయ తదితర కూరగాయల సాగును చేపట్టి రైతులు అదనపు ఆదాయం పొందాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్, వ్యవసాయ విస్తరణ అధికారి మేఘనతో పాటు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# వనపర్తిలో ఘనంగా ఫొటోగ్రఫీ డే వేడుకలు

- వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ
- ఫొటోగ్రాఫర్లంతా ఐక్యంగా ముందుకు సాగాలి

వనపర్తి, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి):
వనపర్తి జిల్లా పట్టణ ఫొటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో





ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పాలిటెక్నిక్ గ్రౌండ్‌లో ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి ఫొటోగ్రాఫర్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అసోసియేషన్ గౌరవ అధ్యక్షురాలు ముంత నిర్మల జెండాను ఆవిష్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు రాము సమక్షంలో గౌరవ సలహాదారులు రవి, స్వాతి శ్రీను, లక్ష్మి శ్రీను, జెబ్బర్, వెంకటేష్, శేఖర్, సుల్తాన్ తదితరులు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వల్లభ్‌నగర్‌లోని సరోజ్ సూద్ వృద్ధాశ్రమాన్ని సందర్శించి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు రాము మాట్లాడుతూ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫొటోగ్రాఫర్లందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఫొటోగ్రాఫర్లంతా ఐకమత్యంగా ఉండటం వల్ల ప్రభుత్వ సహకారంతో యూనియన్ భవన నిర్మాణానికి స్థలం సాధించగలిగామని పేర్కొన్నారు. త్వరలోనే రాష్ట్ర నాయకుల సమక్షంలో పెద్ద ఎత్తున సభ నిర్వహించి ఫొటోగ్రాఫర్ల భవనాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.
కార్యక్రమంలో క్యాషియర్లు బాలు, శ్రీను, ఉపాధ్యక్షుడు యాదగిరి, నిరంజన్, సహాయ కార్యదర్శులు ఈశ్వర్, నజీర్, కుటుంబ భరోసా ఇన్‌చార్జి సూరి, సోషల్ మీడియా ఇన్‌చార్జి శ్యామ్‌లాల్, ప్రధాన కార్యదర్శులు, అసోసియేషన్ సభ్యులు, పట్టణంలోని ఫొటోగ్రాఫర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫి దినోత్సవం

నారాయణపేట ప్రతినిధి ఆగస్టు 19 (ప్రజా జ్యోతి)
ప్రపంచ ఫొటోగ్రఫి దినోత్సవాన్ని బుధవారం నారాయణపేట పట్టణంలో ఫొటోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఫొటోగ్రాఫర్ పితామహుడు చార్లెస్ డాగూరే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తెలంగాణ రాష్ట్ర ఫొటో మరియు గ్రాఫర్ సంఘం ఆదేశానుసారం జండా ఆవిష్కరించడం జరిగింది, అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ యూనియన్ అధ్యక్షుడు రాజేష్ ఘాట్ మాట్లాడుతూ.. కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా నిలిపేది ఫొటో మాత్రమే అని అన్నారు. మధుర జ్ఞాపకాలను, ప్రకృతి అందాలను, సమాజంలోని మార్పులనను తన కెమెరాతో బంధించేది ఫొటో గ్రాఫర్లని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి, వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శ వినోద్, సీనియర్ ఫొటోగ్రాఫర్లు రాము సోలాపూర్, లిఖి రఘు బాబు, బస్వరాజ్, నాగరాజ్, మనోహర్, శివ శారీ, బండి నాగరాజ్, పుండన్, నందు, రాజు అరవింద్, మోహన్, భాను, స్టిల్ రాజు, స్థానిక ఫొటో & వీడియోగ్రాఫర్లు కలిసి ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.



# పరకాల నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలపాలి

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి






**పరకాల, ఆగస్టు 19, (ప్రజా జ్యోతి):** ఎస్ఐఆర్ ప్రక్రియలోని లోపాలను సరిచేసి పారదర్శక, ఖచ్చితమైన ఓటరు జాబితాను రూపొందించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఎల్ఏలు, క్లస్టర్ ఇన్‌చార్జీలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ అబ్జర్వర్ ఎమ్మెల్సీ శంకర్ నాయక్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ అయూబ్ తదితరులు పాల్గొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఇంటింటి వెరిఫికేషన్, ఓటర్ల వివరాల పరిశీలన, తప్పుల సవరణ, అనర్హుల పేర్ల తొలగింపు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కాంగ్రెస్ కార్యకర్తలు, బీఎల్ఏలు, క్లస్టర్ ఇన్‌చార్జీల సమిష్టి కృషితో పరకాల నియోజకవర్గం ఎస్ఐఆర్ ప్రక్రియలో రాష్ట్రస్థాయిలో గుర్తింపు సాధించిందని పేర్కొన్నారు. భవిష్యత్‌లోనూ బాధ్యతాయుతంగా పనిచేసి పరకాలను రాష్ట్రానికి ఆదర్శంగా నిలపాలని కోరారు

## పాలిటెక్నిక్ విద్యను శక్తిలో విలీనం చేసేనిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనేవెనుకకు తీసుకోవాలి

### వరంగల్ జిల్లా అధ్యక్షులు కొమ్ముక రవి




**నర్సంపేట ఆగస్టు 19 (ప్రజా జ్యోతి) :** పట్టణ కేంద్రంలో నుండి నిరసన వ్యక్తం చేయడం జరుగుతుంది శక్తి నుండి పాలిటెక్నిక్ విద్యను తొలగించి ఎస్బీ టెట్ లోనే కొనసాగించాలని ఈ సందర్భంగా పిడిఎస్యు వరంగల్ జిల్లా అధ్యక్షులు కొమ్ముకరవి మాట్లాడుతూ శక్తి( స్కిల్ హ్యూమన్ క్యాపిటల్ అండ్ నాలెడ్జ్ ట్రైనింగ్ ఇనవేటివ్)లో పాలిటెక్నిక్ ని ఏకపక్షంగా విలీనం చెయ్యడాన్ని పాలిటెక్నిక్ విద్యార్థులు ఉపాధ్యాయులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని పాలిటెక్నిక్ విద్యను ఎస్బి టెట్ లోనే కొనసాగించి ఉన్నత విద్యా మండలి కొనసాగించాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని శక్తిలో పాలిటెక్నిక్ విద్యను విలీనం చేస్తే వారి ఉన్నత విద్యా అవకాశాలపై ప్రభుత్వం ఎలాంటి స్పష్టత ఇవ్వలేదని అలానే పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్లో ఉన్న స్కిల్ యూనివర్సిటీలో పాలిటెక్నిక్ విద్యారంగాన్ని విలీనం చేయడం వల్ల విద్యార్థుల పైన అధిక ఫీజుల భారం పడే అవకాశం ఉందని కావున తక్షణమే ప్రభుత్వం పునరాలోచించి పాలిటెక్నిక్ విద్యను ఉన్నత విద్యా మండలి లోనే కొనసాగించాల్సిందిగా వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో విద్యార్థుల ఉద్యమం తీవ్ర రూపం దాల్చుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఆరోగ్య కార్యక్రమాల అమలు పక్కాగా ఉండాలి


### జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19, (ప్రజా జ్యోతి):** జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థంగా అమలు చేయడంతో పాటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ.అప్పయ్య సూచించారు. బుధవారం హసన్‌పర్తి మండలంలోని జయగిరి ఆయుష్ ఆరోగ్య మందిర్‌ను ఆయన సందర్శించి ఆరోగ్య కార్యక్రమాల అమలు, టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం నిర్మాణ దశలో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్ర భవనాన్ని గ్రామస్థులతో కలిసి పరిశీలించారు. అనంతసాగర్‌లోనూ టీజీ ఎంఐడీసీ ఏఈ రత్నాకర్, సర్పంచ్, గ్రామస్థులతో కలిసి నిర్మాణ పనులను పరిశీలించారు. అక్కడ అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శ్రీరాం భార్గవ్, అనంతసాగర్ సర్పంచ్ దయాకర్, వైద్యాధికారి డాక్టర్ మల్లేశ్, హెల్త్ సూపర్‌వైజర్ లచ్చు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్‌గా గడ్డం కోమల



**పరకాల, ఆగస్టు 19, (ప్రజా జ్యోతి):** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్‌గా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న పరకాల మండలం నాగారం గ్రామానికి చెందిన గడ్డం కోమలను బుధవారం పరకాల మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీవో రామకృష్ణ, ఏపీవో ఇందిరా సన్మానించారు. ఈ సందర్భంగా కోమలకు శుభాకాంక్షలు తెలిపారు. తోటి ఫీల్డ్ అసిస్టెంట్లు, మండల పరిషత్ అధికారులు, సిబ్బంది, వీవీజ్ రాంజీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# 187వ ప్రపంచ అంతర్జాతీయ ఛాయాచిత్ర దినోత్సవ వేడుకలు

### ఛాయాచిత్ర గ్రహీతలు లూయెస్ దాగుల్



**నర్సంపేట, ఆగస్టు 19, (ప్రజా జ్యోతి):** పట్టణంలో 19 ఆగస్టు 2026 బుధవారం రోజున మల్లంపల్లి రోడ్డు నర్సంపేట ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం కార్యాలయం లో డివిజన్ అధ్యక్షులు దుర్గేష్ గౌడ్ ఆధ్వర్యంలో 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఛాయాచిత్ర గ్రహ కులు లూయెస్ దాగుల్18 నవంబర్ 1787 సంవత్సరంలో జన్మించి 10 జులై 1851 లో స్వర్గస్తులు కాగా చిత్రపటానికి పూలమాల సమర్పించి పతకావిష్కరణ చేసి కేకు కట్ చేసి పురాతన ఛాయాచిత్ర గ్రహీతలకి ఘనంగా శాలువా మెమొరండలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ గట్ల అమరేందర్ అధ్యక్షులు గిరగాని దుర్గేష్ గౌడ్ మాట్లాడుతూ ఛాయాచిత్ర గ్రహ కులు లూయెస్ దాగుల్18 నవంబర్ 1787 సంవత్సరంలో జన్మించి 10 జులై 1851 లో స్వర్గస్తులు కాగా ఛాయాచిత్ర అనుభవాలు నర్సంపేట మండలం అన్ని గ్రామ తండాల నుండి 120 ఫోటోగ్రాఫర్లు ఉండగా బ్లాక్ అండ్ వైట్ నుండి కలర్ చిత్రాల వరకి ఆధునిక కాలం నుండి ప్రపంచ స్థాయిలో నైపుణ్యతలు వివరిస్తూ సభ్యత్వం లేనివారు యూనియన్ లో సభ్యత్వం పరిమిత కార్డు పొంది ఫోటోగ్రఫీ వృత్తి అందు రాష్ట్రంలో నిర్వహించిన పది రూపాయల కుటుంబ భరోసా అర్హత పొంది కుటుంబానికి ఆర్థిక న్యాయం చేసుకోవాలని ప్రతి కార్యక్రమం జీవనోపాధి వృత్తి యందు క్రమశిక్షణ నియమ నిబంధనలకు కట్టుబడి జీవనం కొనసాగిస్తూ ప్రయాణాలలో తగు జాగ్రత్తలతో వృత్తి ధర్మాన్ని కొనసాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్స్ కుసుమ కుమారస్వామి వెంకటేశ్వర్లు గట్ల అమరేందర్ తక్కల్లపల్లి సోమేశ్వర్ దొంతి సంతోష్ ఎస్ డి జావిద్ బండారి సురేష్ కుసుమ శంకర్ బేతి విశ్వ బందు అల్లంపల్లి నరేష్ బేతి కన్నయ్య తాటికొండ శివ సిరిమల్లె నరేందర్ బానోతు వెంకట్ ఆకుల రాజు గిన్నారపు అనిల్ లింగాల వేణుగోపాల్ రెడ్డి చిదుముల్లా అశోక్ పొన్నం రాకేష్ ఓదెల వెంకటేష్ మెదరమెట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ ఉప ప్రణాళిక నిధులు పక్కదారి మళ్లిస్తే కఠిన చర్యలు









### రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 19 (ప్రజా జ్యోతి) :** ఎస్సి, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులు పక్కదారి మల్లిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఎస్సి, ఎస్టీలకు సంబంధించిన భూ సమస్యలు, ఆర్ ఓ ఆర్, ఉద్యోగుల పదోన్నతులు, ఉప ప్రణాళిక నిధులు వినియోగం, సంక్షేమం, హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ పథకాల అమలు, ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద నమోదైన కేసుల పురోగతి తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తో కలిసి వివిధ శాఖల అధికారులతో కమిషన్ ఛైర్మన్, సభ్యులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ మంజూరైన నిధులను ఎస్సి, ఎస్టీ ఆవాసాలకు ఖర్చు చేయకపోతే ఆయా శాఖల అధికారులదే భాధ్యత ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, రక్షణలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, అభివృద్ధి కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీలపై జరిగే అఘాయిత్యాలకు సంబంధించిన కేసుల విషయంలో పోలీసులు, రెవెన్యూ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఛైర్మన్ సూచించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద నమోదైన కేసుల పురోగతిపై సమీక్షించారు.

కేసుల దర్యాప్తు, బాధితులకు న్యాయం, పరిహారం అందించడం వంటి అంశాల్లో ఎలాంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసులను నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని పోలీసు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

కేసుల పురోగతిని సమర్థవంతంగా పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పీతో పాటు సంబంధిత అధికారులను ఆయన అభినందించారు. గ్రామీణ ప్రజలకు ఎస్సీ, ఎస్టీల హక్కులు, చట్టపరమైన రక్షణలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అందుబాటులో ఉన్న ఫిర్యాదు పరిష్కార వ్యవస్థలపై అవగాహన కల్పించాలని అన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలకు తమ సమస్యలు చెప్పుకునేందుకు వచ్చే ఎస్సీ, ఎస్టీ ప్రజల పట్ల అధికారులు మానవీయ కోణంతో, గౌరవప్రదంగా వ్యవహరించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ బాధితులకు కమిషన్ సూచించిన విధంగా ఇళ్ళు కేటాయింపుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి నెలా క్రమం తప్పక పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తామని తెలిపారు.

ఎస్పి సంకీర్త్ మాట్లాడుతూ అత్యాచార తదితర సంఘటనలపై తక్షణమే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. కమిషన్ నుండి 6 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో మూడు కేసులు విచారణలో ఉన్నట్లు తెలిపారు. అనంతరం ఛైర్మన్ కు సభ్యులకు జ్ఞాపిక అందచేశారు.

ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు కుసురం నీలాదేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మి నారాయణ, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అదనపు ఎస్పీ నరేష్ కుమార్, డీఆర్వో వసంత కుమారి, ఎస్సి అభివృద్ధి అధికారి సుకీర్తి జై భీం, ఆర్డీఓలు హరికృష్ణ, రవీందర్, కాటారం, భూపాలపల్లి డీఎస్పీలు సూర్య నారాయణ, సంపత్ రావు, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపిడివోలు వివిధ శాఖల జిల్లా అధికారులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్మ సంఘం పటిష్టం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

- తెలంగాణ కమ్మ సంఘాల సమైఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణ ప్రసాద్
- మంగపేట మండల నూతన అధ్యక్షుడిగా తోట రమేష్





**మంగపేట, ఆగస్టు 19(ప్రజాజ్యోతి) :** కమ్మ సంఘం మరింత పటిష్టం కోసం ప్రతీ ఒక్క కృషి చేయాలని, సంఘం అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ భాధ్యతగా పని చేయాలని తెలంగాణ కమ్మ సంఘాల సమైఖ్య ప్రధాన కార్యదర్శి, కమ్మ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు గంగవరపు శ్రీ రామకృష్ణ ప్రసాద్ అన్నారు. బుధవారం మంగపేట మండలం మల్లూరు శ్రీ హేమాచల క్షేత్రంలో కాకతీయ కమ్మ సేవా సంఘం మంగపేట మండల సమావేశం కమ్మ సేవా సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు సూరపనేని నాగేశ్వర రావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన గంగవరపు శ్రీ రామకృష్ణ ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన కమిటీ సంఘం సభ్యులందరినీ కలుపుకుని సంఘం పటిష్టతకు, సమాజ సేవకు తమ వంతు కృషి చేయాలని, సభ్యులు కూడా సంఘానికి సహకరించాలని అన్నారు. అనంతరం కాకతీయ కమ్మ సేవా సంఘం మంగపేట మండల కమిటీని సభ్యుల ఏకాభిప్రాయంతో ఎన్నుకున్నారు. కాకతీయ కమ్మ సేవా సంఘం మంగపేట మండల అధ్యక్షుడిగా తోట రమేష్, ప్రధాన కార్యదర్శిగా గంగినేని శేషగిరి , కోశాధికారిగా న్రర శివ ప్రసాద్, ఉపాధ్యక్షులుగా కొల్లి పూర్ణ చందర్ రావు, బచ్చులకూరి ప్రసాద్, సహాయ కార్యదర్శులుగా ముత్తినేని నరశింహారావు, ఉప్పలపాటి సత్యనారాయణ, వైట్ల విశ్వనాథం, ప్రచార కార్యదర్శిగా కొడాలి విశ్వనాద్, గౌరవ సలహాదారులుగా పచ్చ శేషగిరిరావు, వల్లెపల్లి శివప్రసాద్, జాగర్లమూడి నాగేశ్వర రావు, సోమేపల్లి రామకోటేశ్వర రావు , ఆచంట వెంకట శ్రీనివాసరావు తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కమ్మ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త గోపాల్ రావు, జిల్లా నాయకులు నల్లూరి పద్మారావు, ఆచంట ప్రసాద్, సూర్యదేవర కిషోర్ కుమార్, తాతిని అనిత, దూళిపాల విజయ్, ఉప్పలపాటి ప్రభాకర్, గూడవల్లి శ్రీహరి తదితరులతో పాటు మండల వ్యాప్తంగా ఉన్న కమ్మ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# అగ్ని ప్రమాద బాధిత క్రీడాకారునికి సహాయం అందించిన తోటి క్రీడాకారులు



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 19 :** గణపురం మండలం కేంద్రానికి చెందినబాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు బానాల రవి ఇల్లు షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదానికి గురై ఇంట్లో వస్తువులు పూర్తిగా దగ్ధం అయినందున బాల్ బ్యాడ్మింటన్ జిల్లా అధ్యక్షుడు గూట్ల తిరుపతి 25 కిలోల బియ్యం బ్యాగ్ ను అందించి ఏళ్ల వేళలా అండగా ఉంటామని వారికి మనోధైర్యాన్ని కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక క్రీడాకారులు,మడిశెట్టి రవి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు



**పరకాల, ఆగస్టు 19, (ప్రజాజ్యోతి) :** ప్రపంచ ఫోటోగ్రఫీ డే సందర్భంగా పరకాల పట్టణంలో ఫోటోగ్రాఫర్స్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జెండా ఎగురవేసి కేక్ కట్ చేసి, ఫోటోగ్రాఫర్ మిత్రులకు స్వీట్లు పంపిణీ చేశారు.

కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు మయూరి రవీందర్‌రెడ్డి, ఆకుల శ్రీధర్, ఆర్గనైజర్ కోడెపాక భాస్కర్, పరకాల అధ్యక్షులు వేముల సుధాకర్, కనుకుంట్ల కృష్ణ, బండారి ప్రసాద్, కార్యదర్శులు, సభ్యులు, ఫోటోగ్రాఫర్ మిత్రులు పాల్గొన్నారు.

## నాగుర్ల గృహనిర్బంధం

- పెద్ది విగ్రహం తొలగింపుపై ఉద్రిక్తత
- నేడు నర్సంపేట బంద్..



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19, (ప్రజా జ్యోతి):** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహం తొలగింపుపై ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉద్రిక్తత నెలకొంది. విగ్రహం తొలగింపును నిరసిస్తూ బీఆర్ఎస్ బుధవారం నర్సంపేట బంద్‌కు పిలుపునిచ్చింది. బంద్ నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. పలువురు బీఆర్ఎస్ నాయకులను గృహనిర్బంధం చేయగా, తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లును సుబేదారి ఎస్ఐ సతీష్ ఆధ్వర్యంలో పోలీసులు గృహనిర్బంధం చేశారు. విగ్రహం తొలగింపుపై ప్రభుత్వం, అధికారులు స్పష్టత ఇవ్వాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. నర్సంపేటలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీగా మోహరించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన కొనసాగిస్తామని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.

## చల్లా హౌస్ అరెస్ట్..

- రేవంత్ రెడ్డికి భయమెందుకు?
- నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు
- చల్లా ధర్మారెడ్డి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19, (ప్రజా జ్యోతి):** నర్సంపేట బంద్ నేపథ్యంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజల పక్షాన ప్రశ్నిస్తే నిర్బంధం, ప్రభుత్వాన్ని నిలదీస్తే హౌస్ అరెస్ట్ చేయడమేనా ప్రజా పాలన అని ప్రశ్నించారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహం తొలగింపును నిరసిస్తూ నర్సంపేట ప్రజలు బంద్ పాటిస్తుంటే, ఉద్యమానికి మద్దతు తెలిపే నాయకులను అడ్డుకోవడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమన్నారు. విగ్రహం తొలగిస్తే చరిత్ర చెరిగిపోదని, నాయకులను నిర్బంధిస్తే ప్రజల గొంతు మూగబోదని అన్నారు.

పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించాలని, అక్రమ నిర్బంధాలను వెంటనే నిలిపివేయాలని చల్లా ధర్మారెడ్డి డిమాండ్ చేశారు.

## నేడు ఎమ్మార్పీఎస్ మండల బాడీ ఎన్నిక

- ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జ్ మడిపల్లి శ్యామ్
- ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 19 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో నేడు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల అధ్యక్షుల ఎన్నిక నిర్వహించడం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్చార్జి మడిపల్లి శ్యామ్ మాదిగ హాజరు కానున్నారని మండలంలోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ముఖ్య కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని రాబోవు రోజుల్లో సామాజిక అసమానతలపై నూతన నిర్మాణంలో భాగంగా ఈ ఎన్నిక నిర్వహించడం జరుగుతుందనీ అధిక సంఖ్యలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి శ్రేణులు సకాలంలో హాజరుకావాలని బెల్లంపల్లి సురేష్ మాదిగ పేర్కొన్నారు.

## జర్నలిస్టు కుటుంబానికి గాదరి చేయూత.. డయాలసిస్ కోసం రూ.20 వేల సాయం

తుంగతుర్తి, ఆగస్టు 19,(ప్రజా జ్యోతి):
మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన సాక్షి దినపత్రిక మండల విలేకరి వర్దేల్లి వీరమల్లు కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిశోర్ కుమార్



బుధవారం వీరమల్లు ను పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. డయాలసిస్ చికిత్స కోసం రూ.20 వేల ఆర్థికసాయం అందజేసి, వీరమల్లు కుటుంబానికి అండగా నిలిచారు. ఆరోగ్య పరిస్థితి మెరుగుపడే వరకు అవసరమైన సహకారం అందిస్తామని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేడుదుల రమేష్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎస్ ఏ రజాక్,గుండగాని రాములు గౌడ్, మట్టపల్లి శ్రీశైలం యాదవ్, ఉప సర్పంచ్ నాగరాజు, శ్రీరామ్ రెడ్డి, గోపగాని శ్రీను, వార్డు సభ్యులు సభ్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గుడిపల్లి రైతు వేదికలో ఎల్నినో ప్రభావంపై రైతులకు అవగాహన సదస్సు

దేవరకొండ, గుడిపల్లి, ఆగస్టు 19, ( ప్రజా జ్యోతి ):
ఎలినో ప్రభావం వల్ల ఎదురవుతున్న వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని, రైతులు సాంప్రదాయ ఆరుతడి పంటలకు ప్రత్యామ్నాయంగా చిరుధాన్యాలను పండించాలని గుడిపల్లి సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం గుడిపల్లి రైతు వేదిక నందు ఎలినో ప్రభావం – ప్రత్యామ్నాయ పంటల పెసలు, కంది, సద్దలు, జొన్న సాగుపై రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం ముందు నుంచే హెచ్చరిస్తున్న ఎలినో ప్రభావం ప్రస్తుతం ఏ విధంగా ఉందో మనమంతా చూస్తున్నామని పేర్కొన్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో రైతులు ఎక్కువ పెట్టుబడితో కూడిన ఆరుతడి పంటల వైపు వెళ్లకుండా, తక్కువ నీటితో పండే



చిరుధాన్యాలను సాగు చేయాలన్నారు. దీనివల్ల రైతులకు పెట్టుబడి భారం తగ్గడమే కాకుండా, పంట నష్టపోయి అప్పుల ఊబిలో చిక్కుకోకుండా ఉంటారని, ఈ ఉద్దేశంతోనే ప్రభుత్వం ఆదేశాల మేరకు రైతు వేదికలో ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ రాజు, పీఏసీఎస్ సీఈవో ప్రభాకర్, ఏఈవో దుబేర మరియు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని అవగాహన సదస్సును విజయవంతం చేశారు.

## ఎస్సారెస్పీ లస్కర్ ఉద్యోగుల మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### మండల అధ్యక్షుడిగా గుండ గాని మహేష్ ఎన్నిక

తుంగతుర్తి, ఆగస్టు 19,(ప్రజాజ్యోతి):
ఎస్సారెస్పీ కాలువల ఔట్సోర్సింగ్ లస్కర్ ఉద్యోగుల సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల



కమిటీ అధ్యక్షుడిగా గుండగాని మహేష్, ఉపాధ్యక్షుడిగా కండే విక్రమ్, ప్రధాన కార్యదర్శిగా గుడిపాటి దశరథ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, లస్కర్ ఉద్యోగుల హక్కులు, సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను పలువురు ఉద్యోగులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థినీ లు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా వైద్య అధికారి వెంకటరమణ

### సీజనల్ వ్యాధుల నివారణకు పరిశుభ్రతే కీలకం

తుంగతుర్తి, ఆగస్టు 19,(ప్రజా జ్యోతి):
వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోనీ ఆరోగ్యం కాపాడుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెండం వెంకట రమణ సూచించారు. మండల కేంద్రంలోని తెలంగాణ



సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల/కళాశాల లో బుధవారం వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై విద్యార్థిని లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎంహెచ్వో మాట్లాడుతూ..ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమల వృద్ధిని అరికట్టాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. కలుషిత నీరు, ఆహారం వల్ల టైఫాయిడ్, విరేచనాలు, కలరా, కామెర్లు వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. నీటిని కాచి వడబోసి తాగడంతో పాటు వేడి ఆహారం తీసుకోవాలని విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి నాగరాజు, వైద్యాధికారి డాక్టర్ లింగమూర్తి, సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చు నాయక్, పి హెచ్ ఎన్ ఓ మాణిక్యమ్మ, ప్రిన్సిపాల్ సంధ్యారాణి, వైస్ ప్రిన్సిపాల్ ఆశాజ్యోతి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ అబ్జలున్నిసా బేగం, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపల్ హత్య కేసును ఛేదించిన పోలీసులు

**ఇద్దరు పదో తరగతి విద్యార్థులే నిందితులు**

**కక్ష.. జల్సాల కోసం దోపిడీ పథకం**

**రూ.1.54 లక్షల నగదు, కత్తి, ఐఫోన్ స్వాధీనం**

కొండమల్లేపల్లి, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి):
నల్లగొండ జిల్లాలో సంచలనం సృష్టించిన నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపల్ కల్లు రూపారెడ్డి హత్య కేసు మిస్టరీని జిల్లా పోలీసులు ఛేదించారు. పాఠాలు చెప్పిన గురువుపైనే కక్ష పెంచుకుని, ఆమె వద్ద ఉన్న నగదును దోచుకునేందుకు పథకం రచించి హత్యకు పాల్పడినట్లు ఇద్దరు పదో తరగతి విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హత్యకు ముందు మృతురాలు చివరిసారిగా పలికిన 'బాబు' అనే మాట కేసు






దర్యాప్తును కీలక మలుపు తిప్పింది. హత్య కేసును సవాలుగా తీసుకున్న జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ దేవరకొండ డీఎస్పీ ఆధ్వర్యంలో ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సుమారు 40 మంది అధికారులు, సిబ్బంది రంగంలోకి దిగి 80 మందికి పైగా అనుమానితులను విచారించారు. హత్య జరిగిన ప్రాంతానికి 30 కిలోమీటర్ల పరిధిలోని 70 సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలించారు. ఫోరెన్సిక్ ఆధారాలు, వేలిముద్రలు, డాగ్ స్క్వాడ్, సాంకేతిక సమాచారం ఆధారంగా దర్యాప్తు చేపట్టారు.

**విద్యార్థులపైకి మళ్లిన దర్యాప్తు:**

హత్య జరగడానికి ముందు రూపారెడ్డి తన చిన్నమ్మతో ఫోన్‌లో మాట్లాడుతుండగా చివరిసారిగా 'బాబు' అని పలికారు. అనంతరం ఫోన్ స్విచ్ ఆఫ్ కావడంతో ఈ మాట ఎవరిని ఉద్దేశించి అన్నారనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. రూపారెడ్డి పాఠశాల విద్యార్థులను సాధారణంగా 'బాబు' అని పిలుస్తారని గుర్తించిన పోలీసులు విద్యార్థులపై దృష్టి సారించారు. పాఠశాల తిరిగి ప్రారంభమైన తర్వాత విద్యార్థుల కదలికలను పరిశీలించారు. రెండు రోజులుగా పాఠశాలకు హాజరుకాని కొందరు విద్యార్థులపై నిఘా పెట్టారు. సీసీ కెమెరా దృశ్యాలు, ఇతర సాంకేతిక ఆధారాలతో ఇద్దరు విద్యార్థులపై అనుమానం బలపడింది. బుధవారం ఉదయం బైక్‌పై వెళ్తున్న ఇద్దరు విద్యార్థులను దొనియాల క్రాస్ రోడ్డు వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తనిఖీ చేయగా వారి వద్ద రూ.1.54 లక్షల నగదు లభించింది. నగదులోని మూడు రూ.500 నోట్లపై రక్తపు మరకలు ఉన్నట్లు గుర్తించారు. దీంతో హత్య కేసు గుట్టు రట్టయింది.

**కక్షతో పాటు డబ్బుపై ఆశ:**

ఇద్దరు విద్యార్థులు నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్‌లో పదో తరగతి చదువుతూ హాస్టల్‌లో ఒకే గదిలో ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. గతంలో డబ్బుతో ప్రిన్సిపల్‌కు దొరికిపోవడంతో తల్లిదండ్రుల సమక్షంలో మందలించారని, దీనిపై ఆమెపై కక్ష పెంచుకున్నట్లు విచారణలో వెల్లడైంది. ప్రిన్సిపల్ వద్ద పెద్ద మొత్తంలో నగదు ఉంటుందని భావించిన ఇద్దరూ దోపిడీకి పథకం రచించినట్లు పోలీసులు తెలిపారు. నేరానికి పాల్పడిన తర్వాత ఆధారాలు దొరకకుండా ఎలా ఉండాలనే అంశాలపై సోషల్ మీడియా, యూట్యూబ్‌లో అన్వేషించినట్లు విచారణలో వెల్లడైంది.

**వారం రోజుల రెక్కీ:**

హత్య జరిగిన రోజు ఎరుపు రంగు హుడీ టీషర్ట్, ప్యాంట్ ధరించి, కత్తి, గ్లౌజులు, మాస్కులు సమకూర్చుకున్నట్లు పేర్కొన్నారు. రూపారెడ్డి ఇంటి వద్ద ఒకరు బయట నిఘా ఉంచగా, మరొకరు వెనుక భాగం నుంచి ఇంట్లోకి ప్రవేశించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. వంటగది ద్వారా ఇంట్లోకి వెళ్లి రూపారెడ్డిపై కత్తితో దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం బెడ్‌రూమ్‌లో ఉన్న నగదును తీసుకుని వెనుక గోడ దూకి పరారయ్యారని పేర్కొన్నారు. కత్తి, గ్లౌజులు, మాస్క్ తదితర వస్తువులను చెట్ల పొదల్లో పడేసి, కొంత దూరం వెళ్లిన తర్వాత బట్టలు మార్చుకున్నట్లు తెలిపారు.

**రూ.1.54 లక్షలు స్వాధీనం..:**

నిందితుల నుంచి రూ.1.54 లక్షల నగదు, మృతురాలి ఐఫోన్, హత్యకు ఉపయోగించిన కత్తి, రెండు సెల్‌ఫోన్లు, గ్లౌజులు, మాస్కులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఛేదించడంలో కృషి చేసిన దేవరకొండ డీఎస్పీ ఎం.వి. శ్రీనివాస రావు, మల్లెపల్లి సీఐ ఎ. నవీన్ కుమార్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ ఎం. జితేందర్ రెడ్డి, మల్లెపల్లి ఎస్ఐ ఎ. రమేష్‌తో పాటు ప్రత్యేక బృందాల్లో పనిచేసిన అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించి రివార్డులు ప్రకటించారు. నేరస్తులు ఎంత తెలివిగా వ్యవహరించినా, శాస్త్రీయ ఆధారాలు, సాంకేతిక పరిజ్ఞానం, సమన్వయంతో కూడిన దర్యాప్తు ద్వారా నేరాలను ఛేదించవచ్చని ఎస్పీ శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు.

## గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ

నాంపల్లి, ఆగస్టు,19(ప్రజా జ్యోతి ):
మండలంలోని తుమ్మలపల్లి గ్రామ ప్రజల సౌకర్యార్థం నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఇది కేంద్రంగా నిలుస్తుందని వారు తెలిపారు. భవన నిర్మాణ పనులను నాణ్యతతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో



బుధవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ భవనం నిర్మాణంతో ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత అందుబాటులోకి వస్తాయని, గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు గ్రామ సర్పంచ్ అకిటి ప్రమీల, సర్పంచులు రూపా విష్ణువర్ధన్ రెడ్డి, కలకొండ దుర్గయ్య, యేసు, ఉప సర్పంచులు వెల్గపురి సుభద్ర, పానగంటి నిర్మల వెంకటయ్య, శ్రీను, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా బీజేపీ ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా ఉబ్బపల్లి నాగరాజు నియామకం

మిర్యాలగూడ, ఆగస్టు 19,( ప్రజాజ్యోతి ):
భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శిగామిర్యాలగూడ పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన ఉబ్బపల్లి నాగరాజు నియమితులయ్యారు. నాగరాజు బాల్యం నుంచే సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ కార్యక్రమాల్లో చురుకైన భాగస్వామ్యంతో ముందుకు సాగారు. స్వయంసేవాకార్యక్రమాల ద్వారా ప్రజలతో మమేకమై, యువతను పార్టీ సిద్ధాంతాల వైపు ఆకర్షించడంలో తనవంతు పాత్ర పోషించారు. అనంతరం బీజేవైఎంలో వివిధ బాధ్యతలు చేపట్టి యువత సమస్యలపై, పార్టీ కార్యక్రమాల విస్తరణపై పనిచేశారు.



అదేవిధంగా బీజేపీ ఎస్సీ మోర్చాలో కూడా వివిధ పదవుల్లో పనిచేస్తూ, ఎస్సీ వర్గాల సంక్షేమం,వారిహక్కులు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కృషి చేశారు. పార్టీకి అంకితభావంతో పనిచేస్తూ, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించిన నేపథ్యంలో ప్రస్తుతం నల్గొండ జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శిగానియమితులయ్యారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నూకల నరసింహారెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతి కిరణ్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకురి నరసింహ, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బాకీ నరసింహ,మిర్యాలగూడ అసెంబ్లీ ఇన్‌చార్జ్ సాధినేని శ్రీనివాసరావు , మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరికీహృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.నాగరాజు నియామకం పట్ల మిర్యాలగూడ పట్టణానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. గాంధీనగర్ నుంచి పార్టీ కార్యక్రమా ల్లో చురుకుగా పనిచేసి జిల్లా స్థాయి బాధ్యతల ను అందుకోవడం మిర్యాలగూడ పట్టణ బీజేపీ శ్రేణులకు గర్వకారణమని పలువురు పేర్కొన్నారు.

## తుంగతుర్తి సర్కిల్‌లో పోలీస్ సంఘం ఎన్నికల సందడి.. బరిలో ముగ్గురు

తుంగతుర్తి ఆగస్టు 19,(ప్రజా జ్యోతి):
తుంగతుర్తి సర్కిల్ పోలీస్ స్టేషన్ లో జిల్లా పోలీసు అధికారుల సంఘం ఎన్నికల సందడి మొదలైంది. బుధవారం జరిగిన ఎన్నికల్లో పోలీస్ సంఘం సభ్యులుగా



అశోక్, వెంకన్న, ప్రవీణ్ సభ్యులుగా పోటీ చేస్తున్నట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సీఐ ఉపేందర్ రావు తెలిపారు.సర్కిల్ లో యూనిటీగా తీసుకొని ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ మేరకు సర్కిల్ పరిధిలోని తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్ పోలీస్ స్టేషన్లకు చెందిన సుమారు 50 మంది కానిస్టేబుళ్లు హెడ్ కానిస్టేబుళ్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## గడువులోగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పూర్తి చేయాలి

**తొండ లో నిర్మాణ పనులు పరిశీలించిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్**

తుంగతుర్తి (తిరుమలగిరి), ఆగస్టు 19,(ప్రజా జ్యోతి):
తిరుమలగిరి మండల పరిధిలోని తొండ గ్రామంలో సుమారు రూ.200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను తుంగతుర్తి ఎమ్మెల్యే






మందుల సామేలు బుధవారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ వేగవంతంగా నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అన్ని వసతులు అందుబాటులో ఉండేలా పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు. 18 నెలల్లోగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును నిర్ణీత గడువులో పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే మందుల సామేలు సూచించారు.

## లస్కర్ కమిటీ అధ్యక్షుడిగా మందుల వెంకన్న

### కార్యదర్శిగా బండగొర్ల లింగస్వామి.. ఏకగ్రీవంగా ఎన్నిక

నాగారం ఆగస్టు 19 ప్రజా జ్యోతి:
నాగారం మండల లస్కర్ ( నీటి పారుదల /సాగునీటి శాఖలో కాలువలు,



చెరువులు, నీటి పారుదర వ్యవస్థలను పర్యవేక్షిస్తూ, నిర్వహణ పనులు చేసే క్షేత్రస్థాయి సిబ్బంది ) కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.కమిటీ అధ్యక్షుడిగా మందుల వెంకన్న, కార్యదర్శిగా బండగొర్ల లింగస్వామి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులకు సభ్యులు అభినందనలు తెలిపారు.లస్కర్‌ల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధనకు కృషి చేస్తామని నూతన కార్యవర్గం తెలిపింది.కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, అశోక్, శ్రీశైలం, రాజు, శ్రీను, భరత్, లింగస్వామి, మనోజ్, నరసయ్య, పాల్గొన్నారు.

## పట్టణంలో కుక్కల బెడదను నివారించాలి : కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్

భువనగిరి ఆగస్ట్ 19(ప్రజాజ్యోతి):



భువనగిరి పట్టణంలో కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడాలని మునిసిపల్,కమిషనరుకి 22,34,వ వార్డుల కౌన్సిలర్లు మరియు కో అప్షన్ సభ్యులు కలిసి వినతిపత్రం అందిం చడం జరిగింది.కుక్కల వల్ల చిన్నపిల్లలు,వృద్ధులు భయపడుతూ తిరగాల్సిన పరిస్థితి ఉందని, కావున వెంటనే చర్యలు చేపట్టి కుక్కల బెడద నుండి ప్రజలకు రక్షణ,కల్పించాలని అలాగే గతంలో కుక్కలను పట్టిన కాంట్రాక్టరు ఏబీసీ వ్యాక్సి నేషన్ సరిగ్గా చేయ లేదని నిబంధనల ప్రకారం సదరు కాట్రాక్టరు పై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జాలిగం విఘ్నేష్, సరగడ రాజ్యలక్ష్మి అమర్, కో అప్షన్ సభ్యులు సుజయత్ అలీ కౌసర్ పాల్గొన్నారు.

### ఇందల్వాయి క్లస్టర్ రైతులకు విత్తనాల వివరాలు

## ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి: ఏఈఓ శ్రీకాంత్

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) ఆగస్టు. 19** ఇందల్వాయి: ప్రభుత్వం ప్రకటించిన బోనస్‌కు అర్హత కలిగిన ఏడు సన్న రకాల వడ్లను సాగు చేస్తున్న ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి క్లస్టర్ పరిధి రైతులు తమ విత్తనాల



కొనుగోలు వివరాలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని ఏఈఓ శ్రీకాంత్ సూచించారు. ఈ సందర్భంగా ఏఈఓ శ్రీకాంత్ మాట్లాడుతూ.. బోనస్‌కు అర్హత పొందేందుకు రైతులు తాము విత్తనాలు కొనుగోలు చేసిన షాపుకు వెళ్లి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇందుకోసం రైతులు ఆధార్ కార్డు, పట్టా పాస్‌బుక్, విత్తనాలు కొనుగోలు చేసిన బిల్లు/చిట్టి తప్పనిసరిగా వెంట తీసుకెళ్లాలని సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణంలోనే రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలని, ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న రైతులకే ప్రభుత్వం ప్రకటించిన బోనస్ డబ్బులు అందే అవకాశం ఉంటుందని ఏఈఓ శ్రీకాంత్ తెలిపారు. ఇందల్వాయి క్లస్టర్ పరిధిలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అవసరమైన పత్రాలతో సంబంధిత విత్తన దుకాణాలను సంప్రదించి తమ వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం 2026లో బోనస్‌కు అర్హమైన ఏడు సన్న వరి రకాలుగా బీపీటీ-5204, ఆర్ఎన్ఆర్-15048, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, కేఎన్ఎం-1638, డబ్ల్యూజీఎల్-44, కేఎన్ఎం-7715 రకాలను గుర్తించినట్లు తాజా సమాచారం పేర్కొంటోంది.

## దివ్యాంగ విద్యార్థులకు విజ్ఞాన యాత్ర



**ఇందల్వాయి:** ఇందల్వాయి, సిరికొండ, ధర్పల్లి తదితర మండలాలకు చెందిన దివ్యాంగ విద్యార్థుల కోసం సిడబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో విజ్ఞాన యాత్ర నిర్వహించారు. విద్యార్థులను జూలాజికల్ పార్క్‌కు తీసుకెళ్లి వారికి పరిచయం లేని అనేక విషయాలను ప్రత్యక్షంగా చూపించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల్లో విజ్ఞానం, పరిజ్ఞానం పెంపొందించడంతో పాటు ప్రపంచంలోని వివిధ అంశాలను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం కల్పించడమే ఈ విజ్ఞాన యాత్ర ముఖ్య ఉద్దేశమని తెలిపారు. జంతువులు, పక్షులు, ప్రకృతి తదితర అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా విద్యార్థుల్లో ఆసక్తి, ఆలోచనా శక్తి పెంపొందుతుందని పేర్కొన్నారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కూడా యాత్రలో పాల్గొని వారికి అవసరమైన సహాయాన్ని అందించారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా వివిధ అంశాలను వివరించారు. ఇలాంటి విజ్ఞాన యాత్రలు దివ్యాంగ విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు వారి భవిష్యత్తు అభివృద్ధికి దోహదపడతాయని తల్లిదండ్రులు తెలిపారు. దివ్యాంగ విద్యార్థులకు విద్యతో పాటు సామాజిక, ప్రాపంచిక పరిజ్ఞానం అందించేందుకు చేపట్టిన ఈ ప్రయత్నం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. తమ పిల్లలు సమాజంలో మరింత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని తల్లిదండ్రులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ సార్ శ్రీనివాస్ పడకంటి విద్యాశాఖ అధికారి కలెక్టర్ ఐ ఆర్ పి డి సాగర్. ధర్పల్లి ఐఆర్పి సిరికొండ ఐఆర్పి షేక్ రియాజ్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.


## దివ్యాంగ విద్యార్థులకు విజ్ఞాన యాత్ర

**ఇందల్వాయి:** ఇందల్వాయి, సిరికొండ, ధర్పల్లి తదితర మండలాలకు చెందిన దివ్యాంగ విద్యార్థుల కోసం సిడబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో విజ్ఞాన యాత్ర నిర్వహించారు. విద్యార్థులను జూలాజికల్ పార్క్‌కు తీసుకెళ్లి వారికి పరిచయం లేని అనేక విషయాలను ప్రత్యక్షంగా చూపించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల్లో విజ్ఞానం, పరిజ్ఞానం పెంపొందించడంతో పాటు ప్రపంచంలోని వివిధ అంశాలను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం కల్పించడమే ఈ విజ్ఞాన యాత్ర ముఖ్య ఉద్దేశమని తెలిపారు. జంతువులు, పక్షులు, ప్రకృతి తదితర అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా విద్యార్థుల్లో ఆసక్తి, ఆలోచనా శక్తి పెంపొందుతుందని పేర్కొన్నారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కూడా యాత్రలో పాల్గొని వారికి అవసరమైన సహాయాన్ని అందించారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా వివిధ అంశాలను వివరించారు. ఇలాంటి విజ్ఞాన యాత్రలు దివ్యాంగ విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు వారి భవిష్యత్తు అభివృద్ధికి దోహదపడతాయని తల్లిదండ్రులు తెలిపారు. దివ్యాంగ విద్యార్థులకు విద్యతో పాటు సామాజిక, ప్రాపంచిక పరిజ్ఞానం అందించేందుకు చేపట్టిన ఈ ప్రయత్నం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. తమ పిల్లలు సమాజంలో మరింత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని తల్లిదండ్రులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ సార్ శ్రీనివాస్ పడకంటి విద్యాశాఖ అధికారి కలెక్టర్ ఐ ఆర్ పి డి సాగర్. ధర్పల్లి ఐఆర్పి సిరికొండ ఐఆర్పి షేక్ రియాజ్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.









## రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్రచికిత్సతో నెల రోజుల్లోనే పూర్తి కోలుకున్న రోగి

**కామారెడ్డి, టౌన్ ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)** ఆధునిక వైద్య సాంకేతికతతో రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించి, నెల రోజుల్లోనే రోగి సాధారణ జీవనానికి చేరుకున్నట్లు ఆర్థోపెడిక్ నిపుణులు డాక్టర్ విక్రమ్ తెలిపారు. కామారెడ్డి జిల్లా అడ్లూరు గ్రామానికి చెందిన పెంట గౌడ్ నాల్గవ దశ (స్టేజ్-4) మోకాలి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో నెల రోజుల క్రితం రోబోటిక్ టెక్నాలజీ సహాయంతో విజయవంతంగా మోకాలి మార్పిడి శస్త్రచికిత్స నిర్వహించినట్లు వెల్లడించారు. కామారెడ్డిలో నిర్వహించిన పత్రికా సమావేశంలో రోగి పెంట గౌడ్‌తో కలిసి డాక్టర్ విక్రమ్ వివరాలు వెల్లడించారు. మోకాలి గుజ్జు పూర్తిగా అరిగిపోవడంతో పెంట గౌడ్‌కు నడకలో ఇబ్బందులు, నొప్పి వంటి సమస్యలు ఎదురయ్యాయని తెలిపారు. పరిస్థితిని పరిశీలించిన అనంతరం రోబోటిక్ సాంకేతికత ద్వారా మోకాలి మార్పిడి శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు.

**అదే రోజు సాయంత్రం నడిపించాం**

శస్త్రచికిత్సను ఉదయం నిర్వహించి, ఎలాంటి ఆలస్యం లేకుండా అదే రోజు సాయంత్రం రోగిని నడిపించినట్లు డాక్టర్ విక్రమ్ తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం రెండు రోజుల పాటు నడకకు అవసరమైన శిక్షణ, పునరావాస సూచనలు అందించిన అనంతరం రోగిని ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేసినట్లు వివరించారు. ప్రస్తుతం శస్త్రచికిత్స జరిగి




నెల రోజులు పూర్తవుతున్న నేపథ్యంలో పెంట గౌడ్ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడి, తన రోజువారీ పనులను స్వయంగా చేసుకుంటున్నారని తెలిపారు. రోబోటిక్ టెక్నాలజీ ఆధారిత మోకాలి మార్పిడి శస్త్రచికిత్స ద్వారా రోగికి అవసరమైన ఖచ్చితత్వంతో చికిత్స అందించేందుకు అవకాశం ఉంటుందని డాక్టర్ విక్రమ్ పేర్కొన్నారు. ఆధునిక వైద్య విధానాలతో మోకాలి సమస్యలకు తగిన చికిత్స అందుబాటులోకి వస్తోందని, రోగులు సమస్యను నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు.

**ప్రతి నెల కామారెడ్డిలో వైద్య సేవలు**

కామారెడ్డి జిల్లా ప్రజలకు వైద్య సేవలు మరింత అందుబాటులో ఉండేలా ప్రతి నెల మూడో బుధవారం కామారెడ్డిలో రోగులకు అందుబాటులో ఉంటానని డాక్టర్ విక్రమ్ తెలిపారు. మోకాలి సమస్యలు, ఎముకలు మరియు కీళ్లకు సంబంధించిన ఇబ్బందులతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చన్నారు. ఇతర రోజుల్లో వైద్య సలహాలు, సంప్రదింపుల కోసం హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో ఉదయం నుంచి సాయంత్రం వరకు తనను కలుసుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా రోగి పెంట గౌడ్ తనకు అందించిన వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. శస్త్రచికిత్స అనంతరం త్వరగా నడవగలిగానని, ప్రస్తుతం తన రోజువారీ పనులను స్వయంగా చేసుకుంటున్నానని తెలిపారు.



### భీమ్ ఆర్మీ( భారత్ ఏక్తా మిషన్)

## జహీరాబాద్ పట్టణ నూతన కమిటీ నియామకం

**జహీరాబాద్, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి న్యూస్)** భీమ్ ఆర్మీ చీఫ్ ఆజాద్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు చంద్రశేఖర్ ఆజాద్ రావణ్ మరియు జాతీయ అధ్యక్షులు వినయ్ రతన్ సింగ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర భీమ్ ఆర్మీ చీఫ్ సిద్దు రావణ్ అధ్యక్షతన సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో నూతన కమిటీ నియామకం జరిగింది. వ్యవస్థలో మార్పు వచ్చి





నప్పుడే నిజమైన స్వాతంత్రం వచ్చినట్టు అని జ్యోతి రావు పూలే గారి జీవిత విధానమే ఆదర్శంగా తీసుకుని భీమ్ ఆర్మీ (భారత్ ఏక్తా మిషన్) అడుగులు వేస్తుందని సిద్దు రావణ్ అన్నారు. బహుజన రాజ్యమే లక్ష్యంగా మాట్లాడుతూ యువతను కదిలిస్తే బహుజన రాజ్యం వైపే ఓట్లు మన సీట్లు అని యువతను ప్రశంసించారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రశ్నించడం పాపమైందని బానిసలం కాదు మనం పాలకుల మౌదామని ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పట్టణ అధ్యక్షుడిగా మహమ్మద్ అలీమ్ హుస్సేన్ ని నియమించారు. మరియు భీమ్ ఆర్మీ నాయకులు బాలరాజు, జైపాల్, రాహుల్, సిద్ధార్థ్, రవీందర్ రాంచందర్, మమ్మద్ ఫరూక్ మహమ్మద్ సద్దాం హుస్సేన్ మహమ్మద్ షఫీ హుస్సేన్, మహమ్మద్ జమీల్ అబ్దుల్ గఫర్, మమ్మద్ మజార్ మహ్మద్ రాయిస్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా జహీరాబాద్‌లో

## 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**జహీరాబాద్, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి న్యూస్)** రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జహీరాబాద్ ఫోటోగ్రాఫర్స్ ఆధ్వర్యంలో 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు బుధవారం లక్కీ మినీ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ రంగానికి చెందిన పలువురు ఫోటోగ్రాఫర్లు, సంఘం నాయకులు, సభ్యులు పాల్గొని ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఫోటోగ్రఫీ అనేది కేవలం ఒక వృత్తి మాత్రమే కాకుండా సమాజంలోని చారిత్రక, సామాజిక, సాంస్కృతిక సంఘటన లను భవిష్యత్ తరాలకు భద్రపరిచే గొప్ప కళ అని వక్తలు పేర్కొన్నారు. ఫోటోగ్రాఫర్లుఎదుర్కొంటున్న సమస్యలు, వృత్తిపరమైన సవాళ్లు, సంఘం అభివృద్ధి, సభ్యుల సంక్షేమం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు .ఫోటోగ్రాఫర్ల ఐక్యతతో పాటు సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఫోటోగ్రాఫర్స్ సంఘం ప్రతినిధులు, సభ్యులు, సీనియర్ ఫోటోగ్రాఫర్లు మరియు పలువురు ఫోటోగ్రఫీ రంగానికి చెందిన వ్యక్తులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయ వంతంగా ముగిసింది.

## ఓటర్లూ జాగ్రత్త ఎస్ఐఆర్ డ్రాఫ్ట్‌లో మీ పేరు ఉందా?

- ★ నారాయణఖేడ్ మున్సిపాలిటీలో 4,978 ఓట్లు తగ్గుదల
- ★ అర్హులైన ప్రతి ఓటరు వివరాలు పరిశీలించుకోవాలి: ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 19:** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియతో నారాయణఖేడ్ మున్సిపాలిటీలో ఓటర్ల సంఖ్య భారీగా తగ్గింది. ఎస్ఐఆర్‌కు ముందు 17,550 మంది ఓటర్లు ఉండగా ముసాయిదా జాబితా అనంతరం ఈ సంఖ్య 12,572కు చేరింది. దీంతో 4,978 ఓట్లు తగ్గగా సుమారు 28.37 శాతం మేర ఓటర్ల సంఖ్య తగ్గింది. ఈ నేపథ్యంలో అర్హత ఉన్న ప్రతి ఓటరు ముసాయిదా జాబితాలో తమ పేరు ఉందో లేదో పరిశీలించుకోవాల్సిన అవసరం ఏర్పడింది. మున్సిపల్ కమిషనర్ వి. ప్రశాంతి వివరాల ప్రకారం .. ముసాయిదా జాబితాలో 6,395 మంది పురుషులు, 6,175 మంది మహిళలు, ఇద్దరు ఇతరులు కలిపి మొత్తం 12,572 మంది ఓటర్లు ఉన్నారు.



**ఇంటింటి సర్వేతో జాబితా ప్రక్షాళన**

ఎస్ఐఆర్‌లో భాగంగా బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించారు. స్థానికంగా నివసించని వారు, అర్హత లేని వారు, ఇతర కారణాలతో తొలగించాల్సిన పేర్లను గుర్తించి జాబితాను సవరించారు. అయితే పెద్ద సంఖ్యలో ఓట్లు తగ్గిన నేపథ్యంలో అర్హత ఉన్న ఓటర్ల పేర్లు ముసాయిదా జాబితాలో ఉన్నాయా లేదా అన్నది ఇప్పుడు కీలకంగా మారింది. ఓటర్లు కేవలం తమ పేరు ఉందా లేదా అనే విషయానికే పరిమితం కాకుండా తండ్రి, భర్త పేరు, వయస్సు, లింగం, చిరునామా, ఫోటో తదితర వివరాలను కూడా పరిశీలించాలి. కుటుంబంలోని అర్హులైన సభ్యులందరి పేర్లు ఉన్నాయా? ఒకే వ్యక్తి పేరు రెండుసార్లు నమోదైందా? వంటి అంశాలను కూడా గమనించాలి.

**మ్యాపింగ్, లింక్ సమస్యలపై దృష్టి**

ఎస్ఐఆర్ ప్రక్రియలో మ్యాపింగ్, లింక్ తదితర సమస్యల కారణంగా కొందరు అర్హులైన ఓటర్ల పేర్లు కనిపించకపోయే అవకాశం ఉంది. పేరు లేకపోయినా, వివరాల్లో తప్పులు ఉన్నా సంబంధిత అధికారులను సంప్రదించి నిర్ణీత గడువులో దావా లేదా అభ్యంతరం దాఖలు చేయాలని అధికారులు సూచిస్తున్నారు.

**సెప్టెంబర్ 16 వరకు దావాలు, అభ్యంతరాలు**

ఎస్ఐఆర్ సవరించిన షెడ్యూల్ ప్రకారం 2026 ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు దావాలు, అభ్యంతరాలను స్వీకరిస్తారు. ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు వాటి పరిష్కార ప్రక్రియ కొనసాగుతుంది. తుది ఓటర్ల జాబితాను అక్టోబర్ 19న



ప్రచురించనున్నారు.

**ఎస్ఐఆర్‌పై అవగాహన కల్పిస్తున్నాం: ఎమ్మెల్యే**

ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిరంతరం సమావేశాలు నిర్వహిస్తున్నామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఓటరు తన పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి ప్రతి గ్రామం, ప్రతి వార్డులో ప్రజలకు ఎస్ఐఆర్‌పై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. అర్హత ఉన్న ఒక్క ఓటరు పేరు కూడా జాబితాలో లేకుండా పోకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ముసాయిదా జాబితాలో పేరు లేకపోయినా, ఓటరు వివరాల్లో తప్పులు ఉన్నా వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి దావా లేదా అభ్యంతరం దాఖలు చేసేలా ప్రజలకు సహకరించాలని కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు. మ్యాపింగ్, లింక్ తదితర సమస్యలు ఎదురైన వారికి అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని కోరారు. 'నా ఓటు--నా హక్కు' అనే బాధ్యతతో ప్రతి అర్హ ఓటరు ముసాయిదా జాబితాను పరిశీలించి, పేరు లేకపోతే లేదా వివరాల్లో తప్పులు ఉంటే నిర్ణీత గడువులో దావా, అభ్యంతరం దాఖలు చేసుకోవాలని సూచించారు.



# రక్తదానం.. ప్రాణదానంతో సమానం

## – ఇందూర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజు



**సిద్ధిపేట అర్బన్,ఆగస్టు 19 ,(ప్రజాజ్యోతి):** రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడటం ఎంతో గొప్ప సేవా కార్యక్రమమని ఇందూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.పి. రాజు అన్నారు.అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ,ఇందూర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం కళాశాల ప్రాంగణంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ వి.పి. రాజు ప్రారంభించి మాట్లాడారు.రక్తం అందుబాటులో లేక ఎంతోమంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయడం ద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. సాధారణంగా ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని తెలిపారు.ఈ శిబిరంలో 50 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదాతలను ఈ సందర్భంగా నిర్వాహకులు అభినందించారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బెనర్జీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి రామచంద్రం, పీఆర్ఓ బొడ్డు రఘు, చిరంజీవి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అలయన్స్ క్లబ్ రక్తనిధి సిబ్బంది పాల్గొన్నారు.

# ఫోటోగ్రఫీ సమాజానికి అద్దం లాంటిది



**సిద్ధిపేట,ఆగస్టు 19,(ప్రజాజ్యోతి):** ఫోటోగ్రఫీ గత జ్ఞాపకాలను పదిలపరచడంతో పాటు సమాజంలోని వాస్తవ పరిస్థితులను కళ్లకు కట్టినట్లు చూపించే శక్తివంతమైన మాధ్యమమని ప్రైవేట్ స్కూల్స్ స్టేట్ జనరల్ సెక్రెటరీ జగ్గు మల్లారెడ్డి అన్నారు.సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాకతీయ హైస్కూల్‌లో ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని ఫోటోగ్రాఫర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జగ్గు మల్లారెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో జరుగుతున్న పరిణామాలను ప్రజల ముందుకు తీసుకురావడంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర ఎంతో కీలకమన్నారు.సమాజంలోని అసమానతలు, అట్టడుగు వర్గాల సమస్యలు, ప్రజల జీవన పరిస్థితులను ఫోటోగ్రఫీ ద్వారా ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉంటుందని తెలిపారు. ఒక మంచి ఫోటో ఎన్నో విషయాలను మాటలు లేకుండానే తెలియజేస్తుందని అన్నారు. ఫోటోగ్రఫీ మానసిక ఉల్లాసాన్ని, ఉత్తేజాన్ని కలిగించే కళగా అభివర్ణించారు.ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లాలో వివిధ దినపత్రికలు, మీడియా సంస్థల్లో పనిచేస్తున్న ఉత్తమ ఫోటోగ్రాఫర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన ఫోటోగ్రాఫర్లు ఎల్లోహర్, కే.వై. గిరి, శ్రావణ్ కుమార్, బాబురావు, సతీష్ కుమార్, నర్సింగ్, ప్రవీణ్, నరేష్, వెంకట్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తాం



**సిద్ధిపేట,ఆగస్టు 19,(ప్రజాజ్యోతి):** ఫోటో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు.ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న ఫోటో జర్నలిస్టులను అత్తు ఇమామ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో జరుగుతున్న ప్రతి ముఖ్యమైన సంఘటనను చిత్ర రూపంలో భద్రపరచడంలో ఫోటో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో ఫోటో జర్నలిస్టులు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు.మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఫోటోగ్రఫీ రంగంలో అనేక మార్పులు వచ్చినప్పటికీ, మంచి చిత్రాన్ని రూపొందించేందుకు అవసరమైన సృజనాత్మకత, నైపుణ్యం ఎప్పటికీ ముఖ్యమేనన్నారు.ఫోటో జర్నలిస్టులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అందించే అంశాన్ని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అత్తు ఇమామ్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ చైర్మన్ రైస్ ఉద్దీన్, అసెంబ్లీ ప్రెసిడెంట్ వాహబ్, పట్టణ యువజన అధ్యక్షుడు గయాజుద్దీన్, విజయ, డానియల్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన వేగంగా పూర్తి చేయాలి




**సిద్ధిపేట,ఆగస్టు 19,(ప్రజాజ్యోతి):** రెండో దశలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గెజిటెడ్ ఆఫీసర్ వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు.బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఎంపీడీవోలు, గృహనిర్మాణ శాఖ ఇంజినీరింగ్ అధికారులతో ఇందిరమ్మ ఇళ్ల గెజిటెడ్ ఆఫీసర్ వెరిఫికేషన్ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ జూమ్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రెండో దశలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వెరిఫికేషన్‌ను మండలాల వారీగా యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఎంపీడీవోలు, గృహనిర్మాణ శాఖ ఏఈలను ఆదేశించారు.ఇళ్ల మంజూరు ప్రక్రియలో గెజిటెడ్ ఆఫీసర్ వెరిఫికేషన్ ఎంతో కీలకమని తెలిపారు. మండలాల వారీగా గెజిటెడ్ అధికారులకు కేటాయించిన గ్రామాల్లో లబ్ధిదారుల ప్రస్తుత ఇంటి పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు.క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం వివరాలను సంబంధిత అధికారులకు కేటాయించిన లాగిన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయిన వెంటనే సంబంధిత మండలాల ఎంపీడీవోలు వివరాలను మంజూరు కోసం కలెక్టరేట్‌కు సమర్పించాలని సూచించారు.

# ట్రాన్స్‌జెండర్ల రక్షణకు ప్రత్యేక సెల్



**సిద్ధిపేట,ఆగస్టు 19,(ప్రజాజ్యోతి):** ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల భద్రత, హక్కుల పరిరక్షణ కోసం సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక ట్రాన్స్‌జెండర్ ప్రొటెక్షన్ సెల్ ఏర్పాటు చేసినట్లు అదనపు డీసీపీ అడ్మిన్ కుశాల్కర్ తెలిపారు.సిద్దిపేట మహిళా పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ఈ సెల్ ద్వారా ట్రాన్స్‌జెండర్ల సమస్యలు, ఫిర్యాదులను త్వరగా స్వీకరించి పరిష్కరించడంతో పాటు, అవసరమైన సమయంలో తక్షణ పోలీస్ సహాయం అందిస్తామని తెలిపారు. వేధింపులు, అన్యాయాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్రాన్స్‌జెండర్ల ఆత్మగౌరవం, ప్రాథమిక హక్కులు, భద్రతకు పూర్తి రక్షణ కల్పించడమే ప్రొటెక్షన్ సెల్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.




సమస్యలు ఎదురైనప్పుడు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా సెల్ అధికారులను సంప్రదించాలని సూచించారు.జిల్లా ట్రాన్స్‌జెండర్ ప్రొటెక్షన్ సెల్ నోడల్ అధికారిగా అదనపు డీసీపీ అడ్మిన్ కుశాల్కర్ వ్యవహరిస్తారు. సెల్ నిర్వహణ, తక్షణ చర్యల బాధ్యతలను పీసీఆర్ ఇన్‌స్పెక్టర్ పి. మల్లేశం గౌడ్, సిద్దిపేట మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎ.బి. దుర్గకు అప్పగించారు.

# మెదక్ జిల్లాలో కోతుల బెడద నియంత్రణకు పటిష్ట చర్యలు





**మెదక్ (ప్రజా జ్యోతి)** స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి రైతులకు కోతుల బెడద నుంచి విముక్తి కల్పించేందుకు కృతనిశ్చయంతో పనిచేయాలి. మెదక్ జిల్లాలో కోతుల బెడద నియంత్రణకు వేగవంతమైన కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సంబంధిత మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో మెదక్, నర్సాపూర్, తూప్రాన్ మున్సిపల్ కమిషనర్లు, డీఎఫ్ఓ జోజి, డీపీఓ యాదయ్యతో కలిసి కోతుల బెడద నివారణపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కోతుల బెడద తీవ్రంగా పెరిగిందని, కోతులు పంటలను ధ్వంసం చేయడంతో పాటు ఇళ్లలోకి ప్రవేశించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని తెలిపారు. కోతుల దాడుల్లో విద్యార్థులు గాయపడిన ఘటనలు కూడా ఉన్నాయని, ప్రజావాణిలో ఈ సమస్యపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయని పేర్కొన్నారు. రైతుల పంటలను కాపాడటంతో పాటు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయడానికి స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, ప్రజలు మరియు స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.కోతులను పట్టుకునేందుకు, తరలించేందుకు అవసరమైన నిధుల సమీకరణకు ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజల సహకారం తీసుకోవాలని సూచించారు. పట్టుకున్న కోతులను అటవీ శాఖ అధికారుల సమన్వయంతో నిర్మల్ జిల్లాకు తరలించి, అక్కడ కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స అనంతరం వాటిని విడిచిపెట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.కోతుల బెడద నియంత్రణను ఒక ఉద్యమంలా చేపట్టి దశలవారీగా ముందుకు సాగితే అందరి సహకారంతో సమస్యను సమర్థవంతంగా నియంత్రించవచ్చని కలెక్టర్ అన్నారు. మెదక్ జిల్లాను కోతుల బెడద నియంత్రణలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డీఎఫ్ఓ జోజి, డీపీఓ యాదయ్య, సంబంధిత మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక విద్యాశాఖలోనే కొనసాగించాలి



**చిన్నకోదూరు,ఆగస్టు 19,(ప్రజాజ్యోతి):** పాలిటెక్నిక్ విద్యావ్యవస్థను సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట బాలికల పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ విద్యార్థి విభాగం




నాయకులు మద్దతు తెలిపారు.పాలిటెక్నిక్ విద్యను ఇతర శాఖ పరిధిలోకి తీసుకెళ్లడం వల్ల నిరుపేద విద్యార్థులకు నష్టం కలిగే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. జీవో 97ను రద్దు చేసి, పాలిటెక్నిక్ కళాశాలలను సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. పాలిటెక్నిక్ విద్యావ్యవస్థ యథాతథంగా కొనసాగేవరకు తమ పోరాటం కొనసాగుతుందని బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్డి యాదగిరి, కంకటి నవీన్ గౌడ్, ఇరుగంటి రమేష్, గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి, మెరుగు మాధవ్, చెట్టుపల్లి భాను చందర్, గణగోని శ్రవణ్ గౌడ్, కుర్మ నరేష్,




గుండెల్లి నాగరాజు, మన్నే ఆనంద్, సంపంగి శ్రీకాంత్, ఎల్క అనిల్, చీలాపూర్ రాజు, జానకి చందు, మోలుగురి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలి



**నంగునూరుఆగస్టు 19(ప్రజా జ్యోతి):-** గ్రామపంచాయతీ కార్మికులకు ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయడంతో పాటు కనీస వేతనంగా నెలకు రూ.26 వేల చెల్లించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. బుధవారం నంగునూర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్న సమయంలో వారి దీక్షా శిబిరాలను సందర్శించి, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేస్తామని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని, అప్పటివరకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కార్మికుడు మరణించినప్పుడు చెల్లించే బొంద ఖర్చును రూ.30 వేలకు పెంచుతామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు దాటినా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రవికుమార్ విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కోశాధికారి చిట్యాల కనకయ్య, మండల అధ్యక్షులు పిల్లి రవీందర్, నాయకులు కనకయ్య, లక్ష్మణ్, కనకవ్వ, లక్ష్మితో పాటు పలువురు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# పేదలను మోసం చేసిన బీఆర్ఎస్

## – ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్



**చిన్నకోదూరు, ఆగస్టు19, (ప్రజాజ్యోతి):-** గత పదేండ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలను మోసం చేసిందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మీసం మహేందర్ దేవులపల్లి యాదగిరి లు అన్నారు. కమ్మర్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ అంటేనే పేద ప్రజల ప్రభుత్వమని పేదల కోసం ఆలోచించే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు.



ఇందిరమ్మ ఇంటి పథకాన్ని అర్హులైన లబ్ధిదారులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక, తమ ఉనికిని చాటుకునేందుకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు రాష్ట్ర ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు తప్పక బుద్ధి చెప్తారన్నారు. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పరశురాం, మార్కెట్ కమిటీ సభ్యులు భూపతి రెడ్డి, ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా మాజీ కన్వీనర్ రాజేష్,ఎస్సీ డిపార్ట్మెంట్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

# రేషన్ బియ్యం పట్టివేత





**మెదక్ (ప్రజాజ్యోతి)** తూప్రాన్ పట్టణ పరిధిలోని బ్రాహ్మణపల్లి వద్ద అక్రమంగా తరలిస్తున్న 49.5 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత తూప్రాన్ ఎస్ఐ గంగరాజు వాహన తనిఖీలు చేస్తుండగా పిడిఎస్ రేషన్ బియ్యం గుర్తించి వాహనాన్ని పట్టుకొని మెదక్ సివిల్ సప్లై అధికారులకు అప్పగించారు. రేషన్ బియ్యాన్ని పంచనామా చేసి అల్లాపూర్ నవదుర్గ రైస్ మిల్ కు తరలించిన సివిల్ సప్లై అధికారి నర్సింలు.

# కేజీబీవీ విద్యార్థిని ఘటనపై విచారణ చేపట్టాలి



**బెజ్జంకి ఆగస్టు 19(ప్రజాజ్యోతి):** కేజీబీవీ వసతిగృహంలో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని యూఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. జిల్లా కార్యదర్శి గుడికందుల రవి హాస్టల్‌ను సందర్శించి విద్యార్థినులు, ఉపాధ్యాయులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని, ఘటనకు కారణాలను పూర్తిస్థాయిలో విచారించాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా హాస్టళ్లలో విద్యార్థినుల భద్రతను పటిష్టం చేయడంతో పాటు కౌన్సెలింగ్, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను బలోపేతం చేయాలని యూఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



**ములుగు, ఆగస్టు19 (ప్రజాజ్యోతి)** పొలంలో గడ్డి కోస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్ తగిలి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది దీనికి సంబంధించి పోలీసుల అందించిన వివరాలు వివరంగా ఉన్నాయి. మండల పరిధిలోని లక్ష్మక్క పల్లి గ్రామానికి చెందిన చాకలి పెంటయ్య (62) తన వ్యవసాయ పొలంలో గడ్డి కోస్తుండగా బోరు మోటర్ సంబంధించిన వైర్ కు ప్రమాదవశాత్తు కొడవలి తగిలి పెంటయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుమారుడు జగన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోస్టుమార్టం నిమిత్తం మృతుని శవాన్ని గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఏఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

## రహదారి అభివృద్ధి పనులను పరిశీలించిన కౌన్సిలర్ యూసుఫ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయ్యుబ్



**పరిగి, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి):** పరిగి నుంచి ఎర్రగడ్డపల్లి, సుల్తాన్‌నగర్, నారాయణపూర్ వైపు వెళ్లే ప్రధాన రహదారి అభివృద్ధి పనులను స్థానిక 6వ వార్డు కౌన్సిలర్ యూసుఫ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయ్యుబ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రాజా పుల్లారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు అంజనేయులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బద్రి తదితరులు బుధవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా జరుగుతున్న రహదారి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, సిబ్బందికి సూచించారు. రహదారి అభివృద్ధి పూర్తయితే ఎర్రగడ్డపల్లి, సుల్తాన్‌నగర్, నారాయణపూర్ ప్రాంతాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని వారు తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని కౌన్సిలర్ యూసుఫ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయ్యుబ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నూతన పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎనుముల తిరుపతి రెడ్డి





**కొడంగల్ ఆగస్టు 19 ప్రజా జ్యోతి :** కొడంగల్ మండలం అప్పాయి పల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి తడ స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి తదితరులతో కలిసి ప్రారంభించారు. సర్పంచ్ బొడ్రాయి వెంకటయ్య అధ్యక్షతన నూతన గ్రామపంచాయతీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసి ప్రారంభించినందుకు కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎనుముల వెంకట్ రెడ్డిల ను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించి మాట్లాడుతూ తమ గ్రామం అప్పాయపల్లి అభివృద్ధి పథంలో కొనసాగడానికి కాంగ్రెస్ ప్రభుత్వము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపతిరెడ్డి కడ స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డిలు సహాయ సహకారాన్ని ఇస్తున్నారని కొనియాడారు . అప్పయ్య పల్లి గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజల తరపున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కొడంగల్ మున్సిపాలిటీ చైర్మన్ నందారం ప్రశాంత్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ సంజీవరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్, బాల్ రెడ్డి, ఆనంద్ రెడ్డి పలు గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అప్పయ్య పల్లి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ పకీరప్ప వార్డ్ మెంబర్‌లు శ్యామా గోకుల్ సింగ్, బందయ్య గౌడ్, రాములు, దీపక్ సింగ్, రాంజీ నాయక్, గ్రామ నాయకులు దత్తు సింగ్, కాశయ్య గౌడ్, బాలరాజ్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శంకర్ పల్లి ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం..

- పాల్గొన్న ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్, డి ఎల్ పి ఓ సతీష్ కుమార్..

**శంకర్ పల్లి, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి) :** శంకర్ పల్లి ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తో వారాంతపు సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తప్పకుండా జలసిరి పథకంలో భాగంగా రెండు ఫామ్ పాండ్స్ నిర్మించాలని అన్నారు.

కమ్యూనిటీ సోఫిట్ లు వ్యక్తిగత ఇంకుడు గుంతలు బోర్వెల్ రీఛార్జ్ పాయింట్లు నిర్మించాలని సూచించారు. అదేవిధంగా ప్రతి గ్రామపంచాయతీలో అర్హులైన ప్రతి ఒక్కరి పెన్షన్ అప్లికేషన్ ఫామ్ తీసుకోవాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి పొరపాట్లు కానీ నిర్లక్ష్యం గానీ జరగకుండా అర్హులు మాత్రమే పెన్షన్ పొందే విధంగా పూర్తి జాగ్రత్త వహించాలని తెలిపారు. అలాగే డి ఎల్ పి ఓ సతీష్ కుమార్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలో గ్రామ పంచాయతీకి సంబంధించిన పూర్తి వివరాలు సేకరించి రాబోయే మూడు సంవత్సరాలలో చేపట్టే పనులను సర్పంచులతో సంప్రదించి, రాబోయే సంవత్సరానికి చేపట్టబోయే పనుల వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిఓ గిరిరాజు, ఏపీవో నాగభూషణం, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ దేవాలయంలో ఘనంగా అన్నదానం

- బోనాల సందర్భంగా భక్తులు సమర్పించిన ఒడి బియ్యంతో అన్నదాన కార్యక్రమం







**బోయినపల్లి, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి):** బాపూజీనగర్‌లోని శ్రీ ముత్యాలమ్మ దేవాలయంలో బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ చైర్మన్ జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ.. బోనాల జాతర సందర్భంగా భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లిస్తూ సమర్పించిన ఒడి బియ్యంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దుర్గయ్య, ప్రేమ్ ముదిరాజ్, అజిత్, శ్రీకాంత్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి హౌస్ అరెస్ట్..

- హరీష్ రావు పిలుపు మేరకు టిమ్స్ ఆసుపత్రి సందర్శనకు వెళ్తుండగా అడ్డుకున్న పోలీసులు



**పరిగి, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి):** మాజీ మంత్రి హరీష్ రావు పిలుపు మేరకు హైదరాబాద్‌లోని సనత్‌నగర్ టిమ్స్ (తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్) ఆసుపత్రి సందర్శనకు వెళ్లేందుకు సిద్ధమైన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డిని రాజేంద్రనగర్ పోలీసులు బుధవారం హౌస్ అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లోని వారి నివాసానికి చేరుకున్న పోలీసులు, మహేష్ రెడ్డి ని బయటకు వెళ్లకుండా నిరోధించినట్లు సమాచారం. టిమ్స్ ఆసుపత్రిలో జరుగుతున్న పరిణామాలను పరిశీలించేందుకు వెళ్లనున్న నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ ఆసుపత్రిని సందర్శించేందుకు వెళ్తున్న నాయకులను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వారు విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసిన విషయాన్ని తెలుసుకున్న పార్టీ శ్రేణులు ఆయన నివాసం వద్దకు చేరుకుని సంఘీభావం తెలిపారు.

# నకిలీ వాట్సాప్ ప్రొఫైల్‌తో రూ1 కోటి మోసం

10 రోజుల్లోనే డబ్బు పునరుద్ధరణ సైబరాబాద్ సీపీ డా. ఎం.రమేష్





**శేరిలింగంపల్లి, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి) :** వాట్సాప్‌లో యజమాని పేరుతో నకిలీ ప్రొఫైల్ సృష్టించి రూ.1 కోటి సైబర్ మోసానికి పాల్పడిన కేసులో ఉత్తరప్రదేశ్‌లోని లక్నోకు చెందిన దీపక్ కుమార్ (37)ను సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. దీపక్ కుమార్ వాటర్-ప్లాంట్ వ్యాపారం నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మోసపోయిన మొత్తం రూ.1 కోటిని సురక్షితం చేసి, బాధితుడికి పూర్తిగా తిరిగి అందించారు. సైబరాబాద్ సీపీ డా.ఎం.రమేష్, ఐపీఎస్ మాట్లాడుతూ... 04.08.2026న ఒక చీరల రిటైల్ సంస్థలో పనిచేస్తున్న అకౌంటెంట్‌కు సంస్థ యజమాని పేరుతో రూపొందించిన నకిలీ వాట్సాప్ ప్రొఫైల్ నుంచి ఆర్థిక లావాదేవీకి సంబంధించిన సందేశం వచ్చిందని తెలిపారు. ఆ సందేశం సంస్థ యజమానే పంపారని నమ్మిన అకౌంటెంట్, సంస్థకు చెందిన కరూర్ వైశ్య బ్యాంక్ ఖాతా నుంచి రూ.1,00,00,000/-ను ఇండస్‌ఇండ్ బ్యాంక్ ఖాతాకు బదిలీ చేశారని చెప్పారు. ఫిర్యాదు అందిన వెంటనే సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు రంగంలోకి దిగి దర్యాప్తు ప్రారంభించారని సీపీ తెలిపారు. దర్యాప్తులో మోసపూరితంగా బదిలీ అయిన మొత్తం రాయల్ మొద ప్రవేట్ లిమిటెడ్, పేరుతో నిర్వహిస్తున్న కార్పొరేట్ కరెంట్ ఖాతా ద్వారా మళ్లించబడినట్లు గుర్తించామని తెలిపారు. ఈ ఖాతాను మోసపూరితంగా వచ్చిన నిధులను తరలించేందుకు మ్యూల్ అకౌంట్ గా ఉపయోగిస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైందని చెప్పారు. బ్యాంకు లావాదేవీలు, నిధుల కదలిక, ఇతర దర్యాప్తు ఆధారాలను విశ్లేషించి నిందితుడి ఆచూకీని గుర్తించామని సీపీ తెలిపారు. దీపక్ కుమార్‌ను లక్నో, ఉత్తరప్రదేశ్‌లో 08.08.2026న అరెస్ట్ చేశా మని చెప్పారు. అనంతరం అతడిని లక్నోలోని సంబంధిత న్యాయస్థానంలో హాజరుపరచి ట్రాన్సిట్ రిమాండ్ పొందామని, ఆ తర్వాత నిందితుడిని సైబరాబాద్‌కు తీసుకువచ్చి కూకట్‌పల్లిలోని ఐఎక్స్ అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచామని తెలిపారు. న్యాయస్థానం నిందితుడిని జ్యుడీషియల్ కస్టడీకి రిమాండ్ చేసిందని వివరించారు. పోలీసుల వేగవంతమైన చర్యలు, న్యాయస్థానం సకాలంలో జోక్యం చేసుకోవడం వల్ల మోసపోయిన రూ.1 కోటిని సురక్షితం చేయగలిగామని సీపీ తెలిపారు. గౌరవనీయ రంగారెడ్డి పిడిజె మార్గదర్శకత్వంలో, కూకట్‌పల్లిలోని × అదనపు జూనియర్ సివిల్ జడ్జి-కమ్-ఐ ఎక్స్ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్, రంగారెడ్డి వారు మోసపోయిన మొత్తాన్ని సురక్షితం చేసి పునరుద్ధరించేందుకు అవసరమైన ఉత్తర్వులను ఒక్క రోజులోనే జారీ చేశారని చెప్పారు. దీంతో 14.08.2026న, ఘటన జరిగిన 10 రోజుల్లోనే మోసపోయిన మొత్తం రూ.1 కోటిని బాధితుడికి పూర్తిగా పునరుద్ధరించామని, ఈ మొత్తం పునరుద్ధరణ చట్టబద్ధమైన న్యాయ ప్రక్రియకు అనుగుణంగా జరిగిందని సీపీ తెలిపారు.


ఈ కేసును ఇన్‌స్పెక్టర్ ఎ.మన్మోహన్, ఎస్ఐ శ్రీనివాసులు, వారి బృందం దర్యాప్తు చేశారు. సైబర్ క్రైమ్స్, సైబరాబాద్ డీసీపీ కె. పుష్ప, మార్గదర్శకత్వంలో, సైబర్ క్రైమ్స్, సైబరాబాద్ ఏసీపీ ఎ.రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో దర్యాప్తు కొనసాగింది.

**సైబరాబాద్ పోలీసుల సూచనలు....:** అధిక మొత్తంలో డబ్బు బదిలీ చేయాలని వచ్చే ప్రతి ఆర్థిక అభ్యర్థనను డబ్బు పంపే ముందు ప్రత్యామ్నాయ కమ్యూనికేషన్ మార్గం ద్వారా తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని సూచించారు. వాట్సాప్ సందేశాలు, ప్రొఫైల్ ఫోటోలు లేదా డిస్‌ప్లే నేమ్‌ను మాత్రమే ఆధారంగా చేసుకుని ఆర్థిక అభ్యర్థన చేస్తున్న వ్యక్తి గుర్తింపును నిర్ధారించకూడదని తెలిపారు.

వాట్సాప్ లేదా ఇతర మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా వచ్చే తెలియని ఏపీకె ఫైళ్లు లేదా అనుమానాస్పద అప్లికేషన్లను ఇన్‌స్టాల్ చేయకూడదని సూచించారు. ప్రత్యేకంగా డిజిటల్ కమ్యూనికేషన్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా వచ్చే అసాధారణమైన లేదా అత్యవసరమైన డబ్బు బదిలీ అభ్యర్థనల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, డబ్బు బదిలీ చేసే ముందు సంబంధిత వ్యక్తిని స్వతంత్రంగా ధృవీకరించుకోవాలని సీపీ సూచించారు.

# 95.41 గ్రాముల ఎండిఎంఏ 50 గ్రాముల ఓ జి కుష్ స్వాధీనం





ముగ్గురు డ్రగ్ పెడ్లర్లు అరెస్ట్

**శేరిలింగంపల్లి, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి) :** గచ్చిబౌలి పోలీసులు, ఎస్ఓటీ సైబరాబాద్ సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో ముగ్గురు డ్రగ్ పెడ్లర్లను అరెస్ట్ చేసి, వారి నుంచి 95.41 గ్రాముల ఎండిఎంఏ 50 గ్రాముల ఓ జి కుష్ ను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న డ్రగ్స్ విలువ సుమారు రూ.16.40 లక్షలు. ఈ సందర్భంగా 16 మంది డ్రగ్ వినియోగదారులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను శేరిలింగంపల్లి డీసీపీ సీహెచ్.శ్రీనివాస్, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్ మీడియాకు వివరాలు వెల్లడిస్తూ..ఆగస్టు 11న వట్టినాగులపల్లి కింగ్డమ్ పబ్ రోడ్ వద్ద గచ్చిబౌలి పోలీసులు, ఎస్ఓటీ బృందాలు నిర్వహించిన తనిఖీల్లో డ్రగ్ పెడ్లర్ కొరిపెల్ల యశ్వంత్ సాయి షణ్ముఖ్‌ను 16 మంది వినియోగదారులతో కలిసి అరెస్ట్ చేశారు. విచారణలో యశ్వంత్‌కు ఎండి ఎంఏ ను కేరళకు చెందిన మహ్మద్ రజల్ అబ్దుల్ గఫూర్, బెంగళూరుకు చెందిన నవీనా కేడీ సరఫరా చేస్తున్నట్లు వెల్లడైంది. దీంతో ప్రత్యేక పోలీసు బృందాలను కేరళ, బెంగళూరుకు పంపి నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ఆగస్టు 18న కేరళలోని త్రిస్సూర్‌లో మహ్మద్ రజల్ అబ్దుల్ గఫూర్‌ను అరెస్ట్ చేశారు. విచారణలో యశ్వంత్‌కు 44.41 గ్రాముల ఎండిఎంఏ సరఫరా చేసినట్లు, ఆ డ్రగ్‌ను సామ్ అనే నైజీరియన్ వ్యక్తి నుంచి పొందినట్లు వెల్లడించాడు. అదే రోజు బెంగళూరులోని బేగూర్‌లో నవీనా కేడీని అరెస్ట్ చేసి, ఆమె నివాసంలో తనిఖీలు నిర్వహించగా 51 గ్రాముల ఎండిఎంఏ 50 గ్రాముల ఓజి కుష్ లభించాయి. ఈ డ్రగ్‌ను కేరళకు చెందిన తన స్నేహితుడు అనేశ్వర్ నుంచి పొందినట్లు నవీనా విచారణలో వెల్లడించింది. మొత్తంగా 95.41 గ్రాముల ఎండిఎంఏ, 50 గ్రాముల ఓ జి కుష్, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని, డ్రగ్స్ విలువ సుమారు రూ.16.40 లక్షలు ఉంటుందని డీసీపీలు తెలిపారు. డ్రగ్స్ లేదా గంజాయి అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసిన వారు వెంటనే డయల్-100 లేదా సైబరాబాద్ పోలీసుల వాట్సాప్ నంబర్ 8712663061కు సమాచారం ఇవ్వాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని డీసీపీలు తెలిపారు.

# ఫొటోగ్రఫీ.. ఓ అద్భుత కళ

- ఫొటోగ్రఫీతో సమాజంలో ప్రత్యేక గుర్తింపు
- ఎమ్మెల్యే కాలే యాదయ్య





**చేవెళ్ల, ఆగస్టు 19(ప్రజా జ్యోతి):** ఫొటోగ్రఫీ కేవలం వ్యాపకం కాదని.. సమాజంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చిపెట్టే అద్భుతమైన కళ అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫోటో వీడియో గ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం ఫోటో వీడియో గ్రాఫర్ల సంఘం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాలే యాదయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఫొటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజంలో చోటుచేసుకునే విభిన్న సంఘటనలు, శుభకార్యాలు, ప్రకృతి అందాలను కెమెరా కంటితో బంధించి భవిష్యత్ తరాలకు అందిస్తున్న ఘనత ఫొటోగ్రాఫర్లకే దక్కుతుందన్నారు. ఒక్క ఫొటో ఎన్నో విషయాలను కళ్లకు కట్టినట్లు చూపించగలదని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంతగా అభివృద్ధి చెందినా ఫొటోగ్రఫీకి ఉన్న ప్రాధాన్యం ఏమాత్రం తగ్గలేదన్నారు. వార్తలకు, ప్రజల జ్ఞాపకాలకు ప్రాణం పోస్తూ నిరంతరం శ్రమిస్తున్న ఫొటోగ్రాఫర్ల సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, సీనియర్ నేత జనార్దన్ రెడ్డి, మాజీ డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్లు ధవల్గారి గోపాల్ రెడ్డి, మంగళి కళ్యాణి, పైండ్ల మధుసూదన్ రెడ్డి, కృష్ణా నాయక్, యాదిరెడ్డి, శంకర్, ఫొటోగ్రాఫర్లు యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ఆక్రమణలపై అధికారుల ఉక్కుపాదం.!

- స్థానికుల ఫిర్యాదు మేరకు చర్యలు..!
- ట్రాఫిక్ సమస్యలతో వాహనదారులకు ఇబ్బందులు
- ఆక్రమణల తొలగింపుతో సమస్య పరిష్కారం.!
- ఆదిభట్ల సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారి రంగనాథ్



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 19 ప్రజాజ్యోతి :** మంగళ్‌పల్లిలో ప్రధాన రహ దారిని ఆక్రమించి ఏర్పాటు చేసిన నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ అధికారులు ఉక్కుపాదం మోపారు. ఆదిభట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి సత్యనారా యణ రెడ్డి ఆదేశాల మేరకు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, జిహెచ్ఎంసి ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని, సాగర్ హైవే మంగళ్‌పల్లి చౌరస్తా నుంచి కొంగరకలాన్ కలెక్టరేట్ వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపులా కొందరు వ్యాపా రులు అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో, ఈ యొక్క ఆక్రమణలను టౌన్ ప్లానింగ్ అధికారి రఘునాథ్, తన బృందంతో బుధవారం తొలగించారు.

**స్థానికుల ఫిర్యాదు మేరకు చర్యలు..! :** రహదారిపై ఆక్రమణల కార ణంగా తరచూ ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతూ విద్యార్థులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారంటూ వచ్చిన ఫిర్యాదులపై అధికారులు ఈ చర్యలు చేపట్టారు. ఆక్రమణల తొలగింపు సందర్భంగా కొంతమంది స్థానికుల నుంచి వ్యతిరేకత వచ్చినప్పటికీ అధికారులు వెనక్కి తగ్గకుండా కూల్చివేతలను కొనసాగించారు. రహదారులపై ఆక్రమణలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని అధికారులు స్పష్టం చేశారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలిగించే విధంగా రహదారులను ఆక్ర మించి ఏర్పాటు చేసిన నిర్మాణాలను పూర్తిగా తొలగి స్తామని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని టౌన్ ప్లానింగ్ అధికారులు హెచ్చరించారు. రహదారులు, ఫుట్ పాత్‌లు ప్రజల వినియోగానికే ఉండేలా ఆక్రమణలపై నిరంతరం చర్యలు చేపడతామని తెలిపారు.

**అందరికీ ఒకేలా న్యాయం జరగాలి.? :** రహదారిపై ఉన్న ఆక్రమణలను తొలగించడాన్ని స్థానికులు, దుకాణ యజమానులు తీవ్రంగా వ్యతిరేకించారు. రోడ్డుకు ఇరువైపులా అన్ని దుకాణ సముదాయాల ముందు ఉన్న ఆక్రమణలను తొలగించాలని వారు కోరుతున్నారు. కొందరి దుకాణాల ముందు మాత్రమే ఆక్రమణలు తొలగిస్తున్నారని, రోడ్డుకు ఇరువైపులా ఉన్న అన్ని అక్రమ నిర్మాణాలపై సమానంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## బావిలో చిక్కుకున్న యువకుడి మృతదేహాన్ని వెలికితీసిన పరిగి ఫైర్ సిబ్బంది





**పరిగి, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి):** పరిగి మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన పత్తి యాదయ్య (తండ్రి సాయన్న) బుధవారం మధ్యాహ్నం బావిలో ఈత కొట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న పరిగి అగ్నిమాపక శాఖ సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. పలు గంటల పాటు శ్రమించి బావిలో నుంచి యాదయ్య మృతదేహాన్ని బయటకు తీశారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రక్షణ చర్యల్లో పరిగి ఫైర్ సిబ్బంది ఎం.శేవ్య నాయక్, పి.మొల్లయ్య, ఎన్.నవీన్ రెడ్డి, ఎన్.కృష్ణ రెడ్డి, పి.రవీందర్, బి.వెంకటయ్య పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

- పేద కుటుంబాలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిది
- ఆపదలో పేదలకు భరోసాగా ముఖ్యమంత్రి సహాయనిధి
- చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాకల్ పల్లి ఎం.చంద్రశేఖర్



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఆగస్టు 19 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోని మరికల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పేద మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలిచేందుకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయ చెక్కును చౌడాపూర్ మండలంలోని మరికల్ గ్రామానికి చెందిన యువరాజ్‌కు పంపిణీ చేశారు. పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్ లబ్ధిదారుడికి చెక్కును అందజేశారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో భరోసాగా నిలుస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఇందిరా సత్యకుమార్, ఉప సర్పంచ్ పాండు, వార్డు సభ్యులు యాదయ్య, బాలు, లక్ష్మి, శివయ్య, మహేష్, పద్మనరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

- తిమ్మాపూర్ గౌడ్ సంఘం ప్రెసిడెంట్ చింతకింది రవీందర్ గౌడ్
- ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఆవిష్కరణ

**కొత్తూరు ఆగస్టు 19 (ప్రజా జ్యోతి) :** మొగల్ సామ్రాజ్య విస్తరణ ఎదిరించి బహుజన రాజ్య స్థాపన కోసం పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాల కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని తిమ్మాపూర్ గౌడ్ సంఘం ప్రెసిడెంట్ చింతకింది రవీందర్ గౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ లో కల్లుగీత కార్మిక సంఘం, తిమ్మాపూర్ గౌడ్ సంఘం ప్రెసిడెంట్ చింతకింది రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాన్య కుటుంబంలో జన్మించి బహుజన హక్కుల కోసం ఆత్మ గౌరవం కోసం పోరాటాలు చేశాడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం వైస్ ప్రెసిడెంట్ దేవేందర్ గౌడ్, డైరెక్టర్లు జంగయ్య గౌడ్, రాఘవులు గౌడ్, మల్లయ్య గౌడ్, కొండ ఈశ్వరయ్య గౌడ్, మనోహర్ గౌడ్, మైలారం సిద్దేశ్వర గౌడ్, పెద్దపురం కృష్ణయ్య గౌడ్, గండేటి కృష్ణయ్య గౌడ్, కోన శ్రీనివాస్ గౌడ్, చింత కింది రాజేందర్ గౌడ్, అమ్మడాపురం నరసింహ గౌడ్, గండేటి రాములు గౌడ్, చింతగండి గణపతి నాగరాజు గౌడ్, చింత గింజ నరసింహ గౌడ్, నరసింహ గౌడ్, పందు గౌడ్, పెద్దపు రం శ్రీనివాస్ గౌడ్, కొన శివకుమార్ గౌడ్, కొండ శ్రీనివాస్ గౌడ్, మధు గౌడ్, పొన్నాడ శివ గౌడ్, రాజేందర్ గౌడ్, గండేటి నరసింహ గౌడ్, రణధీర్ గౌడ్, దూరపల్లి శ్రీనివాస్ గౌడ్, భాస్కర్ గౌడ్, కొండ ఆనంద్ గౌడ్, వెంకటేష్ గౌడ్, మైలారం రవీందర్ గౌడ్, అంజయ్య గౌడ్, గోపాల్ గౌడ్, నరసింహులు గౌడ్, యువతీ, యువకులు, పాల్గొన్నారు.

## నేడు జనవాడలో నూతనంగా నిర్మించిన పాఠశాల భవనాన్ని ప్రారంభించనున్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి..



**శంకర్ పల్లి: ఆగస్టు 19 (ప్రజా జ్యోతి) :** మాజీ ఐటీ శాఖ మంత్రి కె.టి.రామారావు (కేటీఆర్) చొరవతో జనవాడ గ్రామంలో నూతనంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనం రూ.5 కోట్ల వ్యయంతో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి.ఎస్.ఆర్) నిధుల ద్వారా నూతనంగా నిర్మించిన పాఠశాల భవనాన్ని రాష్ట్ర మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోల్ల సబితా ఇంద్రారెడ్డి నేడు ప్రారంభిస్తారని శంకర్ పల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గండిచెర్ల గోవర్ధన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రకటనలో కోరారు.

## జర్నలిస్టుకు రక్తదానం చేసిన తోటి స్నేహితుడు

మేడిపల్లి ఆగస్టు 19 ప్రజా జ్యోతి:
జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కుందారపు ప్రభాకర్ కు ఇటీవల రెండు కిడ్నీలకు ఇన్ఫెక్షన్ వచ్చి అనారోగ్యానికి గురికావడంతో ఆసుపత్రిలో చేరాడు. డయాలసిస్ చేసే క్రమంలో రక్తం తక్కువగా ఉన్నదని డాక్టర్లు ప్రభాకర్ కుటుంబ సభ్యులకు తెలపడంతో మండల కేంద్రానికి చెందిన రాజేశ్వర్ రెడ్డి ద్వారా తన స్నేహితులకు ఫోన్ చేయగా బొంతల శివ అనే వ్యక్తి వచ్చి రక్తదానం చేసాడు. ఆపదలో ఉన్న కుటుంబానికి రక్తదానం చేసి సమాజానికి ఆదర్శంగా నిలిచిన శివ కు ఏటీఎం హాస్పిటల్ డా: చంద్ర శేఖర్ హాస్పిటల్ సిబ్బంది, ప్రభాకర్ కుటుంబ సభ్యులు స్నేహితులు కృతజ్ఞతలు తెలిపారు.

## తెర్లుమద్ది గ్రామంలో రైతు బజార్‌కు సర్వం సిద్ధం




ముస్తాబాద్, ఆగస్టు 19 ( ప్రజా జ్యోతి ):
తెర్లుమద్ది గ్రామ ప్రజలకు నాణ్యమైన, తాజా కూరగాయలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు స్థానిక రైతులకు తమ పంటలను నేరుగా వినియోగదారులకు విక్రయించే అవకాశం కల్పించేందుకు తెర్లుమద్ది గ్రామంలో కూరగాయల రైతు బజార్‌ను ఏర్పాటు చేశారు. రైతు బజార్ అమ్మకాలకు సర్వం సిద్ధంగా ఉందని గ్రామ సర్పంచ్ బైతి దుర్గమ్మ తెలిపారు. ఇకపై గ్రామంలో కూరగాయలు పండించే రైతులు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా తమ పంటలను నేరుగా ప్రజలకు విక్రయించుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. ఉదయం, మధ్యాహ్నం వేళల్లో రైతులు తమ కూరగాయలను రైతు బజార్‌లో విక్రయించుకునే సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. రైతులకు మంచి ధర లభించడంతో పాటు ప్రజలకు తాజా కూరగాయలు అందుబాటులోకి వచ్చేలా ఈ సౌకర్యాన్ని ఏర్పాటు చేసిన సర్పంచ్ దుర్గమ్మతో పాటు పాలకవర్గ సభ్యులను గ్రామ ప్రజలు అభినందించారు. రైతులు, ప్రజలు రైతు బజార్‌ను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## హరీష్ రావు హౌస్ అరెస్ట్, విగ్రహం తొలగింపును ఖండించిన బీఆర్ఎస్

ముస్తాబాద్, ఆగస్టు 19( ప్రజా జ్యోతి ):
మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బొంపల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ రైతుబంధు అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్ రావు మాట్లాడుతూ.. టీమ్స్ హాస్పిటల్‌ను సందర్శించేందుకు పిలుపునిచ్చిన మాజీ మంత్రి హరీష్ రావును కోకాపేటలోని ఆయన



నివాసంలో హౌస్ అరెస్ట్ చేయడాన్ని ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా నర్సంపేటలో అర్ధరాత్రి పెద్దిరెడ్డి సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని తొలగించడాన్ని కూడా తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలతో ముందుకు సాగితే ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెబుతారని అన్నారు. అబద్ధపు పునాదులపై అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వైఖరి, విధానాలను ప్రజలు గమనించాలని కోరారు. ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడి ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, బీఆర్ఎస్ ముస్తాబాద్ మాజీ పట్టణ అధ్యక్షుడు రాచమడుగు సంతోష్ రావు, బీఆర్ఎస్ నాయకులు మెంగాని మనోహర్, మండల యూత్ అధ్యక్షుడు శీలం స్వామి, కోడె శ్రీనివాస్, జాంగిర్, శివ కేశవ ఆలయ చైర్మన్ శేరయ్య, యూత్ నాయకుడు మీడిదొడ్డి యాదగిరి, పల్లె సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా భద్రతపై విద్యాసంస్థల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు

ముస్తాబాద్, ఆగస్టు 19( ప్రజా జ్యోతి):
మహిళా భద్రతపై విద్యార్థులు, మహిళలకు అవగాహన కల్పించేందుకు విద్యాసంస్థలు, పని ప్రదేశాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా షీ టీమ్ తెలిపింది. జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సూచనల మేరకు షీ టీమ్ బృందం ప్రతిరోజూ వివిధ విద్యాసంస్థలు,




మహిళలు పనిచేసే ప్రదేశాలను సందర్శిస్తూ గుడ్ టచ్–బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, పోక్సో చట్టం, సైబర్ క్రైమ్, 1930, అత్యవసర సేవల కోసం 112, టీ–సేఫ్, షీ టీమ్ సేవలు, మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్, ఎంపీపీ ఎస్ పాఠశాలలతో పాటు బంధనకల్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్, ఎంపీపీ ఎస్ పాఠశాలలను




షీ టీమ్ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా విద్యార్థులకు మహిళా భద్రత, వ్యక్తిగత రక్షణ, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా వేధింపులకు గురైతే నిర్భయంగా షీ టీమ్ నంబర్ 87126 56425కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచడంతో పాటు, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులకు స్పందించ వద్దని, గుర్తుతెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం, ఫొటోలు, ఇతర వివరాలను పంచుకోవద్దని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐ ప్రమీల, రవి, సిబ్బంది శ్రీలత, ప్రియాంక, శ్రీనివాస్‌తో పాటు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల పోరాటంలో బీజేపీ ముందుంటుంది: కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 19( ప్రజాజ్యోతి ):
ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 27 నుంచి ఉద్యోగ సంఘాల జేఏసీ



చేపట్టనున్న పోరుబాటకు బీజేపీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు చేసే పోరాటంలో బీజేపీ సైనికులు ముందుండి పోరాడతారని అన్నారు.

**రాజీపడే నాయకులను జేఏసీలో కొనసాగించొద్దు:**

ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు ప్రభుత్వ హామీలకు ఉద్యమాలను వాయిదా వేయకుండా సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాడాలని బండి సంజయ్ సూచించారు. జేఏసీలో రాజీపడే నాయకులను కొనసాగించవద్దని కోరారు. ఉద్యోగులకు పీఆర్సీ అమలు, డీఏల బకాయిలు, హెల్త్ కార్డులు, పెండింగ్ బిల్లులు, 317 జీవో బాధితుల సమస్యలు, ఏకీకృత సర్వీసులు, పాత పెన్షన్ విధానం వంటి అంశాలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

**కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై విమర్శలు:**

కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేశాయని బండి సంజయ్ విమర్శించారు. ఉద్యోగులు పదవీ విరమణ చేసిన రోజే అన్ని బెనిఫిట్లు చెల్లిస్తామని చెప్పి, ఇప్పుడు వాటి కోసం రిటైర్డ్ ఉద్యోగులు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో రేపు కరీంనగర్‌లో వేలాది మందితో నిర్వహించనున్న ఫీజు పోరులో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు పాల్గొంటారని తెలిపారు.

**కరీంనగర్ డెయిరీని దెబ్బతీయొద్దు:**

కరీంనగర్ డెయిరీ విషయంలో రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడవద్దని బండి సంజయ్ ప్రభుత్వాన్ని కోరారు. లక్షలాది మంది రైతులకు ప్రయోజనం చేకూర్చే డెయిరీని దెబ్బతీయడం, దాని ఆస్తులపై కన్నేయడం సరికాదన్నారు. వ్యక్తిని లక్ష్యంగా చేసుకుని వ్యవస్థను దెబ్బతీయడం దారుణమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డెయిరీపై ప్రత్యేక దృష్టి సారించి న్యాయం చేయాలని కోరారు.

**ఫోటోగ్రాఫర్లకు సన్మానం:**

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లను బండి సంజయ్ ఘనంగా సన్మానించారు. సమాజానికి ఫోటోగ్రాఫర్లు అందిస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్‌రావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# రూ.800 కోట్లతో మంథని రోడ్ల అభివృద్ధి పనులు పనులను 18 నెలల్లో పూర్తి చేస్తాం

- **ప్రతి 15 రోజులకు మంథని రహదారి పనులపై సమీక్ష**
- **రూ.20 కోట్లతో ఎన్ఎసి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్**
- **మంథని- కమాన్‌పూర్ ఫోర్ లైన్ రహదారికి రూ.200 కోట్లు మంజూరుకు సీఎం ఆమోదం తీసుకుంటాం**
- **రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**
- **ప్రత్యామ్నాయ పంటలు, ఆయిల్‌పామ్ సాగు వైపు రైతులు దృష్టి సారించాలి**
- **వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**
- **మంథనిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రులు కోమటిరెడ్డి, తుమ్మల, శ్రీధర్ బాబు**

మంథని, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి):
మంథని నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేస్తోందని, గత రెండున్నరేళ్లలో సుమారు రూ.800 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు నిధులు కేటాయించామని, ఈ పనులను 18 నెలల్లో పూర్తి చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురి వద్ద రూ.20 కోట్లతో ఎన్ఎసి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, రూ.21 కోట్లతో మంథని–రామగుండం నాలుగు లేన్ల రహదారి విస్తరణ పనులకు, రూ.97 కోట్లతో ఇతర ఆర్అండ్‌బీ రహదారి పనులకు మంథని పట్టణంలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో రూ.15 కోట్లతో బీటీ రోడ్లు, రూ.9 కోట్లతో అంతర్గత సీసీ రోడ్ల అభివృద్ధి పనులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌తో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో నాలుగు మండలాల లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు, కళ్యాణలక్ష్మి/షాదీ ముబారక్ చెక్కులు, సీఎంఆర్ఎఫ్ చెక్కులు, మైనార్టీలకు కుట్టుమిషన్లు, మహిళా స్వశక్తి సంఘాలకు చెక్కులను మంత్రులు పంపిణీ చేశారు. ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టిన మహనీయుడు పీవీ నరసింహారావు, అజాతశత్రువు స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు ప్రాతినిధ్యం వహించిన మంథని నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. తన సహచర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆహ్వానం మేరకు మంథనికి రావడం సంతోషంగా ఉందన్నారు. మంథని నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి రూ.800 కోట్లకు పైగా నిధులు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. నల్గొండలో కూడా ఇంత భారీగా నిధులు మంజూరు కాలేదన్నారు. గోదావరి నదిపై హై లెవల్ బ్రిడ్జికి రూ.125 కోట్లు, బైపాస్ రహదారికి రూ.162 కోట్లు, హెచ్ఏఎం రహదారులకు రూ.203 కోట్లు, మంథని–ఓడేడు




రహదారికి రూ.60 కోట్లు పనులకు నిధులు మంజూరు చేశామని చెప్పారు. మంథని నియోజకవర్గంలోని అన్ని రహదారుల పనులను 18 నెలల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ప్రతి 15 రోజులకు మంథని రహదారుల పనులపై సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. ప్రజలందరికీ డబుల్ రోడ్డు సౌకర్యం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కమాన్‌పూర్ నుంచి మంథని మున్సిపాలిటీ వరకు నాలుగు లేన్ల రహదారి నిర్మాణానికి సుమారు రూ.200 కోట్లు మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆమోదం తీసుకుని, వచ్చే 15 రోజుల్లో ప్రక్రియను పూర్తి చేస్తామని మంత్రి వెల్లడించారు. గంగాపురి వద్ద నిర్మిస్తున్న ఎన్ఎసి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను మహిళలు, యువతకు ఉపయోగపడేలా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఆరు నుంచి ఎనిమిది నెలల్లో కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి వివిధ కోర్సుల్లో శిక్షణ అందిస్తామని చెప్పారు.

ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం లభించడం సాధ్యం కాదని, ప్రైవేట్ రంగంలో ఉపాధి పొందేందుకు యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.

రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి కూడా సుమారు రూ.200 కోట్ల పనులకు నిధులు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధితో పరిశ్రమలు, వ్యాపారాలు అభివృద్ధి చెందడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరూ తమ పేరును ఎస్ఐఆర్ ముసాయిదా జాబితాలో పరిశీలించుకోవాలని, ప్రతి ఓటు ముఖ్యమైనదేనని మంత్రి సూచించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కష్టకాలంలో కూడా మంథని ప్రజలు తమ వెంట ఉన్నారని తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి రూ.800 కోట్ల నిధులు మంజూరు చేయడం కూడా తక్కువేనని అన్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రతిభావంతుడని, ఏ పనినైనా పూర్తి చేయగల సామర్థ్యం ఆయనకు ఉందన్నారు. దివంగత శ్రీపాదరావుతో కలిసి పనిచేసే అవకాశం తనకు లభించిందని, శాసనసభ స్పీకర్‌గా ఆయన మంచి విలువలతో పనిచేశారని మంత్రి గుర్తు చేశారు. మంథని అభివృద్ధి కోసం ప్రతి ముఖ్యమంత్రి నుంచి నిధులు తీసుకురావడంలో శ్రీధర్‌బాబు కృషి చేస్తున్నారని తెలిపారు. మంథని నియోజకవర్గంలో మంజూరైన అన్ని అభివృద్ధి పనులను నిర్ణీత సమయంలో నాణ్యతతో పూర్తి చేయాలని స్థానిక నాయకత్వానికి సూచించారు. శ్రీధర్‌బాబుకు మంచి పేరు వచ్చేలా స్థానిక నాయకులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ రైతులు, మహిళలు, చేనేత కార్మికులకు అండగా నిలుస్తోందన్నారు. ఈ ఏడాది చిలకపచ్చ రంగులో నాణ్యమైన ఇందిరమ్మ చీరలను అందిస్తున్నామని తెలిపారు. రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లు అందించామని, రూ.1 లక్ష కోట్ల విలువైన పంటలను కొనుగోలు చేశామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ మంథని ప్రజల ఆశీస్సులతో తాను ఎమ్మెల్యేగా ఎన్నికై, కాంగ్రెస్ అధిష్ఠానం ఆశీస్సులతో మంత్రిగా బాధ్యతలు చేపట్టానని తెలిపారు. మంథని ప్రాంతానికి గత రెండున్నరేళ్లలో సుమారు రూ.800 కోట్ల అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. మంథని పట్టణంలోని బ్రిడ్జి నుంచి బస్ డిపో వరకు రూ.15 కోట్లతో రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నామని, మానేరు నదిపై కూడా వంతెన మంజూరైందని చెప్పారు. మంథనిలో మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.

గోదావరి నదిపై హై లెవల్ బ్రిడ్జి, అవసరమైన రహదారి విస్తరణ పనులకు నిధులు మంజూరు చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అవసరమైన భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి, రహదారి పనులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంపు, కొత్త రేషన్ కార్డుల జారీ, పాత కార్డుల్లో కొత్త లబ్ధిదారుల చేరిక, డైట్ ఛార్జీల పెంపు, కాస్మెటిక్ ఛార్జీల పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. గత పది సంవత్సరాల్లో పేదల గృహ నిర్మాణం నిర్లక్ష్యానికి గురైందని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడికి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు అందిస్తున్నామని చెప్పారు. మంథని ప్రాంతానికి పరిశ్రమలను తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి సారించామని, కోకాకోలా వంటి బహుళజాతి సంస్థ మంథనిలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిందని తెలిపారు. చిన్న సాఫ్ట్‌వేర్ కేంద్రం కూడా ప్రారంభమైందన్నారు.

యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు ఇంజినీరింగ్ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాలలతో పాటు ఏటిసి, ఎన్ఎసి స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఎన్ఎసి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు రూ.20 కోట్లు కేటాయించామని చెప్పారు. ఎనిమిది నెలల్లో కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు. అప్పటివరకు సెంటినరీ కాలనీలో ఉన్న సింగరేణి భవనాలలో నాక్ కేంద్రం నడపాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. మంథని ప్రాంతంలో ఈ ఏడాది తక్కువ వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో నీటిని పొదుపుగా వినియోగించాలని మంత్రి సూచించారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని, వరి సాగును తగ్గించాలని కోరారు. ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను రైతులు వినియోగించుకోవాలని సూచించారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ గత పదేళ్లలో పెద్దపల్లి జిల్లాలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని అన్నారు. నిధులు కొన్ని ప్రాంతాలకే పరిమితమయ్యాయని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలు, నిరుద్యోగ సమస్యపై యువతను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు యువత సమస్యలపై ఉద్యమాల్లో పాల్గొని లాఠీచార్జీలను ఎదుర్కొన్నారని తెలిపారు. గతంలో నిరుద్యోగ సమస్యపై దృష్టి పెట్టని వారు ఇప్పుడు యువతను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మంత్రి శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో ఏటిసి, ఎన్ఎసి స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని ఎంపీ తెలిపారు. యువత ఉద్యోగాలు కావాలా, కేసులు కావాలా అన్నది ఆలోచించి నిర్ణయించుకోవాలని సూచించారు. గత రెండేళ్లలో మణుగూరు–రామగుండం రైల్వే లైన్‌కు సుమారు రూ.4 వేల కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఇతర అభివృద్ధి పనులకు కూడా తన కృషితో సుమారు రూ.500 కోట్ల నిధులు మంజూరయ్యాయని చెప్పారు. అనంతరం మంత్రులు వైకుంఠ రథాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, మంథని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, రామగుండం మేయర్ మహంకాళి స్వామి, విద్యుత్ శాఖ సలహాదారు కాచె శశిభూషణ్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# నూతన మండల కార్యాలయాలకు మోక్షం లభించేనా ?

## ఏళ్లు గడిచినా శాశ్వత భవనాలకు నోచుకోని దుస్థితి.. అద్దె, తాత్కాలిక భవనాల్లోనే పాలన.. ప్రజలకు తప్పని ఇబ్బందులు,

ఎండపల్లి, ఆగస్టు 19, ప్రజా జ్యోతి:
జగిత్యాల జిల్లాలో ఎండపల్లి మండలం 2022లో నూతన మండలంగా ఆవిర్భవించింది. వెల్గటూర్ మండలాన్ని పునర్విభజించి ఎండపల్లిని మండల కేంద్రంగా ఏర్పాటు చేశారు. 2022 అక్టోబర్ 21న గత ప్రభుత్వం లో అప్పటి సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించారు కొత్త మండలం ఏర్పడి సుమారు నాలుగేళ్లు గడుస్తున్నా నూతన మండల కార్యాలయాలకు శాశ్వత భవనాల నిర్మాణం పూర్తికాకపోవడం విమర్శలకు తావిస్తోంది. మండల హోదా రావడంతో ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువవుతాయని ఆశించినా.కార్యాలయాలకు సరైన వసతులు లేకపోవడంతో ఆ ఆశలు పూర్తిస్థాయిలో నెరవేరడం లేదు.మండల స్థాయిలో కీలకమైన రెవెన్యూ, పంచాయతీరాజ్, తదితర శాఖల కార్యకలాపాలు కొనసాగుతున్నప్పటికీ, చాలా కార్యాలయాలకు శాశ్వత భవనాలు లేకపోవడంతో సిబ్బంది, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందుబాటులో ఉన్న తాత్కాలిక లేదా అద్దె భవనాల్లోనే విధులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది.

**మండలం ఏర్పడి సుమారు నాలుగేళ్లు.. మారని పరిస్థితి:**

మండలం ఏర్పడిన సమయంలో నూతన కార్యాలయ భవనాలు నిర్మించి అన్ని శాఖలను ఒకే చోట అందుబాటులోకి తీసుకువస్తామని



అధికారులు, ప్రజాప్రతినిధులు హామీలు ఇచ్చారు. అయితే ఏళ్లు గడుస్తున్నా ఆ హామీలు కార్యరూపం దాల్చకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. కార్యాలయాలకు స్థలం, నిధులు, నిర్మాణ ప్రక్రియ వంటి అంశాలపై స్పష్టత లేకపోవడం పరిస్థితిని మరింత జటిలం చేస్తోంది.

**ప్రజలకు తప్పని అవస్థలు..**

వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన పనుల కోసం మండల కేంద్రానికి వచ్చే ప్రజలు కార్యాలయాల కోసం ఒకచోట నుంచి మరోచోటకు తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అన్ని శాఖలకు సొంత భవనాలు, అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తే ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందే అవకాశం ఉంది.అలాగే కార్యాలయాల్లో తగినంత స్థలం లేకపోవడంతో సిబ్బంది కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రికార్డుల భద్రత, ఫైళ్ల నిర్వహణ, ప్రజల కోసం వేచి ఉండే ప్రదేశం, తాగునీరు, మరుగుదొడ్లు తదితర మౌలిక




సదుపాయాలు పూర్తి స్థాయిలో లేకపోవడం వల్ల విధుల నిర్వహణకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు.

**ప్రభుత్వం , అధికారులు దృష్టి సారించాలి..**

నూతన మండలానికి అవసరమైన అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించేందుకు ఇప్పటి ప్రజా ప్రభుత్వంగా చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని మండలం ఏర్పడి సుమారు నాలుగేళ్లు గడుస్తున్న నేపథ్యంలో ఇకనైనా కార్యాలయాల నిర్మాణానికి సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన పాలన అందించాలని మండల ప్రజలు కోరుతున్నారు

## గంగారం జిల్లా పరిషత్
# పాఠశాలలో నేషనల్ స్పేస్ డే



**సత్తుపల్లి ఆగస్టు19(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల శ్రీ దాసరి వీరారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్పేస్ డే సందర్భంగా,విద్యార్థులకు డ్రాయింగ్, ప్రాజెక్టులు బుధవారం రూపకల్పన చేసినారు.ఆగస్టు 23వ తారీకు నేషనల్ స్పేస్ డే సందర్భంగా, జడ్పీహెచ్ఎస్ బి గంగారం స్కూల్లో ప్రాజెక్ట్ మోడల్స్ అండ్ డ్రాయింగ్ కాంపిటీషన్ ఏర్పాటు చేసినారు.ఈ కాంపిటీషన్ల లో పాఠశాల లో చదువుతున్న 6 నుండి 10 వ తరగతుల



విద్యార్థులు స్పేస్ కు సంబంధించిన అనేక మోడల్స్ తయారు చేసి, ప్రదర్శన లో ఉంచగా ఉపాధ్యాయులు విద్యార్థులు వీక్షించారు. నమూనాలు ఎంతో ఆకర్షణీయం గా విజ్ఞానదాయకంగా ఉన్నాయని ప్రధానోపాధ్యాయులు ఎం. జయరాజు పేర్కొన్నారు. గంగారం గ్రామ ప్రజలు కూడా వీక్షించి , విద్యార్థులను ప్రశంసించారు. స్పేస్ డే ను పురస్కరించుకుని ఇంటరాక్టివ్ సెషన్ ఆన్ ఇస్రో ,గగన్ యాన్ , ఎన్ ఏ వి ఐ సి, ఎం ఓ ఎం, చంద్రయాన్ మిషన్స్, డాక్టర్ విక్రమ్ సారాభాయ్ అండ్ ఇండియన్ స్పేస్ జర్నీ అనే విషయాలపై డ్రాయింగ్ కాంపిటీషన్లో విద్యార్థులు డ్రాయింగ్స్ వేసి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు జయరాజు మాట్లాడుతూ ఈ విధంగా పిల్లలు టెక్నికల్ గా అభివృద్ధి చెందటం పట్ల తెలివితేటలు పెరుగుతాయని, షార్ప్ గా ఉంటారని, ప్రతి విషయంపై ఆసక్తి పెంచుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తదనంతరం ప్రతిభను చాటిన పిల్లలకు బహుమతులు అందజేశారు.

## కేంద్ర మాజీ హోం శాఖ సహాయ మంత్రి
# అజయ్ మిశ్రాను కలిసిన మద్దిశెట్టి సామేలు

**సత్తుపల్లి ఆగస్టు19(ప్రజా జ్యోతి)** అమిత్ షా యూత్ బ్రిగేడ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. మద్దిశెట్టి సామేలు,బృందం న్యూఢిల్లీలోని సింధు అపార్ట్మెంట్స్‌లో ఉన్న కేంద్ర మాజీ హోం శాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రా క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అమిత్ షా యూత్ బ్రిగేడ్ ఆధ్వర్యంలో వచ్చే నెలలో తెలంగాణలో భారీ కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మాజీ హోం శాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రా ను ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి అమిత్ షా యూత్ బ్రిగేడ్





జాతీయ అధ్యక్షులు డా. శుక్లా మరియు పలువురు ముఖ్య నాయకులు కూడా హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు మద్దిశెట్టి తెలిపారు.తెలంగాణలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు అజయ్ కుమార్ మిశ్రా గారు సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా, తమిళనాడు రాష్ట్రంలోని విల్లుపురం జిల్లాలోని చిన్నదురై స్వామి ఆలయ నిర్మాణం మరియు అభివృద్ధికి సంబంధించిన అంశంపై కేంద్ర ప్రభుత్వానికి, హోం శాఖ ద్వారా లేఖ రాయాలని డా. మద్దిశెట వారి బృందం అజయ్ కుమార్ మిశ్రా గారికి వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై కచ్చితంగా లేఖ రాస్తానని, హిందూ దేవాలయాల అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో ప్రభుత్వ పరంగా సాధ్యమైన సహకారం అందించి, న్యాయం జరిగేలా కృషి చేస్తానని అజయ్ కుమార్ మిశ్రా హామీ ఇచ్చారు. ఈ భేటీలో తెలంగాణలో అమిత్ షా యూత్ బ్రిగేడ్ కార్యక్రమాల విస్తరణ, యువతను మరింతగా సంఘటితం చేయడం, రాబోయే కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై కూడా చర్చించారు.

## నకిలీ బంగారంతో ఫైనాన్స్ సంస్థకు టోకరా
# ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన సిసియస్ పోలీసులు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** నకిలీ బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టి ఫైనాన్స్ సంస్థ నుంచి రుణాలు పొందుతూ మోసాలకు పాల్పడుతున్న ముఠాపై ఖమ్మం సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సిసియస్ ఇన్స్పెక్టర్ ఎస్. రాజ్‌కుమార్ గౌడ్ తెలిపారు.ముత్తుట్ ఫైనాన్స్ బ్రాంచ్ మేనేజర్ ఫిర్యాదు మేరకు సిసియస్ ఏసీపీ మహ్మద్ సర్వర్ పర్యవేక్షణలో విచారణ జరిపి ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, నిందితుల నుండి 11 నకిలీ బంగారు ఉంగరాలు, మొత్తం 35.8 గ్రాముల బరువు, సుమారు రూ.4 లక్షల విలువైన ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సీసీఎస్ ఇన్స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం నిందితులు నకిలీ బంగారు ఆభరణాలను సిద్ధం చేసుకుని వాటిని అసలైన బంగారంగా చూపిస్తూ నగరంలోని ముత్తుట్ గోల్డ్ లోన్ సంస్థల్లో తాకట్టు పెట్టి రుణాలు పొందిన్నట్లు దర్యాప్తులో వెల్లడైందన్నారు.ఈ వ్యవహారంలో ప్రధాన



నిందితుడిగా ఇసంపల్లి సాయివంశీ 34 షేక్ మహబూబ్ 33, జూపల్లి రాము 35 లను అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కేసులో కొక్కిరేణి సందీప్ 27, ముండాడ రామచందర్ 39 పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు కొనసాగుతోందని తెలిపారు.కేసు దర్యాప్తులో చురుకుగా పనిచేసిన ఎస్ఐ వంశీ, హెడ్ కానిస్టేబుల్ ఓం ప్రకాశ్, కానిస్టేబుళ్లు శ్రీనివాస్, హరి, జానీ, నరసింహారావు, శ్రీధర్, సతీష్ తదితరులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# కేజీబీవీలో డే వాచ్మెన్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

♦ మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ

**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి):** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన డే వాచ్మెన్ పోస్టు (మహిళ) భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ తెలిపారు. ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకునే మహిళా అభ్యర్థులు 18 నుంచి 45 సంవత్సరాల వయస్సు కలిగి, పదో తరగతి ఉత్తీర్ణులై ఉండటంతో పాటు అన్నపురెడ్డిపల్లి మండల స్థానికత కలిగి ఉండాలని తెలిపారు. అభ్యర్థుల ఎంపిక సమగ్ర శిక్ష నిబంధనల మేరకు జరుగుతుందని పేర్కొన్నారు. అర్హులైన మహిళా అభ్యర్థులు ఈ నెల 22వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు కేజీబీవీ అన్నపురెడ్డిపల్లి పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ శారదకు దరఖాస్తులు సమర్పించాలని ఎంఈఓ ఆనంద్ కుమార్ సూచించారు.



# దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది

♦ రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

♦ దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

♦ ఆత్మస్థైర్యంతో ముందడుగు వేసి సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

♦ దివ్యాంగులకు ఉచితంగా త్రీ వీలర్ (ట్రై మోటార్) సైకిళ్ళ పంపిణీ చేసిన మంత్రి





**పాలేరు ఆర్.సీ ఆగస్టు19 ప్రజా జ్యోతి** దివ్యాంగుల సంక్షేమానికి, వారి ఆర్థిక, సామాజిక వికాసానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అర్హులైన దివ్యాంగులకు ప్రభుత్వం తరఫున వంద శాతం సబ్సిడీపై సమకూర్చిన త్రీ వీలర్ (ట్రై మోటార్) సైకిళ్ళను బుధవారం కూసుమంచి క్యాంపు కార్యాలయం వద్ద పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దివ్యాంగులు ఎవరిపైనా ఆధారపడకుండా, తమ స్వశక్తితో జీవించేందుకు అవసరమైన సహాయ ఉపకరణాలను ప్రభుత్వం అందిస్తోందని అన్నారు. రవాణా సౌకర్యం సులభతరం కావడానికి ఈ ట్రై మోటార్ సైకిళ్లు ఎంతో తోడ్పడతాయని అన్నారు. దివ్యాంగత్వాన్ని వైకల్యంగా భావించకుండా, బలమైన ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. సరైన పట్టుదల ఉంటే జీవితంలో సాధించలేనిది ఏదీ లేదని, దివ్యాంగులు సమాజంలో స్వయం సమృద్ధి సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు.రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి దివ్యాంగునికి ప్రభుత్వ పథకాలు, పింఛన్లు, ఇతర సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, దివ్యాంగ లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## పీడీఎస్ బియ్యాన్ని బ్లాక్ మార్కెటింగ్‌కు
# పాల్పడుతున్న వ్యక్తిపై పీడీ యాక్ట్: పోలీస్ కమిషనర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి నిల్వ చేయడం,అంతర్రాష్ట్రాలకు తరలించి బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తూ అక్రమంగా ఆర్థిక లాభాలు ఆర్జిస్తున్న కాజా రామారావు జయంతి రామారావుపై పీడీ యాక్ట్‌ను అమలు చేసినట్లు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.ఎన్టీఆర్ జిల్లా,వీరులపాడు మండలం, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నిందితుడు కాజా రామారావు రేషన్ డీలర్లు, ఏజెంట్ల ద్వారా కార్డుదారులకు అందాల్సిన సబ్సిడీ పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా సేకరించేలా లబ్ధిదారుల బయోమెట్రిక్ వేలిముద్రలను దుర్వినియోగం చేసి బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయిస్తున్నట్లు తెలిపారు. 2026 ఏప్రిల్ 28 నుంచి మే 26 వరకు ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలోని కల్లూరు,తల్లాడ, ఎర్రుపాలెం,చంద్రుగొండ పోలీస్ స్టేషన్లలో నిందితుడిపై పీడీఎస్ బియ్యం అక్రమ కొనుగోలు సంబంధించి మొత్తం ఐదు కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. ఈ కేసుల్లో భారతీయ న్యాయ సంహిత ,ఎసెన్షియల్ కమాడిటీస్ యాక్ట్ , తెలంగాణ పీడీఎస్ కంట్రోల్ ఆర్డర్స్‌కు సంబంధించిన



వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. గతంలోనూ ఇదే తరహా కేసులు నిందితుడిపై 2024లో కూడా ఖమ్మం జిల్లాలోని తల్లాడ, కల్లూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో పీడీఎస్ బియ్యం అక్రమ వ్యాపారానికి సంబంధించి మరో రెండు కేసులు నమోదయ్యాయని, అయినప్పటికీ తన అక్రమ కార్యకలాపాలను మార్చుకోకుండా కొనసాగించినట్లు తెలిపారు. ఇలాంటి కార్యకలాపాల ద్వారా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన పేదలకు ఉద్దేశించిన ఆహార భద్రత వ్యవస్థకు తీవ్ర విఘాతం కలుగుతోందని, సమాజానికి అవసరమైన నిత్యావసర వస్తువుల సరఫరా వ్యవస్థను కూడా ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్నట్లు పేర్కొన్నారు. నిందితుడిపై గతంలో పలుమార్లు కేసులు నమోదు కావడంతో పాటు, బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ 35(3) కింద నోటీసులు జారీ చేసినప్పటికీ తన ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదని, ఈ నేపథ్యంలో పీడీ యాక్ట్ అమలు చేసి సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తులింగం కాజా రామారావును బుధవారం అదుపులోకి తీసుకోని హైదరాబాద్‌లోని చంచల్‌గూడ సెంట్రల్ జైలు తరలించడం జరిగింది.ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు అందాల్సిన బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం,నిల్వ చేయడం, బ్లాక్ మార్కెట్‌కు తరలించడం వంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయ వ్యవహారాల పిఏసి కమిటీ సమావేశం

♦ ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐసిసి కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి సచిన్ సావంత్

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఉమ్మడి ఖమ్మం జిల్లాల రాజకీయ వ్యవహారాల కమిటీ పి ఏ సి సమావేశం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ల అధ్యక్షతన నిర్వహించనైనది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏ ఐ సి సి కార్యదర్శి, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జి సచిన్ సావంత్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ హాజరైనారు.ఈ సమావేశంలో సచిన్ సావంత్ మాట్లాడుతూ గత సమావేశంలో తీసుకొన్న చర్యలు, పూర్తి అయిన పనుల పురోగతిని సమీక్షించి, పెండింగ్ లో ఉన్న అంశాలపై కూలం కుశంగా చర్చించిన సచిన్ సావంత్ అదే విధంగా ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం బి జె పి కుట్రలో భాగంగా ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ (సర్) ఫేజ్ 2 కార్యాచరణపై దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా సర్ ఫేజ్ 2 పై జిల్లాలోని అన్ని నియోజకవర్గాల స్థాయిలో జరుగుతున్న సన్నద్ధతను సమీక్షించాలని, జిల్లా స్థాయిలో



అమలు పర్యవేక్షణ వ్యూహాన్ని ఖరారు చేసుకోవాలని, అసెంబ్లీ కో ఆర్డినేటర్లు ,మండల, డివిజన్ అధ్యక్షులు, బూత్ లెవెల్ సూపర్ వైజర్ లు, బూత్ లెవెల్ ఏజెంట్లకు స్పష్టమైన బాధ్యతలను కేటాయించి సర్ ఫేజ్ 2 పై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని దిశా నిర్దేశం చేయాలని జిల్లా అధ్యక్షులను కోరారు, అదే విధంగా ఆగష్టు 25 వ తేదీ లోపు మండల, టౌన్, గ్రామ కమిటీలను పూర్తి చేయాలని అన్నారు.అనంతరం రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బి జె పి, బి ఆర్ సి పార్టీలు సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని అటువంటి విమర్శలను తిప్పి కొట్టాలని, కాంగ్రెస్ పార్టీ, నాయకులు ,కార్యకర్తలు సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉండాలని దిశా నిర్దేశం చేశారు. అదే విధంగా బూత్ లెవెల్ ఏజెంట్ల పనితీరును బూత్ ఏజెంట్ల సూపర్ వైజర్ ల ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని,మండల,పట్టణ అధ్యక్షులు కు స్పష్టమైన బాధ్యతలు అప్పగించి సర్ ఫేజ్ 2 అప్రమత్తంగా ఉండాలని, జిల్లా నాయకులు,మండల,పట్టణ నాయకులు, గ్రామ నాయకులు అందరూ సమిష్టిగా కృషి చేసి భవిష్యత్ లో రాహుల్ గాంధీని ప్రధానిగా చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాంరెడ్డి గోపాల్ రెడ్డి,సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, శాసనమండలి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, మున్సిపల్ చైర్మన్ లు కాపా చంద్రకళ,ధారావత్ మోహన్ నాయక్, మహ్మద్ రహనాభేగం, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, డాక్టర్ కాపా మురళి కృష్ణ,పుచ్చకాయల వీరభద్రం,బొడ్డు బొందయ్య సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ లు పాల్గొన్నారు.

# జీవ రూరల్ ప్రాసెసింగ్ అండ్ లెర్నింగ్ హబ్‌ను ప్రారంభించిన జారే

**అశ్వరావుపేట ప్రజాజ్యోతి ఆగష్టు 19** అశ్వారావుపేట మండలంలోని మల్లాయిగూడెం పంచాయతీ పండువారి గూడెం గ్రామంలో రైతుల ప్రయోజనార్థం ఏర్పాటు చేసిన 'జీవా రూరల్ ప్రాసెసింగ్ అండ్ లెర్నింగ్ హబ్' ను అశ్వారావుపేట శాసనసభ్యులు గౌరవ శ్రీ జారె ఆదినారాయణ ప్రారంభించారు. నాబార్డ్ , వేస్సన్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ప్రకృతి వ్యవసాయం, రైతు అభ్యసనం, పంటల విలువ జోడింపు వంటి అంశాల్లో రైతులకు ఉపయోగపడేలా రూపొందించారు. కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులతో పాటు ప్రకృతి వ్యవసాయ విధానాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. వ్యవసాయంలో ఉత్పత్తి పెంచడమే కాకుండా పండించిన పంటలకు అదనపు విలువ కల్పించడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచుకునే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతులకు అవసరమైన శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానం, పంటల ప్రాసెసింగ్, విలువ జోడింపు వంటి అంశాల్లో





ఇలాంటి కేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనే పంటల ప్రాసెసింగ్‌కు అవకాశాలు ఏర్పడితే రైతులు తమ ఉత్పత్తులను మెరుగైన ధరలకు విక్రయించుకునే అవకాశం ఉంటుందన్నారు.

**ప్రకృతి వ్యవసాయానికి ప్రోత్సాహం**

ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకునే అవకాశం ఉంటుందని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. స్థానికంగా లభించే సహజ వనరులను వినియోగించుకుని వ్యవసాయం చేయడం, పంటల వైవిధ్యాన్ని పెంచడం, జీవ వనరులను సద్వినియోగం చేసుకోవడం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించనున్నారు. జీవా' హబ్‌ను రైతులు ఒకరినొకరునేర్చుకునే వేదికగాకూడా వినియోగించుకునే అవకాశం ఉంది. ప్రకృతి వ్యవసాయంచేస్తున్న రైతులు తమఅనుభవాలను ఇతర రైతులతోపంచుకోవడం కొత్త లిపద్ధతులను తెలుసుకోవడం,వ్యవసాయంలో ఎదురయ్యే సమస్యలకు పరిష్కార మార్గాలను చర్చించుకోవడం వంటి కార్యక్రమాలకు ఇది వేదికగా నిలవనుంది అని తెలిపినారు.

## ఉర్సు ఉత్సవాలకు ముస్తాబు

### ఈ నెల 26 నుంచి ప్రారంభం
### దర్గా పీఠాధిపతి మహ్మద్ అబీద్ హుస్సేన్ సత్తరూల్ ఖాద్రీ సహేబ్

పుల్కల్(ప్రజాజ్యోతి): పుల్కల్ మండలం సింగూరు లోని హజ్రత్ మహ్మద్ ఫీర్ బాబాన్ షా వలీ దాదా హజత్ 81వ ఉర్సు ఉత్సవాలు ఈ నెల 26, 27, 28 తేదీల్లో వైభవంగా జరగనున్నాయి. ఈ నెల 26వ తేదీ నుంచి మూడు రోజుల పాటు




ఉర్సు ఉత్స వాలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు చేసినట్లు దర్గా పీఠాధిపతి మహ్మద్ అబిద్ హుస్సేన్ సత్తరుల్ ఖాద్రీ సహేబ్ తెలిపారు. ఈ ఉత్సవాలకు కులమ తాలతకు అతీతంగా వేలాది మంది ప్రజలు పాల్గొం టారని ఆయన తెలిపారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దర్గాను రంగురంగుల దీపాలతో అందంగా అలంకరించమన్నారు. 26వ తేదీన గంధం, చాదర్ ఇంటి నుండి తీసుకొని దర్గా లోకి తీసికెళ్లి కీలక ఘట్టాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తామన్నారు. 27వ తేదిన కబడ్డీ పోటీలు సాయి కుమార్ సమక్షం లో నిర్వహిస్తామన్నారు. అదే రోజు సాయంత్రం నాతే మై ఫీల్ సమ మరియు అన్నదాన కార్య క్రమం ఉంటుదన్నారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతి థులుగా అన్నసాగర్ దర్గా పీఠాధిపతి హజ్రత్ సుఫీ షా మహ్మద్ ఖలీల్ హుస్సేన్ ఉర్ఫ్ జహీద్ హుస్సేన్ సత్తరుల్ ఖాద్రీ హాజరవు తారని ఆయన తెలిపారు. ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఆలే నరేంద్ర జయంతి వేడుకలను విజయవంతం చేయండి

### తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం మీడియా ఇన్చార్జి చింతకింది కృష్ణమూర్తి



రఘునాథపల్లిల్(ప్రజాజ్యోతి): మాజీ ఎంపీ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేత టైగర్ ఆలే నరేంద్ర 80వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర మీడియా ఇంచార్జి చింతకింది కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించిన గొప్ప మహనీయుడు నరేంద్ర అని అన్నారు. గురువారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే జయంతి ఉత్సవాలను గ్రామ గ్రామాల నుండి పద్మశాలి కుల బాంధవులు చేనేత కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

## పాలిటెక్నిక్ విద్యను పరిరక్షించాలి

మొదటిపేజీ తరువాయి..

పాలిటెక్నిక్ విద్యార్థులు బీటెక్‌లో చేరే లేటరల్ ఎంట్రీ విధానానికి స్వస్తి పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు హైదరాబాద్ నగరంలోని రాయదుర్గం మాసబ్ ట్యాంక్, లెదర్ టెక్నాలజీ కళాశాల, సికింద్రాబాద్, రామాంతాపూర్ సహా నగరంలోని ఇతర పాలిటెక్నిక్ కళాశాల ఎదుట విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థులు, అధ్యాపకులు, సాంకేతిక విద్యానిపుణులతో విస్తృతంగా చర్చించకుండా ఏకపక్ష నిర్ణయాలతో వేలాది మంది విద్యార్థుల ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై తీవ్ర ప్రభావం పడుతోందని వారు వాపోయారు. పాలిటెక్నిక్ కళాశాలలను యథావిధిగా సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే కొనసాగించాలని కోరారు. శక్తి విధానాన్ని తీసుకురావడాన్ని నిరసిస్తూ మాసబ్ ట్యాంక్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఆందోళన చేపట్టారు. డిప్లొమా చదివే విద్యార్థులకు శక్తి విధానం అమలు చేస్తే భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివేందుకు ఆస్కారం ఉండదని, చిన్న ఉద్యోగాలకే తాము పరిమితమయ్యే పరిస్థితి నెలకొంటుందని విద్యార్థులు వాపోయారు. జీవో-97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాయదుర్గంలోని ప్రభుత్వ లెదర్ టెక్నాలజీ కళాశాల వద్ద విద్యార్థులు భారీ ఆందోళన చేపట్టారు. కళాశాల ఎదుట సుమారు 200 మంది విద్యార్థులు నిరసన చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. "శక్తి డౌన్ డౌన్", "జీవో-97 రద్దు చేయాలి", "పాలిటెక్నిక్ విద్యను కాపాడాలి" అంటూ ఆందోళనకారులు పెద్దఎత్తున నినదించారు. ఈ నిర్ణయం వల్ల భవిష్యత్తులో వేలాది మంది విద్యార్థుల ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై తీవ్ర ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులను పోలీసులు అడ్డుకునేందుకు ప్రయత్నించడంతో కాసేపు ఉద్రిక్తత నెలకొంది. ఈస్ట్ మారేడుపల్లిలో విద్యార్థుల ఆందోళనకు అఖిల భారత విద్యార్థి పరిషత్ మద్దతు ప్రకటించింది. పాలిటెక్నిక్ విద్య కేవలం నైపుణ్య శిక్షణకు పరిమితమైన వ్యవస్థ కాదని, పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక నిపుణులను తయారు చేసే ప్రత్యేక సాంకేతిక విద్యా వ్యవస్థ అని అన్నారు. జీవో నెంబర్ 97ని వెంటనే రద్దు చేయాలంటూ డి.ఎస్.ఎఫ్.ఐ అధ్వర్యంలో పాలిటెక్నిక్ విద్యార్థులు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంను ముట్టడించారు. విద్యార్థులు లోనికి వెళ్లకుండా పోలీసులు కలెక్టరేట్ గేట్లు మూసి వేసి భారీకేడ్లు పెట్టారు. విద్యార్థులను అడ్డుకోవడంతో వారి మధ్య తోపులాట చోటుచేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో పాలిటెక్నిక్ తమ భవిష్యత్తు అగమ్య గోచరంగా మారిందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. మేడ్చల్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు డివైఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకుల ఆధ్వర్యంలో విద్యార్థులు కళాశాల నుంచి ర్యాలీగా బయలుదేరి మేడ్చల్ బస్ డిపో వద్ద ధర్నా నిర్వహించారు.

## ఉచిత పథకాల పేరుతో ప్రజాధనం వృధా

మొదటిపేజీ తరువాయి..




వేసింది. కాగా, కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్‌పై ఉన్న స్టేను ఎత్తివేయాలని తెలంగాణ ప్రభుత్వం తరఫు న్యాయవాదులు హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ రెండు పథకాల లబ్దిదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్‌పై ఉన్న స్టేను ఎత్తి వేయటంపై హైకోర్టు గురువారం నిర్ణయం తీసుకోనుంది.

# అధికారం కోల్పోయి అసహనంతో బిఆర్ఎస్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వంపై దుష్ప్రచారం

### కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై బిఆర్ ఎస్ దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం
### ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బాలూరి గోవర్ధన్ రెడ్డి

ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 19, (ప్రజా జ్యోతి ): బి ఆర్ ఎస్ పార్టీ నాయకు లు కేవలం తమ రాజకీయ లబ్ధి, మైలేజ్ కోసమే ప్రజా సంక్షేమ పథకాలపై అసత్యా లు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బా లూరి గోవర్ధన్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. బుధ వారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన వి లేకరుల సమావేశంలో ఆ యన మాట్లాడారు. రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రజా ప్రభు త్వం పై బి ఆర్ ఎస్ నాయ కులు చేస్తున్న దుష్ప్రచారా న్ని తీవ్రంగా ఖండిస్తూ, వారి పైశాచిక ఆనందాన్ని ప్రజలు గమనిస్తు న్నారని హెచ్చరిం చారు. ఈ సందర్భంగా బా లూరి గోవర్ధన్ రెడ్డి మాట్లా డుతూ హైకోర్టు ఇచ్చిన ఉ త్తర్వులు కేవలం మధ్యంత ర ఉత్తర్వులు (ఇంటెరిమ్ ఆర్డర్) మాత్రమే అని, అది అంతిమ తీర్పు (ఫైనల్ ఆర్డ ర్) కాదని బి ఆర్ ఎస్ నా యకులు గ్రహించాలని అ న్నారు. కోర్టు ఆదేశాల ప్రకా రం సెప్టెంబర్ 9వ తేదీ లోగా కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున అధికారులు పక్కా ఆధారా లతో కౌంటర్ అఫిడవిట్ దా ఖలు చేయనున్నా రని అ న్నారు.2014 నుండి 2023 వరకు పదేళ్ల పాటు అధికా రంలో ఉన్న బి ఆర్ ఎస్ ప్ర భుత్వం, జీవోల (జి.ఓ.)ల ద్వారా అమలు చేసిన క ళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలకు చట్టభద్రత కల్పించడంలో



పూర్తిగా విఫ లమైందని విమర్శించారు. గతంలో 'కాగ్' ఇచ్చిన నివే దికలో కూడా ఈ పథకాల అమలుకు చట్టబద్దత లేద ని, రూ. 13,500 కోట్లు ఖ ర్చు చేస్తే అందులో దాదాపు 5,552 మంది అనర్హులకు ని ధులు మళ్లాయని స్పష్టంగా పేర్కొన్న విషయాన్ని ఆయ న గుర్తుచేశారు. కోర్టు లో అ ఫిడవిట్ దాఖలు చేయడం లో ఆలస్యం వహించిన అధి కారుల అలసత్వంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గౌరవ పొన్నం ప్రభాకర్ ఇప్ప టికే స్పందించారని, బాధ్యు లైన అధికారులపై కఠిన చ ర్యలు తీసుకుంటామని వెల్ల డించినట్లు తెలిపారు.గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నిక ల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పినా వారికి ఇంకా బుద్ధి రాకపోవడం వి చారకరం అని అన్నారు. అ ధికారాన్ని కోల్పోయామనే బాధ , కసి, దురుద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లే యత్నం చేస్తున్నారు. అని ఆయన ఏద్దేవా చేశా రు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి సంపూర్ణంగా క ట్టుబడి ఉంది అని అలాగే రైతుల సంక్షేమానికి ప్రాధా న్యతనిస్తూ ధాన్యం కొనుగో లు, వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ, చెల్లింపులను వేగ వంతం చేశామని, రైతుల ఖాతాల్లోకి నిధులు నేరుగా జమచేసే ప్రక్రియ నిరంతరం కొనసాగుతోందని వివరించా రు.

నాయకులు ఎన్నికుట్ర లు, దుష్ప్రచారాలు చేసినా ప్రజలు వారి నాటకాలను న మ్మరని, కోర్టులో సరైన ఆధా రాలతో అఫిడవిట్ దాఖలు చేసి కళ్యాణలక్ష్మి, షాదీ ము బారక్ పథకాలను మరింత పారదర్శకంగా పేద ప్రజలకు అందిస్తామని బాలూరి గోవ ర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో అయన తో పాటు పట్టణ కాంగ్రెస్ అధ్య క్షులు ఖిజార్ పాషా, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గౌ లి సంజీవ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ కోశాధికారి హిమభి షేక్ రెడ్డి, కాంగ్రెస్ సెక్రటరీ సి రాజుద్దీన్, మొయిన్, రాజా రెడ్డి, అఫ్రోజ్, రామ్ రెడ్డి, గో క భూమా రెడ్డి, కాంగ్రెస్ నా యకులు కార్యకర్తలు పాల్గొ న్నారు.

## నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్లకు నోటీసులు

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
### జిల్లాలో 2,10,297 నో మ్యాపింగ్, అనామాలిస్ ఓటర్లకు నోటీసులు
### వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 19( ప్రజా జ్యోతి): ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణలో భాగంగా నో మ్యాపింగ్, అనామలీస్




ఓటర్లకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి, విచారణ ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారు లను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల




అధికారులు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో ముసాయిదా ఓటరు జాబితా, మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలీస్, నోటీసుల జారీ, విచారణ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నో మ్యాపింగ్, అనామలీస్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా అదనంగా 395 మంది ఏఈఆర్ఓలను కేటాయించి, వారికి కొత్త లాగిన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నోటీసులు జారీ చేసి, నిర్ణీత విధానంలో విచారణ చేపట్టాలని ఆదేశించారు. వికారాబాద్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దీపక్ తివారి మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన 2,10,297 మంది నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్లకు నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. ఈ ప్రక్రియను గడువులోగా పూర్తి చేసేందుకు బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లు, సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇస్తామని చెప్పారు. శిక్షణ అనంతరం సమన్వయంతో పనిచేసి నోటీసుల జారీ, విచారణను నిర్ణీత సమయంలో పూర్తి చేస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటాచారి, డీఆర్ఓ స్వర్ణలత, మున్సిపల్ కమిషనర్ విక్రం సింహారెడ్డి, ఎన్నికల సూపరింటెం డెంట్ నేమత్ హాలి, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కుప్పకూలిన బంగారు గని

మొదటిపేజీ తరువాయి..

తవ్వుతున్న ఓ బంగారు గని అకస్మాత్తుగా కుప్పకూలిందని, సమాచారం అందిన వెంటనే సహాయక బృందాలు, స్థానికులు సహాయక చర్యలు చేపట్టారని అధికారులు పేర్కొన్నారు. అయితే, గంటల తరబడి శ్రమించి 30 మృతదేహాలను వెలికితీసినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స అందించడం కోసం సమీప ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. శిథిలాల కింద చిక్కుకున్న వారికోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై సబ్ ప్రిఫెక్చర్ డిప్యూటీ మేయర్ సొలేమాన్ బి స్పందించారు. ఇది అత్యంత భయానక ఘటన అని, గనిలో ఇంకా చాలా మంది చిక్కుకున్నారని తెలిపారు. అయితే, వారిని రక్షించడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని, సాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఘటనా స్థలిలో రికార్డు అయిన దృశ్యాలు భయానకర స్థితిలో ఉన్నాయి. డజన్ల కొద్ది కార్మికులు శరీరమంతా బురదలో నిండి చెల్లాచెదురుగా పడిఉన్నారు. వారిలో కొందరు సహాయం కోసం కేకలు వేస్తున్నారు. వారి ఆర్తనాదాలతో ఆ ప్రాంగణమంతా విషాదఛాయలు అలుముకున్నాయి. మరోవైపు, ప్రభుత్వ ప్రతినిధి ఎవరిస్ట్ న్గమానా బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఘటనా స్థలిలో అధికారులు తీవ్రంగా శ్రమిస్తున్నారని, గనిలో చిక్కుకున్న వారిని బయటకు తీసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారని తెలిపారు.కాగా, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్‌లో ఇలాంటి గనుల కూలిపోవడం సర్వసాధారణమని స్థానిక అధికారులు తెలిపారు. తగిన రక్షణ పరికరాలు లేకపోవడం, చిన్న స్థాయి మైనింగ్ పద్ధతుల కారణంగా అక్కడ వేలాది మంది కార్మికులు పనిచేస్తుంటారని చెప్పారు. అందుకే ప్రమాదాలు తరచూ సంభవిస్తుంటాయని అన్నారు. అలాగే, ఆఫ్రికా దేశాల్లో మూడో అతిపెద్ద బంగారు ఉత్పత్తిదారుగా ఉన్న మాలిలో గనుల ప్రమాదాలు తరచూ జరుగుతాయని తెలిపారు. గతంలోనూ ఇలాంటి ఘటనలు జరిగాయి. పశ్చిమ ఆఫ్రికా దేశమైన తూర్పు మాలిలో ఓ బంగారు గని కుప్ప కూలి 42మంది కార్మికులు మృతిచెందారు. ఆ ప్రమాదంలో అనేకమంది గాయపడ్డారని అక్కడి అధికారులు పేర్కొన్నారు. నెల రోజుల వ్యవధిలోనే ఆ తరహా ఘటనల్లో అది రెండోది. చైనా దేశస్థుల నిర్వహణలో ఉన్న గనిలో కొండచరియలు విరిగిపడి 42 మంది చనిపోయినట్టు అక్కడి ప్రభుత్వ ప్రతినిధులు తెలిపారు. అంతకుముందు, కౌలికోరో అనే ప్రాంతంలో బంగారు గని కూలడంతో అనేక మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. దిగ్భ్రాంతికర విషయం ఏంటంటే, మృతుల్లో ఎక్కువ మంది మహిళలే. అలాగే, మాలి రాజధాని బమాకో సమీపంలోనూ ప్రమాదం జరిగి, 70మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. కాగా, మాలి జనాభాలో 2 మిలియన్లు (10శాతం) కన్నా ఎక్కువ మంది మైనింగ్ రంగంపైనే ఆధారపడి ఉన్నారు. ఇటీవల, సౌతాఫ్రికాలోని జోహన్నెస్ బర్గ్ నగరానికి దాదాపు 130 కిలోమీటర్ల దూరంలో ఉన్న రుస్టెన్ బర్గ్ లోని ఓ గనిలో ప్రమాదం జరిగింది. తవ్వకాలు జరుపుతుండగా ప్రమాదవశాత్తు గని కుప్పకూలిన ఘటనలో 14 మంది మైనర్లు ప్రాణాలు కోల్పోగా, మరికొంతమంది తీవ్రంగా గాయపడినట్లు అక్కడి అధికారులు తెలిపారు. ఆ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



## నీట్ ప్రశ్నపత్రం లీకేజ్ వ్యవహారం

### సంస్కరణలపై సుప్రీంలో విచారణ

న్యూఢిల్లీ,ఆగస్ట్19(ప్రజాజ్యోతి): నీట్ ప్రశ్నపత్రం లీకేజ్ వ్యవహారం, జాతీయ పరీక్షల సంస్థలో సంస్కరణలకు సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. పరీక్షల నిర్వహణలో శాశ్వత, సమగ్ర సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరాన్ని కోర్టు స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణకు పటిష్ఠ వ్యవస్థ అవసరమని అభిప్రాయపడింది. ఎన్‌టీఏలో చేపట్టిన సంస్థాగత సంస్కరణలు, ప్రశ్నపత్రాల భద్రత, పరీక్షల పారదర్శకత, సైబర్ భద్రత తదితర అంశాలపై పూర్తి వివరాలను అఫిడవిట్‌లో పొందుపరచాలని సుప్రీంకోర్టు కోరింది. కేవలం తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ అలోక్ ఆరాధే ధర్మాసనం ఈ వ్యవహారాన్ని విచారిస్తోంది. ఎన్‌టీఏలో సంస్కరణలను తాము పర్యవేక్షిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణలో పదేపదే తలెత్తుతున్న సమస్యలకు తాత్కాలిక పరిష్కారాలు కాకుండా వ్యవస్థాగత మార్పులు అవసరమని పేర్కొంది. ఎన్టీఏను సంస్థాగతంగా బలోపేతం చేయాలని, నీట్ పరీక్షల భద్రతకు శాశ్వత కమిటీ అవసరమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. విద్యార్థుల భవిష్యత్తు, విశ్వసనీయత కోసం ఎన్టీఏలో నిర్మాణాత్మక మార్పులు చేయాలని సూచించింది.

## 22ఏ సమస్యకు ఫాస్ట్ ట్రాక్ పరిష్కారం

బుధవారం ఖమ్మం జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి పొంగులేటి 22/ఏ అంశంపై ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లతో నిరంతరం సంప్రదింపులు జరిపారు. మంత్రి ఆదేశాల మేరకు కలెక్టర్లు సబ్ రిజిస్ట్రార్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించడంతో పాటు క్షేత్రస్థాయిలో పరిస్థితిని పర్యవేక్షించారు. అనంతరం అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ. 22/ఏ జాబితాలో భూమి ఉందనే కారణంతో మాత్రమే రిజిస్ట్రేషన్‌ను నిలిపివేయడం లేదా తిరస్కరించడం చేయవద్దని ప్రతి కేసును సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. సంబంధిత భూమి 22/ఏ నిషేధిత జాబితాలోకి ఎందుకు వచ్చింది? అందుకు సంబంధించిన రికార్డులు ఏమి చెబుతున్నాయి? ప్రస్తుతం భూమి వాస్తవ పరిస్థితి ఏమిటి? హక్కుదారుడి వద్ద ఉన్న పత్రాలు ఏమిటి? గతంలో జరిగిన రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ రికార్డుల్లోని వివరాలు ఏమిటి? వంటి అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్‌కు అవకాశం లేని వాటికి రిజిస్ట్రేషన్ ఎందుకు సాధ్యం కాదో దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయాలని, నిబంధనల ప్రకారం ముందుగా చెల్లించిన రిజిస్ట్రేషన్ ఫీజును తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 22/ఏభూముల విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలకు, ఆందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ప్రజల హక్కులను కాపాడుతూనే ప్రభుత్వ భూములను కూడా పరిరక్షిస్తూ, ప్రతి కేసును చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. 22/ఏ సమస్యను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరిస్తున్న ప్రభుత్వ చర్యలకు ప్రత్యక్షంగా లబ్ది పొందిన కొందరు తమ అనుభవాన్ని వెల్లడించారు.

## ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలి..

### ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలి
### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

ఖమ్మం,ఆగస్టు19(ప్రజాజ్యోతి): గ్రామీణ ప్రజలకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉ ండాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కోట్లాది రూపాయల నిధులను కేటాయిస్తూ పల్లెల ప్రగతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. బుధవారం పాలేరు నియోజకవర్గంలో పర్యటనలో భాగంగా కూసుమంచి మండలం క్యాంప్ కార్యాలయంలో అర్హులైన 12 మంది దివ్యాంగులకు వందశాతం సబ్సిడీపై మూడు చక్రాల మోటార్ వాహనాలను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెంలో రూ. 20లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించి అనంతరం ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నాను. రూ. 61.76 కోట్లతో పల్లెగూడెంలో సీసీ, బీటీ రోడ్ల తో పాటు వివిధ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పల్లెగూడెంలో ప్రభుత్వ మరియు అసైన్డ్ భూములను ఆక్రమించిన వారి నుంచి వెంటనే స్వాధీనం చేసుకుని, గ్రామంలోని అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలి. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి, వెంటనే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించడం జరిగింది. అదేవిధంగా గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు రూ.12 లక్షల నూతన అంగన్‌వాడీ భవనాన్ని కూడా తక్షణమే మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సభలో పింఛన్లు కావాలని అడిగిన మహిళలకు నెల 31వ తేదీలోగా అర్హులైన వయోవృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967